శ్రీనివాసరావు, కోలాచలం, 1854-1919

మైసూరు రాజ్యము

బళ్ళారి, 1925

Record no. 369

Śrīnivāsarāvu, Kōlācalaṃ, 1854-1919

Maisūru rājyamu

Baḷḷāri, 1925

Record no. 369

Bibliographic Record Target

శ్రీనివాసరావు, కోలాచలం, 1854-1919.
మైసూరు రాజ్యము / ఇది కోలాచలం శ్రీనివాసరావుగారిచే రచియింపఁబడిన చరిత్ర నాటకము.- 1. కూర్పు.- బళ్ళారి : ఆంధ్రాముద్రాక్షరశాల, 1925.
99 p. ;24 cm.
Record no. 369

Śrīnivāsarāvu, Kōlācalaṃ, 1854-1919.
Maisūru rājyamu / idi Kōlācalaṃ Śrīnivāsarāvugāricē raciyimpam̐baḍina caritra nāṭakamu.- 1. kūrpu.- Baḷḷāri : Āṃdhrāmudrākṣaraśāla, 1925.
99 p. ;24 cm.
Record no. 369

శ్రీ

మైసూరు రాజ్యము.

ఇది

బళ్ళారిలో వకీలుగానుండి

కీ. శే. బ్రహ్మశ్రీ॥ కోలాచలం శ్రీనివాసరావుగారిచే

రచియింపఁబడిన చరిత్రనాటకము.

కో. శత్రుఘ్నరావుచేఁ

ప్రకటింపఁబడియె.

మొదటికూర్పు.

బళ్ళారి.

ఆంధ్రాముద్రాక్షరశాలయందు

ముద్రితము.

1925.

వెల రు. 1—0—0

పురుష పాత్రలు

లక్ష్మణుఁడు	కామేశ్వరపంతులు
వీరుఁడు	ధీమంతప్ప
ఘాతకులు	ఆరాధ్యమూర్తి
అగస్త్యులు	మారనాయక
భైరవుఁడు	వాగాడంబరాచార్యులు
వసుదేవుఁడు	వరదుఁడు
విజయ	చామరాజు
కృష్ణుఁడు	జగధీశ్వర
బ్రాహ్మణుఁడు	కర్ణుఁడు
యదురాయఁడు	పిచ్చివాఁడొకఁడు
మహాదేవ సోమయాజి	భటుఁడు
అద్వైతబ్రహ్మశాస్త్రి	పంతులు
ఆచార్యులవారు	కిట్టిగాఁడు
వితండవాది	సభాసదులు
విభాకర	ప్రత్యర్థి
కార్యదర్శి	అద్వైతబ్రహ్మ కంఠీరవశాస్త్రి

స్త్రీ పాత్రలు

జగన్మోహిని	ఓబళమ్మ
కామాంబిక	భోగంసుబ్బసాని
జగదంబ	

శ్రీనివాసకవి జీవితచరిత్ర.

ఎవ్వాని వదనవరాణీవరంగస్థలంబున నలువరాణి నిచ్చలును నట్టువలు నలుపుచుండునో! ఎవ్వాఁడు కువ్యాఖ్యావిషమూర్ఛితయగు కాళిదాసకవితాసు కన్యకను తనదు సంజీవినిచేఁ దెప్పిఱిల్లఁజేసి ఒజ్జలమిన్నయని వన్నెకెక్కెనో! ఏమహామహుం దివ్యనామామృతమును వీనులారఁగ్రోలనియతఁ డాస్యుఁ డొక్కఁడైన నీభువిని గానంబడఁడో! ఏమహితచారిత్రుని యశఃకుసుమంబుల ధరియించి దివాకర నిశాకరులు పుష్పవంతులను సార్థకనామమును బడసిరో!

ఏవిద్వద్వతంసుఁడు అనన్యజన సామాన్యమగు మహామహోపాధ్యాయ బిరుదమునకు మార్గదర్శియయ్యెనో! అట్టి చుళికీకృతసకల శాస్త్ర జలధియగు కోలచల శ్రీమల్లినాథసూరి వంశమున మనశ్రీనివాస కవిముక్తామణి విరూపాక్ష క్షేత్రమునకు సమీపముననుండు కామలాపురమను గ్రామమునఁ గ్రీస్తుశకము 13-8-1854 తేదీలకు సరియగు ప్రమాదీచ సంవత్సర ఫాల్గుణాసిత చతుర్దశినాఁ డుద్భవించె. ఇతఁడు బాల్యముననే సంస్కృతభాషను జక్కఁగ నభ్యసించి, పిదప నాంగ్లేయ భాషయం దసమానవైదుష్యమును గడించి, కొంతకాలము రాజకీయోద్యోగమునుండి, తర్వాత న్యాయవాదిపరీక్షయం దుత్తీర్ణుఁడై బళ్లారి పురవరమున న్యాయవాదిగ నలరుచుండెను. ఇతనికి నొకకూఁతురును, నలుగురు కుమారులును గలరు. మఱియు నితఁడు 1917 సం॥ ఏప్రెల్ 7 తేదీ దేవాళీపురమున జరిగిన విద్వత్సభ యని ప్రసిద్ధిఁ గాంచిన యాంధ్రసాహిత్య పరిషత్సభ కగ్రాసనాధిపుఁడుగ నియమింపఁబడియుండె. ఇట్టియుద్దండ నైశాకవిచంద్రుఁడు రాజశ్రవణపీడితుఁడై యాంధ్రకువలయంబు వసివాడఁ గుకవిచక్రంబు లుల్లసిల్ల 1919 సం॥ జూన్ 23 తేదీ యస్తమించె.

ఇట్లు విన్నవించు,

సుధీజన విధేయుఁడు,

రావాడి - వెంకటరామశాస్త్రి

తెనుఁగుపండితుఁడు, మునిసిపల్ హైస్కూలు, బళ్లారి.

శ్రీ

శ్రీరామాయనమః

మైసూరు రాజ్యము.

నాంది.

శా. శ్రీకారుణ్య సుధాను సిక్తనయన శ్రీసంయుతా ప్రార్థితా
స్తోకబ్రహ్మగిరీశముఖ్యసుమన స్తోమాంచితా శ్రీహితా
పాకారిప్రతిపక్షమారణ కరాబ్జాతాసిధారాన్వితా
శ్రీకాంతా మహిషాసురాంత మము సుశ్రీయుక్తులన్ జేయుమా.

అనుబంధము 1.

సీ. శివశివాసంయోగ భవు లగుకాదంబు
లేలిరే రాజ్యము లీల గాను
సల్లలితంబుగఁ బల్లవకులజులు
బలశాలులై యేలి రెలమి నెచట
అంగుగానుతికెక్క గంగవంశజరాజు
లెచట నేలిరి రాజ్యమింపుమిగుల
హొయిసాలబల్లాల యోధులే భూతల
మేలిరి యవలీల మేలనంగ

తే. గీ. అట్టిమహిశూర రాజశిఖావతంస
మైన యదురాయచరిత మనూనమహిమ
దృశ్యకావ్యంబుగను జేసె దేశభాష
భూసురాన్వయమణి శ్రీనివాసుఁడెలమి.

కం. ప్రేమం బూనుచు జనులను
సేమంబునఁ గాచి పెంచి సిరులను నిడు శ్రీ
చాముండేశ్వరి మిమ్మున్
నేమంబున గాచుగాత నిరత సుఖములన్.

కం. భవభయపరిహారకుఁడయి
భువిజనులను బ్రోచునట్టి పూజ్యుఁడు దైవం
బవిరళసుఖాయు వొసఁగుచు
యువరాజును నేలుగాత యుర్వి నిరతమున్.

తే. గీ. యశము దిశలను బెంపుచు ననవ్రతముగ
జనుల నేలెడు కృష్ణరాజాధిపతిని
అల్ల మైసూరు రాష్ట్రావనాధిపతిని
దైవ మేలుత సుఖముల దయను నొసఁగి.

శ్రీ

మైసూరు రాజ్యము

ప్రథమాంకము - ప్రథమరంగము.

జగన్మోహిని.

అనుబంధము 2.

జగన్మోహిని:— హా. హా. నా మనంబెంత వెనుకకుఁ లాగిన నంత హెచ్చుగ ముందరికి నేగుచున్నయది. కాముకవశమునమైన గుఱ్ఱమువలె నటించుచున్నయది. ఎంత నే బుద్ధిగఱపినను తన మూర్ఖ్యము మానదు. ఏమి సేయుదు. అహర్నిశలు జాగ్రత్స్వప్నావస్థయందును నాకీ దురవస్థ తప్పదయ్యె. ఆ సుందరాకారులు నా మగని చెల్లెలి కొమారులంట. ఒంటి రాజు సుతులంట. తండ్రిని శత్రురాజులు వధింప స్వదేశభ్రష్టులై మా యిల్లుఁజేరి నా మానసదేశంబాక్రమించిరి వారిరువురు కవలలంట. ఒకరినిఁ జూచినకంటె మఱియొకరిని జూడఁగాక యున్నవారు. తెలుంబనలు కనువిప్పుటయైన కాపాడి పెంచిన తల్లి సైతము లక్ష్మణుండఁజూచి వీరా యనుచున్నది. వీరుని జూచి లక్ష్మణా యనుచున్నయది. వారి యందంబు పురుషసౌందర్యంబింతయని ప్రపంచజనులెల్లను దెలిసికొనుటకై ధాత్రి సృజించిన రీతి నగపడెను. వారినిఁ జూచి నా మగనిం జూచినచో మదిబూచినిఁ జూచి నట్లగుచున్నయది. మగని దూషించిన పాపము నాకు వచ్చినను రానిమ్ము. అది స్వకర్మ జనితదోషమ్ము కాదు. అయ్యో పాపాత్ములారా! చాండాలురారా! తలితండ్రులారా! ధనపిశాచావేశపీడితులై మీ వయసుబిడ్డను దయమాలి యీ ముసలివానికి నిచ్చితిరే? ఇంకనుండి మీకుఁ బుణ్యగతులున్నవియా? మీరునుఁ జెడి నన్నుఁ జెడఁబెట్టితిరి. నీతిమార్గమ్మున నే నింక నుండఁదగినది కాదు. వచ్చునది రానిమ్ము.

సీ. శీతాంశురుచులకు శిక్షాగురుత్వంబు
గాంచిమించిన ముఖకాంతిఁ జూచి
కమలజాతికి నెల్ల విమలవిశాలత్వ
మరయఁ జూపిన నేత్రసరణిఁ జూచి
వరశరాసనములఁ బురడింపనొల్లని
భ్రూయుగ్మమహిమను బోలఁ జూచి
రాణఁ జేమించు సుషాణి లావణ్యంపు
బోణి మెన్నని రదశ్రేణిఁ జూచి

తే. గీ. మదనశృంగారచరితము చిమ్మునట్టి
కాయసౌందర్యగాంభీర్య క్రమమమార్ద
వంబు గల వన్నెకాం(డ్రను వయసుకాంత
చూచి మదిఁగోరునే ముదిబూచిమగని.

మనుస్మృతిమొదలగు మహనీయుల నీతివాక్యములు పెద్దలు తలిదండ్రులతే నిరాకరించి నప్పుడు నను బోలు స్త్రీ యెట్లు పాటించును. స్మృత్యాదియందే "శయ్యాసనమలంకారం కామం క్రోధమనార్జవం ద్రోహభావం కుచర్యాంచ స్త్రీభ్యో మనురకల్పయత్" అని మనువు వ్రాయఁడా. అది యెఱిఁగియు నా తలిదండ్రులు లీలావతియునకు ఈ నీరసకాయునకు నన్నేల యిచ్చిరి. వీనినుండి నే నేసుఖం బనుభవించితి. ఏసుఖంబనుభవింపఁ దలంచితి. ఈ ముదుసలిమగఁడు నన్ను వివాహమాడెను. ఇవి యన్నియు విచారింపక యుక్తాయుక్త జ్ఞానంబు మాని యీ లోకజనులు నాచర్య నిందింపఁదొరకొని ద్విపాదపశువులు వారలె నే నిందిం చెద. నా కానందములు వారి కాదా; పరవసకాదా! అయ్యో. వారిరువురిపైనను నా వ్యామోహంబు సమానముగ నున్నది ప్రారంభముఁ బెద్దవానిఁ లోఁగొని వానికిఁ దెలియ నటుల చిన్నవానినిఁ గూడెద. (ఆలోచించి) ఏమీ! నా కోరిక ఫలింపఁజేయ వారునిరా కరింతురా? వారేమి పురుషులు గారా; నేనువరించిన గానా? జగన్మోహినియని పేరంది వీరిరువురిని మోహింపఁజేయఁజాలనేని నా బ్రదుకేల?

కం. పలుకులఁ బులఖండమ్ములు
జిలుకుచుఁ జిలుకలను రేచి చిత్తముఁ గలఁతుక్
గులుకుచు వాల్చూపుల మరు
ములుకులు నెఱిఁ గ్రుచ్చి వారి మునమునఁ దేల్తున్.

ఇటు చేయకున్న నా జన్మంబు వ్యర్థంబు. స్త్రీ సాహసమునకు సాటి వేఱొకటి కలదా? దేశంబులు సాధింతురు రాజ్యంబులు సాధింతురు. వలయునేని ముజ్జగములు సాధింతురు. వనితలనిన సామాన్యలా? ఇఁక నా సాహసంబుఁ జూపి ఆ రాజకుమారసుకుమారులఁ బొంది సుఖమందెద.

అనుబంధము 3.

(నిష్క్రమణము.)

ద్వితీయరంగము.

జగన్మోహిని - లక్ష్మణుఁడు.

లక్ష్మణుఁడు:— అనుబంధము 4.

ఇదియేమి యచ్చెరువు? నా మేనత్త నేఁడేల నన్ను పిలిపించియుండును. నా మేనమామ వీరనరసింహారాయఁడు నేఁ డూరలేఁడు. అట్టిసమయమ్మున నే నాయమ మందిరమ్మునకుఁ

బోవుటెటులు? పోఁజనను. నేరానని చెప్పివంపినని యత్తమ్మోత్తంబని నాకుఁ దోఁచెడు. తనయాజ్ఞ మీరితినని యిందుకు కినియును. అప్పటికిఁ దోఁచినది తెలిపి యామెయనుమన్నన లందెద.

చ. వయసను భూతమంగనల వావిరిఁ జేరినమాత్ర వారికిన్
లఘుమగు బుద్ధి దూరమగు లజ్జవివేకముదప్పు పాడియున్
క్షయమగు నీతిశాస్త్రముల సంగతి శూన్యమగున్ దలంపఁగా
భయము మనంబునన్ జొరదు పాతకసంగతి హెచ్చు నిచ్చలున్.

కావున వయసుకాంత లేకాంతంబున నుండినతఱిఁ బురుషులు వారినరసఁ జేరరాదు. ఇది సజ్జనమార్గమ్ము. ప్రొద్దుపోవక యున్నది. నా తమ్ముఁడు నేఁడేలొకో పగలు నిద్రించి నాడు. నేనును భాగవతము చదువుచుండెద.

(అనుచుఁ బుస్తకము చదువుచుండును.)

జగన్మోహిని:—(మెల్లగ నడుగుపైడడుగునిడుచు వచ్చి లక్ష్మణుని కన్నులు వెనుకనుండి మూయును.)

లక్ష్మణుఁడు:—ఎవరు నా కన్నులుమూసినది? విడువుఁడి. ఇది యేమిహాస్యము?

జగన్మోహిని:—లక్ష్మణా! హాస్యమాయిది? నే నెవరయినది వెనుకనుండి కానవైతివి కదా?

లక్ష్మణ:—నా మనోవృత్తి యంతయు భాగవతంబున లీనమై యుండెను. కావున నీవువచ్చినది కన నైతిని.

జగన్మో:—ఏమీ! ఏమీ. సుందరా! ఈ నడుమ భాగవతకాలక్షేపము చేసెదవా? మంచిపని. వయోవం తులు కృష్ణలీలలు చదువఁదగినదియే.

లక్ష్మణ:—అత్తా! వయోవంతులన నేల? కృష్ణలీలలు బాలవృద్ధులు చదువఁదగినదియు.

ఉ. ఆ మహనీయుఁ డచ్యుతుఁ డనంతుఁ డావృతులందు లీలమై
యీ మహి మానవాకృతిని నింపు జనింప నటించెఁ గృష్ణుఁడై
భామిని యెవ్వఁడా విభుని భావమునందున నిల్పఁ జేయునో
యామనుజుండు శోభనములందును నిత్యమునందు నిందునన్.

అత్తా! ఆ లీలామానుషవిగ్రహుని చరితామృతమ్ముగ్రోలు మానవునకు నిరంతర శోభనమ్ములు గలుగునుగదా; మరల సారూప్యపదవి గలుగును.

జగన్మోహి:—లక్ష్మణా! అట్టిసుఖంబులు నీ వందవలెనని దృఢమానసుండవై గోరితివిగాన నీకు నద్యః ఫలంబు సమకూరెను. దైవము నీయందెంత యనుగ్రహంబు బూనెనో? శోభనసుఖంబు నీకందించెను. లక్ష్మణా! భాగవతములో నీ విప్పుడేభాగము చదువుచుంటివి?

లక్ష్మణ:—మేనత్తా! గోపికాలీలలు.

జగన్మో:—అచ్చటనే కదా కృష్ణుఁ మేనత్త రాధ విరహాగ్నిచేఁ గ్రాలుచు గృష్ణుని మేనత్తుచు సుఖ మందినది.

లక్ష్మణ:— అత్తా! నిజము. కృష్ణామృతమును రాధయను దేవవనిత గ్రోలెను.

జగన్మో:— సుందరా! ఆ మహనీయుని నీవు భక్తిని భజించితివి కాన నిన్నుఁ దన్నంతటివాని నతఁడు చేసికొనెను. ఎంతయదృష్టవంతుఁడవో?

లక్ష్మణ:— (దూరమున నిలిచి) యీ మాటలయర్థమేమో తెలియకున్నయది. అడిగి తెలిసికొనియెద. (అనుచు సమీపించి) అత్తా! దైవము నన్నుఁ దన్నంతవాని నెటు చేసెను?

జగన్మో:— మోహనాంగా! ఏమి యిటులడిగెదవు? కృష్ణునకు రాధ యేమివరుస?

లక్ష్మణ:— మేనత్త.

జగన్మో:— నీకు నే నేమి కావలెను.

లక్ష్మణ:— మేనత్త.

జగన్మో:— ఒకవరుస కూడెనుగదా? ఇంకఁ గృష్ణుని భావమునన్నిలిపి భజించినవారికి సారూప్యము కలుగునని నీవు పలికితివిగదా?

లక్ష్మణ:— నిజము. అందునకు సందియమేమి?

జగన్మో:— భగవద్భక్తుఁడవు నీవు కావునఁ గృష్ణసారూప్యమీ వందితివి. నీ మేనత్త నేనైతిని. తత్కారణంబున నీ మేనత్తి నా విరహాగ్ని చల్లార్చికొనియెద.

అనుబంధము 5.

లక్ష్మణ:— అత్తా! ఏమిమాటలాడెదవు? నాఁడివరుసలు గణింపవలదా? మేనత్త తల్లివరుస కాదా? పతివ్రతా ధర్మంబులు మఱువఁదగునే? రాధాకృష్ణుల చర్యలు మనుజమాత్రులమగు మనమవలంబింప నగునా? రాధాకృష్ణులంతరార్థమున జీవాత్మ పరమాత్మలుగావా? చార్వాకులబలె తుచ్ఛభోగానురతులని తలంచితివే? ఇది పాడికాదు.

మ. అగునే ధర్మవిరుద్ధ చర్యలిటు మేనత్తా ప్రపంచంబులో
మగువల్ నీబలె భావియుక్ వరుసయుక్ మాన్యంపు ధర్మంబులుక్
దెగనాడన్ గనిరే! విచిత్రవిధు లెంతే నీ బలెక్ నేర్చిరే
మగలన్ బాసిరె! యడ్డదారిఁ జనిరే! మానమ్ములన్ మానిరే!

అత్తా! ఇట్టిమాటలాడకు. ఇచట నిలువవలదు. పొమ్ము.

జగన్మో:— లక్ష్మణా! నీ లక్షణాకారలావణ్యాంబురాశిలో నా మానసంబు లీనమైనది. నాయత్నంబు మీరినది.

సీ. వగకాడ నీమోము సొగసును గవినంత
వగలను తగులము మిగుల హెచ్చె
మదనుని బాధల నదరుచు బెదరుచు
హృదయము కదురెల్లఁ జెదరెఁ గనుము

నిన్ను నేఁ గానకయున్న నాకన్నీరు
మున్నీరుగాఁ బాఱె మోమువాడు
నిదురలో నీచారువదనము ముద్దిడఁ
గదిసినరీతిఁగఁ గలను గాంతు

ఆ. వె. చలువగాలిసోఁక జిలువకాటుగనగు
పూలశయ్య కీలికీలయగును
చెలులపలుకులెల్లఁ జెవులకు ములుకులై
తోఁచు విరహతాప మేచు నన్ను.

మోహనాంగా! నిన్నటిరేయి నేను బాళిచేసోలి తాళఁజాలక తూలి తాలిమిఁ బ్రేలి శయ్యపై వ్రాలిపడిన పలుపినముల బాధలు నీవు గన్నులారఁగని యుండినచో నింతగదయమాలి నన్ను దూలనాడి పలుకుచుండ లేవు. సుందరాంగా! అంతటియిడుమల నేఁ బడకున్న బ్రీడనుండోడు నీడైన యాడుపుట్టువగు నేను భయంబు విడి లజ్జఁబోనాడి రతిక్రీడకు నిను వేఁడుదునా? కాంతా! సంతత దురంతకంతులతాంతముతాతితాంతయగు కాంతను నన్నింతకఁగారింతువే? ప్రాణపతీ! అబలపై జాలివలదా? మోహనాంగా!

కం. జిక్కనకవగతి నిత్తతి
మక్కువతో నక్కఁ జేర్చి మరుకేళినను
సొక్కఁగఁ జేయుము వేఁడెద
నిక్కంబిది నిల్వఁజాల నీరజనయనా.

(అనుచు మీఁదఁబడఁబోవును.)

లక్ష్మణ:— (దూరంబున నిలిచి) (స్వగ) ఇదియేమో శ్రుతిమీఱి రాగానబడెను. మితిమించెను. ఇట్టి పనికి నే నియ్యకొంటి నేని యైహికమున నింద్యుఁడగుదను. పరమునకుఁ బాతకినగుదు. నీతి విధులు విషయాధీనచేతస్కులకు రుచింపవు. ఏమిసేయుదు. (అనుచు సమీపించి) తల్లీ (అనుచు నమస్కరించి బోవును)

జగన్మో:— మోహనాంగా! నా పాదము లీకెలి నీవంట నగునా? త్రికరణశుద్ధిగ నిన్ను నే వలచినపుడే నేను నీవనితనైతిని. నీవు నా వల్లభుఁడైతివి. ప్రాపంచికవ్యవహారధర్మంబునుంబట్టి సతిపతి న్యాయంబు మనకు సంఘటింపదని సంశయింతువేమో? అట్టిసంశయము నీకువలదు. ధర్మశాస్త్రవిధులనుసరించి నీ మామను నేను వివాహమాడలేను. ధనపిశాచావేశచిత్తులై మరాశా పీడితమనోవృత్తులై నా తలిదండ్రులు వివాహము చేసినారు. నాచేఁ దలఁబ్రాలు వేయించినపుడు నే నాతలఁబ్రాలు మట్టిగాఁ దలఁచి యుభయకులంబులు వీనిదుష్టకృత్యమునుండి నాశనమగుఁగాత మని శపించుచుఁ జల్లినాను. మంగళసూత్రంబు నా గళంబునకట్టినపుడు నాకది యురిత్రాడని తలఁచితి. నాకది కలకాలంబు దుఃఖపాశబంధంబని యెన్ని

సాకు వివాహంబైనదని నే నెప్పుడును దలంపను. ఇట్టికన్యను నన్ను గాంధర్వంబున వివాహ మాడి స్మరకేళీసుఖంబొనగూర్పుము.

అ ను బ ం ధ ము 6.

లక్ష్మణ:—(స్వ.గ) ఔరా! స్త్రీ సాహసము. ప్రత్యక్షరాక్షసులు. స్త్రీ లనగ వేరెవ్వరుగారు. (మోహి నింజూచి) అత్తా! ఇట్టి పాపాయత్తమగు ప్రవృత్తికి నీ చిత్తంబున దలంపనగునే?

సీ. వినవమ్మ విధుముఖీ విషయానుభవసుఖం
బులుబోలు నెండమావులనుధరణి
నీరజలోచనా నీటిబుగ్గలఁబోలు
నింద్రియసుఖముల నేల కోర
బోటిరో వైహిక భోగములెన్నఁగా
నీటివ్రాతలుగావె నిక్కముగను
తోయజాననయిట్టి తుచ్ఛానుభవములు
దర్పణరూపముల్ తథ్యముగనె

తే. గీ. ఇంతి మిథ్యాసుఖంబుల నిచ్ఛయించి
యిహపరంబులు రెంటిని నీఁగవలదు
నీతిధర్మప్రవర్తన నిన్నుఁ గాచు
వలదు ననుఁ గోరవలదమ్మ కులము చెడును.

తల్లీ! కలిమికి వితరణవన్నె తెచ్చుభంగి కులసతికి మానము వన్నెఁ దెచ్చును. అత్తా! కడకడున నిలుకడరీతి మదవతికి మానము ఖ్యాతిగదా? మాటకు సత్యమాభరణమగు రీతి బోటికి మాన మాభరణము గదా? మానమువదలిన మానిని యినదీప్తిలేనిదినమురీతి శోభిల్లదుగదా. శంతె లేనివీణరీతి భాసిల్లదుగదా? అత్తా! భోగంబులు మనోరథజాతమాత్రంబులగునుగాని నిత్యం బులు గావు. దీని నీ వెఱఁగి యిఁక నిట్టిదుర్విషయానుభోగంబులు గోరకు నిను వేఁడెద.

అ ను బ ం ధ ము. 7.

జగన్మో:—మోహనాంగా; నీవద్ద వేదాంతోపదేశంబునంద నే వచ్చినదాననుగాను. గ్రంథంబులలోని నీతులు క్రోడీకరించి యందఱు మెచ్చులాగున నుపన్యసింపవచ్చును. ఆరీతి నటింప నలవి గాదు. పుంస్త్వాభరణుఁడవగు నీ వీరీతి వగియుటకుఁ గారణంబు నే నెఱుంగుదు. నీ మనంబరయ వచ్చితినని తెలిసితివి కాఁబోలు. నిజంబుగఁ గుసుమశరశరపరంపరాహతినై నినుఁ జేరితి. సందియింతువేని యిదిగో నీపరిరంభణసుఖంబిపుడే నందెద.

అ ను బ ం ధ ము. 8.

[అనుచుఁ గౌఁగలించికొనుటకు గాను వానిశరీరము తగులును.]

లక్ష్మణుఁడు:—ఛీ. అంటకు మూర్ఖురాలా! (అని వెనుకకుఁ ద్రోయును. జగన్మోహిని పడును.)

జగన్మోహిని:—(పడిలేచి) ఓరీ. పురుషాధమా! వైఁబడివచ్చినదీనవనితయని పరిభవింపనగునా! ఇది నచ్చి వయోధనుని ధర్మమా?

ఉ. జాలినిమాని మానినులసాహసవృత్తినిఁ ద్రోయఁజెల్లునే!
కూళ వరాంగనల్ కుసుమకోమలగాత్రలుగారె! ధారణిన్
బాళినిపోలినట్టి నవపల్లవపాణుల నెచ్చటేని యీ
లీలల యౌవనాఢ్యు లదలించిరె! త్రోసిరె! రట్టుసేసిరే?

ఓరీ యౌవనాధమా! నామాటలు వినవుగా? నాకోరికఫలింపఁజేయవుగా? నను రతికేళిని దేల్పవుగా?

లక్ష్మణ:— అత్తా! పాపాయత్తమైనకార్య మీప్రాణంబున నీవీరపరుండు చేయఁడు. ఈ యడియాసలు మానుము.

జగన్మోహిని:— ఏమీ! ఇదిపాపమా! ఈ పని నీవు ప్రాణంబునఁజేయవా? అటులయిన విగతమనో రథనై నేఁ బోవచ్చునుగదా?

లక్ష్మణ:—తల్లీ! క్షేమముగఁ బోయిరమ్ము.

జగన్మోహిని:—లక్ష్మణా! చక్కఁగ నాలోచింపుము. అనాలోచితముగ మాటలాడకు. అబలనుండి నీకే మగునని తలంపకు. నీవు నావాఁడవైతివేని యీరాజ్యాధిపత్యంబు నీకిచ్చెద. ఇది ముమ్మాటికినిజము.

లక్ష్మణ:—తల్లీ! పాతకమూలంబై ఫలించినది రాజ్యాధిపత్యముకాదు. త్రిలోకాధిపత్యమిచ్చినను నాకు వలదు.

ఉ. భామిని నీ దురాశ లోకపాటవనన్నుఁ గలంపనేర్చునే
భూమియుఁగాదు నాల్గుపదిభూముల నిచ్చినఁ బాతకంబులన్
నే మన మొప్పఁజేయుదునె? నీతివిదూరుఁడ నౌదునే! భళా
నీనుడు మాయమాటలిఁక నిల్పుము సల్పుము నీతివాదముల్.

భామా! నయభయములుజూపి నన్ను లోఁగొనఁ జూచెదవు కాఁబోలు. ప్రాణంబైనఁ ద్యజింతును గాని పాతకంబు జేయజాలనని ప్రతిజ్ఞపూనిన నాకు భయమొకటి కలదా? అభ్రాంతి వదలుము.

జగన్మోహిని:—(పోవుచు) లక్ష్మణా! నేఁబోవుదునా? నిజమా నామాటవినవా?

లక్ష్మణ:— ఈ విషయంబునవినను.

జగన్మోహిని:—మంచిది. పోయెదను. (క్రేవ్వెఱచిపోవును.)

లక్ష్మణుఁడు:— ఇది నా గ్రహచారము. మూలమున్నను బురాకృతకర్మము ముంగిటనిలుచుననుమాట నా యందు సార్థకమయ్యెను. భావజపుష్పభల్లభవబాధలఁ దాళక యీ భామిని భాగవత కాలక్షేపము నున్న నన్నెన్నివిధముల బాధించెను. భళిరా! మదనప్రభావము మనోగత

సంబున దేహమునిమ్మడిగిఁ జేరి మానసవివేకప్రవృత్తులవాటికలఁ గాల్చుచుండునుగదా! ఇట్టి తుచ్ఛసుఖంబులు శాశ్వతమని తలఁచువాఁడు శునకవాలమ్మునుఁబట్టి వనధిఁ దరియఁ జూచువాఁడుగదా. పాతకహేతుకమైన యిట్టి తుచ్ఛసుఖంబుల నే నిచ్ఛయింతునా? ఈ జగన్మోహిని జాలిచే నను దూరవలికెను. నిట్టూర్పులు సారించుచు నన్ను శపించుచు వంతముతో గూడినపలుకులు పలుకుచుఁ బోయెను. ముందేమి జేయునో? చేయునది జేయునిమ్ము. వచ్చునది వలదనినఁ దోవునా?

అనుబంధము. 9.

చం. కలుగును పూర్వజన్మకృతకర్మఫలంబులు మానవాళికిన్
వలదని వానిఁ ద్రోయఁగను వచ్చునె యెంతటి యోగులైననున్
దెలిసియుఁ బాతకంబులను దీపని చేయఁగ నెవ్వఁడోపుఁ
గన్నులఁగని యెట్టివాఁడయిన నూతిఁ బడన్ మదిఁ గోరునే! ధరన్.

(నిష్క్రమణము.)

తృతీయరంగము.

పడకటిల్లు.

జగన్మోహిని - వీరుఁడు

జగన్మో:— సీ. పూసఁగూర్చినరీతిఁ బూవిల్తుగాథల
నొక్కొక్కటెంచి చక్కఁబఱతు
నయభయములుపల్కి నవవిలుకానికి
బంటుగా వీరుని భద్రబఱతు
కులుకుచుఁ బలుకుచుఁ జెలికానిగాఁ జేసి
కుసుమాస్త్రకేళికిఁ గుదురుబఱతు
వాత్స్యాయనోక్త ప్రవచనస్థమర్మముల్
తేటతెల్లముగాఁగఁ దెలియఁబఱతు

తే. గీ. పంచబాణ ప్రపంచార్థపారగునిగ
జేసి విఖ్యాతిఁ జెందెద వాసిగాను
తప్పిపోయినభూమికిఁ దప్పుదాన
మత్తకాశినిపంతము రిత్తయగునె.

ఏమీ! వచ్చెదనని చెప్పి పంపిన వీరుండింకను రాకతడిసె? ఏమి కారణముండునో? దానికిఁ వానియన్న లక్ష్మణుఁడు కని పోవలదని యడ్డుపెట్టియుండునా? అటులైన వానినిఁ బొంచి వానిచర్యలు గుర్తించు నాదాసి నాకదితెలుపక నుండునా! ఏలరాదాయెనో గదా? వాని

సౌందర్యకార్యంబు కండ్లఁగట్టినట్లున్నది. ఏమీ! ఎవరో వచ్చినలాగున్నది. (అనుచు ముందరికిఁ బోయి) హా ఎవరున్న లేరే?

ఉ. కన్నులఁగట్టినట్టుగను కాముకుని యాకృతి యెల్లకాలమున్
విన్నను మాపు వానినుడి వీనుల విందుగ నుండు నెత్తిజీన్
కొన్న నవింటిక్రీడలను గుబ్బలఁ గౌఁగిటఁ జేర్చినట్టుగున్
మన్ననఁ జేసి నన్నెపుడు మాన్యుఁడు మారునికేళి నేలునో.

వానినెప్పుడు నేఁ గని కన్నులఁగన్న కొందునో? వాని పరిరంభణానందమెప్పుడందుదునో? ఎపుడా సుందరుండు నా మనోరథంబుదేర్చి సుఖవారిధిలోఁ దేల్చునో? నాప్రాప్తమెట్టులున్నదో తెలియకున్నది.

అనుబంధము. 10.

[అనుచుఁ గూర్చుని చింతించుచుండును.]

(వీరుఁడు ప్రవేశించి)

వీరుఁడు:— (జగన్మోహినిం జూచి) అత్తా! వందనంబొనర్చెద.

జగన్మోహిని:— [దిగ్గునలేచి] వీరవరా! ఏమి క్రొత్తమర్యాదలు నేర్చితివి. వందనంబన నేమి?

వీరుఁడు:— తల్లీ! పెద్దవారి యాశీర్వాదంబుఁ గోరి చిన్నవారొనరించు నమస్కృతికి వందనంబని పేరు.

జగన్మోహిని:— సుందరాంగా! మన యిరువురిలో పెద్దవారెవరు? చక్కగ నిలువుము. చూతము (అనుచు వాని మేనంటి నిలుచును.)

వీరుఁడు:— (దూరంబున నిలిచి) అత్తా! పెద్దా చిన్నా యనునది యొత్తుపైన నిర్ధరింపఁదగినది కాదు.

జగన్మోహిని:— మోహనరూపా! మఱియెటుల నిర్ధరింపవలెను?

వీరుఁడు:— అత్తా! వయసుపైన నీవు నాకు మేనత్తవు కావున వంద్యయవు.

జగన్మోహిని:— సుందరాంగా! వావివరుసలు సంకేతవాచకములు. నామములట్టివియే కావున పెద్ద చిన్నతనంబులు వయసుపైన నిర్ధారణీయములు. కందర్పరూపా! ఒకవేళ నాతలిదండ్రులు నన్ను నీ కిచ్చి పెండ్లిచేసి యుండిన నేను నీ కేమగుదుంటిని?

వీరుఁడు:—

అనుబంధము. 11.

(శివ - శివా - హరి - హరీ) ఎంతమాటయిది. అమ్మా నన్నేల పిలిపించితివి?

జగన్మోహిని:— సుందరాంగా! ఇదియేమి విపరీతచర్యలు. నీబుద్ధి పెడదారిఁబట్టెనా? అమ్మాయని యంటెదవు. నే నీ యమ్మనా? నీ తండ్రి భార్యనా? అటుపిలువకు నాకాగ్రహము వచ్చును. ప్రొద్దుగడప నపేక్షించి నిన్ను పిలిపించితిని. అదితప్పా.

వీరుఁడు:— అత్తా! తప్పని యెవరుపలికిరి? నీవు ప్రొద్దుగడపవలెనన్న నీకుఁ జెలికత్తెలు లేరా? నే నేల?

జగన్మోహిని:— సుందరాంగా! ఎప్పుడు కలికత్తైలతోనే ప్రొద్దుగడపవలెనా? చెలికానితోఁ బ్రొద్దు గడపఁ గూడదా?

వీరుఁడు:— అత్తా! ఇది క్రొత్తపద్ధతి అయినను నీ యానతిమీరఁజాలని ఏరీతిఁ గాలక్షేపంబుఁ జేయఁగోరితివి?

జగన్మోహిని:— కాదుసుందరా? ప్రపంచంబు నంచానందమయమై పరిణమించుకాలక్షేపంబెద్ది?

వీరుఁడు:— అత్తా! అవిభగవద్ధ్యానంబు. భగవద్గీతాపారాయణ వానికి సాధనము.

జగన్మోహిని:— మాకమోహనాంగా! ఉట్టిమెక్కనేర్వక స్వర్గమెక్కఁగలఁడా! శారీరతత్త్వంబులు శోధించు సాంఖ్యయోగంబు సాధింపక కర్మయోగంబు నాచరింపక ధ్యానదశయు జ్ఞానంబులు సల్పక సన్న్యాసి యోగంబుగనక యానందయోగంబందఁగలవా? ఆనందము పెట్టిదియనునది ప్రాపంచిక వ్యవహారమున నీవు తెలిసితివా?

వీరుఁడు:— [ఆశ్చర్యపడి] అత్తా! ప్రాపంచకవ్యవహారంబున నానందంబన నెద్ది?

జగన్మోహిని:— మోహనాంగా స్త్రీ పురుషసంయోగానుభవము రతియనఁబడును. దానిఁ జక్కఁగ నేర్చి భగవద్గీతలలోని భక్తిమార్గంబు నవలంబింపవలెను. అది యెట్లనిన రతిశాస్త్ర ప్రావీణ్యత స్వానుభవమున నేర్చి పిదప నీవు గోపికా వేషంబుధరించి గోపాలుని నీ పురుషునిగ మనంబున నూహించి రతిసుఖమందవలెను. ఇది జ్ఞానంబునకుఁ జక్కనిమార్గంబు.

వీరుఁడు:— ఇది యేశాస్త్రసమ్మతము?

జగన్మోహిని:— సకలశాస్త్రసమ్మతము. పంచాయున ప్రపంచశాస్త్ర సమ్మతము. అనుభవశాస్త్రసమ్మతము.

వీరుఁడు:— (నివ్వెఱఁగంది) అత్తా! నీ చెప్పినది శాస్త్రసమ్మతముగనుండిన శుకమహాఋషి యిట్టి ప్రాపంచికసుఖమనుభవించి యంతటి మహనీయుఁడాయెనా?

జగన్మోహిని:— సుందరాంగా! ప్రపంచమున నందఱు శుకులేనా? శుకులు పుట్టినతోడనే వారికి నారాయణస్మరణ పారాయణలభ్యమాయెను. నీవు నట్టివాఁడవేనా? [illegible] మహానుభావులు ప్రపంచంబున నొకరిద్దఱుందురు వారిబలె నందఱునుండ సాధ్యమా? శుకుని తండ్రి నీవు వినవా? శుకుని తాతచరిత్ర నీవు వినవా?

వీరుఁడు:—

ఉ. అరయగ భామభోగరతులందును నిందును పాపకూపముల్
గోరగను చూచువారనుమ శుద్ధముగా విధులెల్ల బల్కవే
తరుణిరో యిట్టి పాతకమతంబును గోరగ జెల్లునే
పీతాంబరయుమ నీతియుంగా దెలిసి "అత్త" మువంబున నింటనుండుమా.

అత్తా! భామభోగరతులు నిరంతరనిరయ సమీపవర్తులుగారా? అనిత్యంబులయిన ప్రాపంచికసుఖంబు గోరువా రెండమావులకుఁబోయి జలపానభ్రాంతి వెన్నంటు మృగములకు బోలు దుర్బుద్ధులు? మోహమదిరాపానమత్తులై విషయాసక్తతఁజిక్కి తిమ్ముదా మెఱుంగని

వారికి విరక్తిమార్గంబు దొరకునా? ఈ దేహము కారాగేహమనియును, మోహము జీవుని బంధించునిగళంబులనియును రాగద్వేషాదులు ప్రవృత్తాహములనియును దెలిసి రిపులనుజయించి నిగళముదెంచి జీవుని ముక్తునిఁ జేసినఁగదా మానవుఁడు జీవన్ముక్తుఁడగు.

అనుబంధము. 12.

జగన్మో:— (స్వగ) వీనికి వేదాంతము ముదిరి తలకెక్కినది. వేదాంతరోగంబునకు మకరధ్వజమాత్ర యని వైద్యులు వచించిరి. దానినిచ్చెద. (సమీపించి) సుందరా! వాతాంబుపర్ణాశనులగు విశ్వామిత్ర పరాశరాదులు వనితలరతికి నువ్విళ్లూరుచుండ సార్వకాలము, పయోభృత దధి గ్రాసంబుల మత్తులైనవారు విషయానుభవ విముఖులగుదురనిన వినినవారు నగరా. ఇంద్రియనిగ్రహం బెట్టిధీరునకు నలవికాదని కృష్ణులు పలికిన వాక్యంబు నిరాకరించి మూర్ఖపండితధీయనిగతి యేమాయెను? మతంగయువతీసంగమసుఖంబునే కోరి తత్సాధనమై గణాక మార్గమ్మున ప్రేరేపించుఁబడెనుగదా; ఇవియన్నియును వట్టియూటలు. అభావవిరక్తవత నమ్ములు. ఏదో యొకకట్టడికి లోఁబడి ఘోటకబ్రహ్మచర్యన్యాయమున నుండి ఇను చిట్టి వేదాంతంబు లుపన్యసించుచుందురు. అట్టివి మనబోటివారు పాటింపనగునా? వావా మున్ గోత్తమైన పయోనిధిన మదవింగాచినపెన్నెలరీతి రిత్తగ పెచ్చింపనగునా? సరసవచన కళా చాతురి వెలయఁ బరిరంభణసుఖంబులందేలి రతికేళి నోలలాడినవారుగదా ధన్యులా వారికేఁ గదా యానందంబు సిద్ధించు. ప్రకృతిపురుషసంయోగానందం బెట్టిదియని యట్టి వారికేఁ గదా తెలియును. మనవిజయూపా! మనోభవలతాంతాశుగహతస్వాంతనై హేరాళంబైన మోహాంపునిరాశిం దాళజాలక పోతిని. వనితామానసనూనసాయకా! మాదంటు జాయిం సమీపమునందు నిను పొటుదలించున్నో యటు నీపై నా మనంబు చలించుచున్నయది.

అనుబంధము 13.

మోహనాంగా! పుష్పశరశరజర్జరితాంగనైన నను నీ వెట్లు రక్షింపెదవో? రాజశేఖరా! నా మానసంబంటి కాల్చు దుర్ధరకందర్పదవాగ్ని నీ వెట్లు చల్లార్చెదవో? మనోనాథా! నామానప్రాణధనంబులు నీ వశపఱచితి. నీకు దక్కితి. ఎక్కువమాట లాడఁజాల.

అనుబంధము 14.

(అమరు వైఁబడును.)

వీరుఁడు:— (జగన్మోహిని వచనములఁ బ్రోపి) అత్తా! అట్టి దురాగతంబు కొలఁగాదు. కులాగతనీతి యుంతయుఁ గాల్చి విషయాంధీనమలినమానసవై లజ్జాభయ ధర్మంబులమాని వావివరుసలుగణింపక ప్రకటీకృతపతిభక్తి నతికి సర్వశ్రేయమనునది మఱచి యెన్నియున్మార్గంబులు వన్నితివి. ఎంతటి పాపంబున కొడిగట్టితివి. నన్నెంతటి పాతకకూపంబునఁ బడఁద్రోయ నెంచితివి? పరాంగనాజనపరార్థపరాఙ్ముఖుఁడగు నేను నీ వలలోఁ బడుదునే? ఊచి చూచిన మేరువు కద

బున్నే? నిర్భయముగ జదలంట నేర్చునే? నీ మంత్రము నాపైఁ బ్రాఁకునని తలంచితివా? భామలు బూమెలఁగీములనుటకు నీవు దృష్టాంతమైతివి. చెలులు సాలావృకములనునది సార్థకమయ్యె. నీవు మంద్రూకస్వనఫణివి. పయోముఖ విషకుంభన్యాయమునకు నిదర్శనంబుగ నిలిచితివి. నిన్ను విశ్వసించినవాఁడు పరిధానాంతర్లీనమహోరగంబును విశ్వసించినవాఁడగును. వారకాంత సైతము నీ యంతటి తెంపరితనమునకు లోఁబడదు. ప్రపంచంబున నీయట్టి స్త్రీలందఱునుండినచో నరకశతంబులు వారికిఁ గావలయునుగదా? నీ వింతటి మేఁకవన్నెపులి యని నేఁ దెలియనైతిని.

జగన్మో:— ఏమీ! పురుషవరా! ఈరీతి దుశ్రవదూషణభాషణముల నను నిందించెదవేల? జరామయుఁడు వరుఁడుగాఁగలిగిన తరుణి మరునిశరములకు నోర్చి స్మరకేళికి యౌవనాఢ్యుఁడగు పురుషుని గోరుట నిరయమూలంబని యెవరు నుడివిరి? గురునిదారయగు తార వరుని మాని తారానాథుని వెంబడించి కుమారవరుని బుధుసిఁగనదా? గౌతముని సతి యహల్య నిర్జరాధిపతినిఁ గూడి రతికేళినిఁ దేలదా? వారిని మహాపతివ్రతలని నీవు పూజింపవా?

శిఖండు:— అత్తా! నీ భారతమిఁకఁ జాలింపుము. ఇంద్రియనిగ్రహంబున కుసనిసాదృశ్యంబుగ నేఁ బలికినపుడు కుకులెందఱు ప్రపంచంబున నుందురని ప్రశ్నించితివి? నీ పలికిన తారయు యహల్యలు ప్రపంచంబున నెందఱున్నవారు? వారి సేనా నీవు లెక్కింపఁదగినది. దమయంతి, సుదయింతి, అరుంధతి, శ్రీమతి, లోపాముద్ర, సుకన్య, సీమంతిని, సావిత్రి, మదాలస, సువర్చ, శచి మొదలగు పతివ్రతలు నీ యెన్నికకు రాలైరికదా?

అనుబంధము 15.

జగన్మో:— ధీవరా! నీ పలికిన పతివ్రతాలపతులు పరిణయసమయమున వరయౌవంతులా? జరామయులా? వారేయుగమునందుండినవారు? వారిని మముఁబోలు మానవులకు సామ్యులుగ నెన్నఁదగునా? వారి నీతులు పాటింపనగునా? చాలు నీ మాటలు. స్వచ్ఛందనాది పరిమళద్రవ్యంబులచే శయ్య యలంకరింపఁ బడినది. నీ మెత్తని శరీరము దానిపై నర్తించి యానందవారిధిలోనఁ దేల్పుము. ఆలస్యంబు నే సైఁపనోఁప.

అనుబంధము 16.

(అనుచుఁ జేతులు పట్టును.)

శిఖండు:— (మోహినిం ద్రోసి) ఛీ. జగజంతా! పచ్చికక్కసీ: నన్నంటకు. నే నిచట నిలువంజనదు. నేఁ బోయెద.

(అనుచుఁ బోవుచుండును.)

జగన్మో:— ఓ పురుషరూపమునగవడు నారీశిరోమణీ! ఓరీ శిఖండీ! నా మనోరథంబు నీడేర్పక నీవు పోయెదవా? పోయెదవా? ప్రాణంబునఁ బోఁగలవా? ఆలోచింపుము. పదతాడితమగు పన్నగంబు పగమానదు. మిడిసిపడకు. నీపొంగు కుంగింతును. పేరునఁ బట్టినతీటగ నీపైఁ బగఁబట్టి నీ పక్కలో బల్లెమై యుండెద. చక్కఁగ నెఱుంగుము. ఇప్పుడైనను బుద్ధిఁదెచి

కొని నావద్దఁ జేరి ముద్దిడుము. నిను మన్నించెద. సర్వసుఖంబులు నీకుఁ గలిగించెద. ఈ రాజ్యాధిపత్య మిప్పించెద. నా దేహమంతయు నీకు సమర్పించెద.

వీరుఁడు:— ఉ. కలుగును పూర్వజన్మకృతకర్మ ఫలంబులు మానవాళికిన్
వలదని వాని ద్రోయగనువచ్చునె యెంతటి యోగులైననున్
దెలిసియు పాతకంబులను దీసని చేయగ నెప్పుడోపు గ
న్నులగని యట్టి పాడయిన నూతిబడకన్ మదిగోరునే ధరన్.

ప్రత్యక్షరాక్షసీ! నీ విఁక నూటలాడకు. నీ చేయునట్లను జేయుము. నే వెఱవను.

(నిష్క్రమించును.)

జగన్మోహిని:— అనుబంధము 17.

(నిట్టూర్పులు విడుచుచు) హా. హా. దైవమా! ఏమిచేయఁ దలంచి యేమి చేసితిని. రత్నాకరంబుఁజొచ్చి మౌక్తికంబులు తేఁ బూని గులకరాళ్లు తెచ్చితిని. అయ్యో! ఆ సుందరుల పొందెదనని వతూహలంబున నింకను గొన్నిదినంబు లుండిన బాగుగ నుండెను. ఇపు డేమను కొని యేమిప్రయోజనము. ఈ క్రూరులు నాగుట్టు బయల్పెట్టి నన్నెంత రట్టుసేయుదురో? తమ తల్లికీవార్తఁ దెల్పి నా మగనికిఁ జెప్పించి నను దండింపఁ జేయుదురో? ఏమిసేయుదును?

సీ. ఆడుపుట్టువుగ నే నాయువుగలిగి యీ
నేలపైఁ బుట్టితి నేలయిటుల
పుట్టితిఁబో ముదిభూతము పతిగాఁగఁ
జేసిరేలొకో నాదు చెలువుచెడఁగ
చేసిరిపో మున్ను జేసినఫలమని
యూరకుండక వీరిఁ గోరనేల?
కోరితిఁబో నాదు కోర్కెలుదీర్పక
బాధించి వీరేల బాసిరయ్యొ

తే. గీ. పాసి చనినంతమాత్రన వాసిఁద్రోసి
వసుధపైఁ బాదములు నిల్పవశముగాక
కనులు గిరగిరఁ దిరిగెడు కతమదేమొ
మరణచిహ్నాలు గనవయ్యె మహితముగను.

(అనుచుఁ గూర్చుండి యాలోచన నభినయించి దిగ్గనలేచి)

తే. గీ. తప్పిపోయిన భూమికిఁ దప్పుదాన
మత్తకాశిని పంతము రిత్తయగునె.

ఇదికదా ప్రారంభమున నేఁ బూనినపంతము. పంతము కొనసాగింపలేని యింతి జన్మం బొక జన్మంబే? కానిమ్ము. నేఁ బ్రాణము వదలుటకు సిద్ధముగ నున్నాను. ఉండి నేఁ జేయున

చేమి? పోయి నేఁ జేయనిదేమి? నిన్నింతగఁ గాతించి వర్షఘబాషణంబుల దూషించి నా సుఖానుభవము తెలిసిన యీ దుర్మార్గశిరోమణులు నా కలుషంబున సాత్యభూతముగ భువి బ్రదికియుండ నేల. మంచిది. వయోముదితలగు ముదితలమాటలు జరామయులగు పశుల వేదవాక్యములుగావా? కానిమ్ము. ఆ ముదిభూతము రేపువచ్చినతోడన వ్యసనమభినయించి కొండవలె కేయిరూపమెత్తి వీరిరువురిపై క్రూరదురాగతి నేరము మోపి విమర్శలేనియటుల వీరిని రహస్యముగ ఘోరాటవిఁ జేర్చి చంపించి విషముద్రావి నేఁ జచ్చెద; ఇంతటితో నా చరిత్రముగియనిమ్ము. వనుగన్న తలిదండ్రులకడుపు చల్లగఁ గానిమ్ము. నన్నుఁ జేసికొనిన మగనిసంకట మాఱనిమ్ము. కన్నబిడ్డలను ధనాశచే వృద్ధులకిచ్చి వివాహంబుసేయు జనులకు బుద్ధిరానిమ్ము.

(నిష్క్రమించును.)

తు రీ య రం గ ము.

అ ర ణ్య ము.

లక్ష్మణుఁడు - వీరుఁడు - ఘాతకులు - అగస్త్యులు.

లక్ష్మణు:—ఘాతకులారా! నిద్రాసమయంబున మము నీరీతి బంధించి యరణ్యమునఁ జేర్చి వధింప మీ కెవరనుజ్ఞ యొసఁగిరి? కారణంబేమి?

ఘాతకు:— అయ్యా! కారణంబు మే మెఱుంగము. మనరాజగు మీ మామ తానే మమ్ముఁ బిలిపించి మిము బంధింపంజేసి కారడవింజేర్చి చంపుఁడని యానతిచ్చెను. ఇదిగో రాజముద్రాంగుళీయకము.

లక్ష్మణు:—(తమ్మునిఁ జూచి) తమ్ముఁడా! ఎంతటి యచ్చెరువిది? ఎంతటి ఘోరమిద్ది.

సీ. ఎన్నఁడే పాపము కన్నెఱుంగని మాకు
ఘోరాటవినిఁ జావు గూర్చె ధాత
మమతనుగను మేనమామకు మనమేమి
మంతొనర్చితిమొ యీ మరణవిధికి
మముఁగన్నతల్లి యీ మారణకర్మంబు
వినినంతమాత్రనఁ జనును దివికి
మునుమే మొనర్చిన ఘనదుష్టకర్మము
తమ్ముఁడా వెన్నంటి తఱిమెనిపుడు

తే. గీ. కారణమ్మును దెల్పక ఘాతకులకు
నొప్పగించునె మా మామ యెప్పటంచు
నిందొక రహస్యమేదియో యిమిడియుండు
వెలికిఁ బడనీక దాఁచిన విధముదోఁచె.

(అనుచుఁ గ్రిందఁబడును.)

వీరుఁడు:—అన్నా! ఈరీతిఁ జింతించినమాత్రాన బ్రాణములు దక్కునా? ఈ ఘాతకులు మూర్ఖ వరులు దలఁతురా? దయఁదలఁచి యధిపతియాజ్ఞోల్లఘనఁ జేయుఁడని మనము వేఁడనగువా? కిమ్ము. ఇట్టి క్రూరవధకుఁ గారణమ్ము నే నెఱింగితి.

లక్ష్మణ:—తమ్ముఁడా! అదియేమి కారణము.

వీరుఁడు:—అన్నా! మనమేనత్త జగన్మోహిని మోహపాశనిబద్ధబుద్ధియై నన్నుఁ గేళికి కృపమలలితాన్న కోపమానవాక్యంబుల నను వేఁడెను. గాఢపంకంబునఁ బడిన గజంబుపోల్కిఁ గ్రిమివర్గపరి పూరితరక్తమూత్రసంకలితాసహ్యగర్తంబునఁబడి పొర్లుచు భూరిసంసరణతరణములగు హరి చరణ నిరంతరారాధనమఱవ నాతరమాగాదని పలికితి. అయినను నను బలాత్కరించెను. కానివని యెన్నటికినిఁ గాదని వచించి వెళ్లివచ్చితి. వచ్చునపుడు కోపించి బగసాధించెదనని పలికెను. అందుఁ ఫలంబిది.

లక్ష్మణ:—(అచ్చెరువంది) తమ్ముఁడా! ఆ జగజ్జాగ నన్నును బలాత్కరించి విగతమనోరథయై పక చాటుచుఁ బోయెను. ఇది యా సాహసి కృత్యంబు. సందియంబు లేదు.

(అగస్త్యుల ప్రవేశము.)

అగస్త్యు:—బాలకులారా! ప్రాణభీతిఁ జెందకుఁడి మీ పురాకృతకర్మఫలంబు మీ కీజగన్మోహినీరూప మ్మున నగపడినది. మీకుఁ గాలపరిపక్వమయినది. పూర్వజన్మంబున జగన్మోహిని సుచరిత యను నామంబంది సుశీలుఁడను గురువరునిభార్యగ నుండెను. ఆమె మహాపతివ్రత. ఆమెను మీరు చనకి విగతమనోరథులై మిమ్ము నామె చెఱిచెనని ముందుమించి మీ గురునకుఁ దెలిపి తిరి. గురుఁడు ఛాందసుఁడుగావున విమర్శలేక యా తనశిష్యు హింసించెను. ఆ సతిమణి శాపంబిది. శాపావధికాలము మీరెను. జగన్మోహిని విషసేవనచే నీపుడే చచ్చెను. మీరు వచ్చుజన్మంబున వసుదేవయశోదలకు ద్వారకఁ బుట్టి యాదేహాంతమ్మునఁ ద్రిలోక మహాత్కారణంబున నీ దేశంబుఁ జేరి మీ యిరువురిలోఁ బెద్దవాఁడగువీరుఁడు (లక్ష్మణునిఁ జూచి) యనరాయఁడని పేరంది మహాపురమునఁ జేరిన కార్యంబులకు శతచ్ఛత్రాది వత్యంబుగ సర్వమతసమ్మతంబుగ నేలును. దీని నెఱింగ సుఖంబుగ నారాయణధ్యానం బొనరించుచు ప్రాణంబులు త్యజింపుఁడి. నే బోయివచ్చెద.

(నిష్క్రమించును.)

లక్ష్మణవీరులు:—(తెలివంది హరిని స్తుతింతురు.)

శా. శ్రీసంయుక్తము సిద్ధసేవ్యము మహాశ్రేయంబునై బ్రహ్మమై
భాసిల్లెండి త్రిమూర్తిరూపములచే వ్యక్తంబునై యెందునున్
వాసస్థానము గల్గఁజేసికొని నిర్వ్యాపార సౌభాగ్యముల్
భాసిల్లన్నను దివ్యతేజమును నేఁ బ్రార్థింతు నిత్యార్థినై.

(ఘాతకులం జూచి) ఓరీ ఘాతకులారా! మీ కఱుకుందగినపని సేయుఁడి. ఇదిగో మా కంఠములు చలింపక నిలిచియుందుము.

ఘాతకు:—అయ్యా! ఏంతక్రూరమైన దీ కృత్యము. అయినను దప్పినచో మాకుఁ బాపంబువచ్చు.

(అనుచుఁ గత్తియెత్తుదురు తెరపడును.)

(నిష్క్రమణము.)

(పూ ర్వా ర్ధ ము ది.)

శ్రీ

మైసూరు రాజ్యము

ద్వితీయాంకము - ప్రథమరంగము.

ద్వారక.

వసుదేవ - విజయ (యదురాయ) కృష్ణ - బ్రాహ్మణుఁడు.

వసుదేవుఁడు:—

మ. సుతులారా వినుఁడయ్య క్షామ మవనిన్ శోషింపఁగాఁజేసె దు
స్థితివాటిల్లెఁ దురుష్కులెల్లెడల నెంతే దౌష్ట్యముల్ సేసి యీ
క్షితి హిందూమత సార్వభౌముని ను శిక్షింపన్ మొదల్వెట్టి రీ
గతి మాకున్ గలదంచు భీతికలిగెన్ గర్తవ్యమూహింపుఁడీ.

కుమారులారా! ఈ దేశము క్షామమున క్షోభిల్లుచున్నయది. తురుష్కుల బాధ మితిమీరెను. గడచిన శతాబ్దాంతమునందు దక్షిణహిందూస్థానము సౌఖ్యస్థానమని మదినమ్మి యార్యులెల్ల నీదేశంబువచ్చి చేరిరి. ఖిల్జీకులజుఁడగు జలాలుద్దీన్ యుత్తరదేశరాజ్యసింహాసనమెక్కినతఱి నుండి తురకలీ దేశంబు బాధింపసాగిరి. వాని సేనాధిపతి "అల్లాయుద్దీన్" మన యాదవులుండు దేవగిరి ముట్టడించి రామచంద్రరాజును జయించి గొప్పకప్పమిచ్చులాగు కట్టడియొనర్చెను. పిదప జల్లాలుద్దీనును జంపి తానే రాజయి అల్లాయుద్దీన్ రామచంద్రరాజును డిల్లీకిఁ బట్టికొనిపోయెను. మనదేశపురాజును జయించి యంతఃపురంబు ప్రవేశించి రాజుభార్యయగు కాలాదేవిని తనభార్యగఁ జేసికొనెను. అయ్యో! హిందువులకు నింతటికన్న హైన్యము మఱియొకటికలదా; అంతియుగాక మనరాజుకొమార్తెను బట్టికొనిపోయి "అమీరుఖుస్రూ" కిచ్చి వివాహమొనర్చెను. తురుష్కులసేనాధిపతి "మాలిక్కాఫర్" అనువాఁడు దేవగిరి ప్రవేశించి శంకరదేవరాజుకంఠంబు ద్రుంచి కోటకుఁగట్టి యా పట్టణము నాక్రమించెను. "ముబారిక్కు" అనువాఁడు సుల్తానయివచ్చినపిదప హరిపాలునిచర్మమొలచి చంపించెను. యాదవులను దేవగిరి దేశమునుండి మహమ్మదుతోగ్లకనువాఁడు వెడలించి యాపురికి దౌలతాబాదని పేరిడి తనరాజధానిగ నొనరించెను. అచ్చట నుండిన యాదవులుకొందఱు ఓరంగల్ చేరిరి. కొందఱు కిష్కింధఁజేరి విజయనగర సంస్థానమును స్థాపించిరి. కొందఱు దిక్కుకొకరై పోయిరి.

యదు:— తండ్రీ! ప్రసిద్ధికెక్కిన విజయనగరసంస్థానమును స్థాపించినవారు యాదవులేనా? వారచటికి వెళ్లిరేల? వారెటు సంస్థానమును స్థాపించి రాజులైరి?

వసుదే:— సుతులారా! సంగమభూపాలుఁడు దేవగిరిలో తురకలబాధకోర్వఁజాలక తనకొడుకులయిన హరిహరబుక్కరాయాదులతోఁగూడి "ఆనెగొంది" యను పురిఁ జేరి యచటనుండ వారి యదృష్టవశమున మాధవాచార్యులను యోగీంద్రులు వారిని ననుగ్రహించి వారిచే విద్యానగరసంస్థానమును స్థాపింపఁ జేసిరి.

కృష్ణు:— తండ్రీ! అతులయిన మనమా విద్యానగరము చేరి సురక్షితముగ నుందము.

వసుదే:— పుత్రులారా! ఆ రాజ్యము నిప్పుడు నిష్కంటకముగ లేదు. పదునాల్గవ శతాబ్దాంతమువఱకా రాజ్యము మనవారిచేఁ జక్కఁగ రక్షింపఁబడుచుండెను. ఇటీవల తురకలబాధ యచ్చటను వ్యాపించినది. దక్షిణహిందూస్థానమంతయు బామినీసుల్తానులు వ్యాపించియున్నారు.

(మహాదేవ సోమయాజుల ప్రవేశము.)

(అందఱులేచి వారికి వందనంబులు సేయుదురు.)

మహాదేవసోమ:— ఉ. స్వస్తి సమస్తవైరిజన సాధనయోగ్య కృపాణపాణికిన్
స్వస్తి సమస్తదేవగణ సాధనయోగ్య సుకర్మశాలికిన్
స్వస్తి సమస్తభూమిజన సాధనయోగ్య మృదూరువక్త్రికిన్
స్వస్తి శితాంశు వంశపరిపాల యదూత్తమ నీకు నెత్తఱిన్.

యదూత్తమా! వసుదేవా! నీకును నీ సుతులకును క్షేమమగుఁగాత. వసుదేవా! మీ ముఖభావంబులు వ్యసనసూచకములుగ నున్నయవి. కారణంబేమి?

వసుదే:— బ్రాహ్మణోత్తమా! ఈ దేశంబు మూఁడువత్సరములుగ క్షామముచే నిస్సారమయినది. దానికిఁ జేరికగ బామినీసుల్తానుల బాధ బలమాయెను. యాదవకులజులెల్లరు దిక్కుకొకరై పోయిరి. జననభూమి వదలను మనసొప్పదు. ఒప్పదని యిచట మౌనముగనుండనలవికాదు. ఏమి చేయుదుమని దుఃఖించుచున్నాము.

మ. సోమ:— వసుదేవా! కాలకర్మానుసారంబుగ మనుజునకు తెరవులు మనము గనిపెట్టవలెను. జననావని యనెడియభిమానంబున పౌరుషంబువీడి కాంతిఁదక్కి యవమానములనోర్చి యుండుట క్షత్రియధర్మంబుగాదు. కావున మీరిచట కాంతిహీనులనుంట సరికాదు. నేను స్వదేశంబులు సంచరించి వచ్చితిని. మనహిందువులకిపుడు కర్నాటసీమ పుణ్యక్షేత్రంబు వాసయోగ్యంబని తలంచితిని. నేనచటికేఁగ నిశ్చయించితిని.

వసుదే:— పుణ్యక్షేత్రంబులన్నియు నుత్తరహిందూస్థానమునగదా నుండును. మీచేఁ బలుకఁబడిన రాజ్యమునం దేపుణ్యక్షేత్రములుగలవు?

మ. సోమ:— వసుదేవా! ఆ పుణ్యక్షేత్రమహిమ వినఁగోరితేని వినిపెదను వినుము. పూర్వము మత్సరముపైఁ బెద్దపెఱిగిన వింధ్యపర్వతగర్వంబు నిర్మూలంబుఁజేసి పుడమిపైఁబడఁద్రొక్కిన మహానుభావుని యగస్త్యుని మహిమాతిశయంబు నీవు వినియుందువుగదా; వారు దక్షిణదేశంబు ప్రవేశించి వాతాపీయిల్వలులను రాక్షసులను వధించిన గాథ సైతము నీకర్ణగోచరమయి

ద్రావిడమున్నదికదా. కాళహస్తి మహాపాతకకృతి లోకజనులకై కావించిన పుణ్యక్షేత్రంబు మీదేశముంగల
పర్వతమున్నదది గోదావరీ తీరమున నున్నయది. గౌతమమహర్షి కావేరీతీరమున శ్రీరం
పట్టణంబున నుండి తపంబొనరించెను. మాలావరుక్షేత్రమునఁ గణ్వమహాఋషి తపంబొన
ర్చెను. విభాండకమహాముని తపంబొనర్చిన మహాక్షేత్రంబు తుంగాతీరంబునఁ గల శృంగగిరి
యచట యున్నయది. మార్కండేయఋషి భద్రాతీరంబునఁ గాంధేయమను క్షేత్రంబునఁ దపం
బొనర్చెను. వసుదేవా! శైవము హరిహరరూపంబుగాని గుహాసురుని యమునార్చిన స్థానము
తుంగభద్రాతీరమునఁ బ్రసిద్ధికెక్కిన హరిహరపురికదా? హిడింబాసురుని కండబలశాలి
భీముడు వరియార్చినది చిత్రదుర్గము కదా? బకాసురుని ప్రాణంబుఁ బాపినస్థానము రామ
నగరముకదా? మహిషాసురుని ఘోరహింసమాన్పి శ్రీత్రిపురసుందరి భువిని జన్మించి యాఘోరా
కారుని రూపుమాపిన స్థలము మీదేశంబునందు చాముండికదా! కార్తవీర్యార్జునునికడు మచ్చర
మునకుఁ గారణంబగు సురభి జమదగ్ని వశమున నారభేప్రపరిసరప్రాంత్యమునఁ గదా
నివసించియుండెను. రేణుక తపముగని దుర్మరణంబునకుఁ జింతిల్లి హైహయులను శపించి
సమాగమునకర్థ మొనరించిన పుణ్యక్షేత్ర మచటనుండె చంద్రపట్టపురము కదా? తండ్రిమరణమ్మ
విని జామదగ్న్ని విజృంభించి హైహయాధిపతిద్రుగు కార్తవీర్యార్జునుని కృతాంతునిపురికిఁ
బంపినస్థలము కోలారునందుగల కోలాహలమను దేవాలయస్థానము కాదా? పరశురామక్షేత్రంబు
హిరేమంగళూరనుటకు వతనిపరశునిచ్చినదా దేవాలయమున నున్నది. అర్జునుఁడు తీర్థయాత్రా
పరుఁడై సంచరించుతఱిఁ జిత్రాంగదను జూచి మోహించి వరించిన స్థానము చామరాజనగ
రము కదా? ధర్మజరాజసూయాధ్వరమున సహదేవుఁడు నీలునితోయుద్ధమాడి జయించిన
స్థానము మాహిష్మతీపురము గదా? భారతంబున విరాటనగరము ప్రసిద్ధికెక్కిన స్థలము మహిష
పురిరాజ్యమునంగల హానగల్లుకదా: ఇట్టిపుణ్యక్షేత్రంబులచేఁ బ్రసిద్ధికెక్కి సంపదలచే మించి
పరాక్రమవంతులగు శూరాగ్రగణ్యులకు వాటపట్టగు దేశంబు మీరు చేరి సురక్షితముగనుండుఁడి.

యదు:— మహానుభావా! ఆ పుణ్యక్షేత్రమహిమాతిశయంబు సావధానుఁడనై వింటిని. వినినప్పటినుండి యది యెప్పుడో మితిలేని యుత్సాహంబు నాకుఁ గలిగెడు. ఎప్పుడెప్పుడా దేశంబు గనులారం జూచెదనో యను కుతూహలంబు బుట్టించుచున్నది.

సోమ:— (యదురాయునిముఖంబు తేరిచూచి) యదురాయా నీ హస్తమిమ్ము. చూచెద. (యదురాయునిహస్తము పరికించి) (వసుదేవుని జూచి) వసుదేవా: ఈ బాలకునకు సార్వభౌమలక్షణంబు లున్నయవి. సంపూర్ణదేహమపూర్ణముగ నున్నయది. పూర్ణాయువయి పుత్రవంతుఁడయి యితఁడు రాజ్యమేలును. [మరల యదురాయునిం జూచి వసుదేవుని వీక్షించి] వసుదేవా! మతియొకవిశేషము.

వసుదే:— బ్రాహ్మణోత్తమా! అది యేమి.

సోమ:— ఇతఁడు సర్వమతములను వంశపరించుచుండును. ఇట్టివాని [illegible] విడువ కుంది కొన్ని యుండుట ధర్మమగాదు

వసుదే:— విప్రవరా! మాకు నెన్నఁడు తెలియని రాజ్యమున కేటుపోనగు? అరణ్యవాసంబునకు ధర్మజు లకు ధౌమ్యుండునుంబోలె మీరనుగ్రహించి మాకు మార్గదర్శకులైనచో మాయెడల మీరు మహోపకారంబొనరించిన వారగుదురు. అటుచేయుదురని నమ్మి వేఁడెదను.

సోమ:— వసుదేవా! నన్నింతబతిమాలనేల? నే నా దేశంబునకుం బోవ నిశ్చయించినాను. రేపు శుభదినంబు. వెళ్లెదను.

వసుదే:— మహాత్మా! అటులైన మేమును వచ్చెదము. (కుమారులంజూచి) సుతులారా! నేటికి మాకీ పురి ఋణానుబంధంబు తీరెను. రేపటిదినంబుననే మనము వెళ్లవలెను.

కృష్ణ:— తండ్రీ! సర్వము దైవాధీనము. మానవుఁడు యత్నించువాఁడు. దానిని ఫలింపఁజేయు వాఁడు దైవము. కావున మనము చేయఁదగినయత్నం బాదేశంబునకుఁబోవుట. అచ్చట మమురక్షించువాఁడు శ్రీపరమేశ్వరుఁడు. కావున వానిపైభారముమోపి మనము వెళ్లుదము.

సోమ:— ఈ బాలుఁడు వివేకి. ఇతఁడెల్లకాలంబు రామునకు లక్ష్మణుఁబలె యదురాయనికి ననుంగు తమ్ముఁడై వర్ధిల్లును. నేఁ బోయివచ్చెద.

(నిష్క్రమము.)

ద్వితీయరంగము.

యదురాయఁడు - సోమయాజి.

(ద్వారకలోనుండిన యన్నిమతములవారు.)

యదురాయఁడు:—

చం. ధరణిసురోత్తమా కడుముదంబొనఁగూడెను నామనంబునన్
గురుతరభక్తి మీపలుకు గోఁకమీరఁగవింటి నవ్యమై
సురుచిర సౌఖ్యసంపదల శోభిలుదేశము గాంచు టెప్పుడో
త్వరితగతిన్ జనంగవలె నైవముమాకొనఁగూర్చు నంతయున్.

సోమయాజులవారూ! అది యేమిచిత్రమోగాని నిన్న మీరా నవీనదేశచరిత్ర తెలిపినప్పటి నుండి నా కా దేశంబెప్డో చూచినట్లు భ్రాంతికలిగినది. ఎపుడాదేశంబు చేరుదునో యను కుతూహలంబుద్భవించుచున్నది. మహాత్ములారా! ఇంతవఱకు నే నే మతవిచారంబును జేసి యెఱుంగను. ప్రపంచంబున నెన్నిమతములున్నవి? వారిమతసిద్ధాంతములెవ్వి. వివరించి నాకుఁ దెలుపుదురా?

సోమ:— యదురాయా! నీకీబుద్ధికలిగినందులకు నే సంతసించితి. ప్రపంచంబునఁగల మతములనెల్ల వివరించి వారిసిద్ధాంతములు తెలుపవలెనన్న వత్సరంబులకొలఁది కాలంబు పట్టును. కొన్ని మతములవారు మాపురినున్నవారు. వారును మీ యాజ్ఞగైకొని మీవెంట వచ్చుటకు సిద్ధులై నారు. తమయానతి నేఁడుటకై వెలి నిలిచినారు.

యదు:— మహాత్మా! వారు పిలిచినంత సేపేల రానిండు.

సోమ:— [లేచి పోయి ప్రక్కనునిలిచి] అయ్యలారా! ఒకరొకరు రండి. [అనిపిలుచును]

అద్వైతబ్రహ్మశాస్త్రి:— [ప్రవేశించి]

చం. జయమగుఁగాత, యీశకృప, సంపదలెత్తఱిఁ గల్గుఁగాత; భూ
రియశము నాయురున్నతుల, వృద్ధి యొసంగెడుఁగాత, సేవకుల్
నయవినయ ప్రచారులయి నచ్చికనుందురు గాత; ధారుణిన్
నియతినిఁ బ్రోచునట్టి మతి, నీకిడుఁగాత మహేశుఁ డెల్లెడన్.

[అనుచు ఫలమంత్రాక్షతులిచ్చును.]

యదు:— [వందనంబిడి] శాస్త్రులవారూ! తమరాకకుఁ గతంబేమి?

శాస్త్రి:— యదురాయా! మీరీ దేశంబువదలి దక్షిణంబునఁగల పుణ్యక్షేత్రమునకుఁ బోవుదురని విని మీవెంట నేనును మా మతమువారందఱు రా నిశ్చయించితిమి. ఇదియ నా రాకకుఁగతము.

యదు:— శాస్త్రులవారు మీ మతమెద్ది? అచ్చట మీ మతమువా రెవరున్నారు.

శాస్త్రి:— యదురాయా! మే మద్వైతులము. స్మార్తులము. షణ్మత స్థాపనాచార్యులని బిరుదునంది శృంగగిరియందు శారదాపీఠము స్థాపించిన శ్రీ శంకరాచార్యుల దేశమది. అచ్చటనుండు వారి శిష్యులందఱు మా మతమువారు.

యదు:— శాస్త్రులవారూ! మీ మతసిద్ధాంత మేమి?

శాస్త్రి:— అయ్యా! దానిఁ దెలుప నెన్నో వత్సరంబులువట్టును. ముఖ్యమైన దొకవిషయము దెలిపెద. సత్యమైనపదార్థము బ్రహ్మము. బ్రహ్మకల్పితముమాయ. మాయతోఁగూడిన బ్రహ్మ పురుషుఁ డనఁబడును. వానిచేఁ జేతనాచేతన పదార్థములు పుట్టును. మాయను నశింపఁజేసిన జీవి బ్రహ్మములో నైక్యమగు. అట్టిదశ మోక్షమనఁబడును. మాయతో నావరింపఁబడి భ్రమించుట సంసారము. ఇదియ మాసిద్ధాంతము.

యదు:— ఈ మతము చక్కఁగనున్నది. అయినను గష్టసాధ్యము.

(విశిష్టాద్వైతసింహుల ప్రవేశము.)

[వారికి వందనంబునిడి] ఆచార్యులవారూ! తమరాకకుఁ గతంబేమి?

ఆచా:— అయ్యా! అద్వైతబ్రహ్మలరాకకుఁ గతమేమో యదియ నారాకకుఁగతము.

యదు:— ఆచార్యులవారు మీవారా దేశంబున నున్నవారా?

ఆచా:— యదురాయా! ఆ దేశమునందు వారనేకులు మా మతమువారు.

యదు:— అయ్యా! మీ మతమెద్ది. ఏవరుస్థాపించిరి?

ఆచా:— యదురాయా! ఆంధ్ర - చోళ - పాండ్య - కేరళ - కాదంబ - లాటవిరాటరాజులను జయించి చాళుక్యులనవంచి త్రిభువనమల్లియను బిరుదునంది హొయిసాలా బల్లాలకులము

నకుఁ జేరిన విష్ణువర్ధనుని నరసనుండిన జైన పండితుల నోడించి సర్వ దేశములఁ దమకీర్తి వ్యాపింపఁజేసిన శ్రీ రామానుజాచార్యులవారి శిష్యులందు ముఖ్యదేశమదికాదా?

యదు:— ఆచార్యులవారు! మీ మతముపేరేమి. మీ మతసిద్ధాంత మేమి?

ఆచా:— అయ్యా! మా మతము విశిష్టాద్వైతమతము. ఇందు ఆత్మ ప్రకృతి పరమాత్మయను మూఁడు పదార్థములున్నవనియును మూఁడునుఁ జేరిన భగవంతుఁడనియును సృష్టికిమున్న ప్రకృతియు ననేకములయిన యాత్మలు గలిగియుండుననియును నవి దృశ్యములుగాకయుండినందున భగవంతుఁడు వానిని గోచరింపఁజేసినది సృష్టియని పిలువఁబడుననియు నాత్మ పరమాత్మ కంటె భిన్నమైనదనియును దానికి జననలయములు లేవనియు పుణ్యకర్మవశంబున నాత్మకు వైకుంఠప్రాప్తి కలుగుననియును నచట నాత్మ పరమాత్మవంటి రూపముదాల్చి భగవత్సేవఁ జేయుచుండుననియును మా గురువులవారి సిద్ధాంతము.

యదు:— ఇదియును గష్టసాధ్యము.

(అద్వైత గజకంఠీరవాచార్యుల ప్రవేశము.)

(వందనంబులిడి) ఆచార్యులవారు, మీరా దేశంబున నున్నవారా! మీ మతమెద్ది? మీ మతసిద్ధాంతమెద్ది?

ఆచా:— అయ్యా! మా మతమువారు నచటనున్నవారు. మాయావాదుల నెల్లరిని వాదమున మటుమాయఁజేసి సర్వదేశంబులు సంచరించి యచట మఠములను స్థాపించిన శ్రీమధ్వాచార్యులవారు మాగురువులు. మా మతము ద్వైతమతము. జగత్తు సత్యము. జీవాత్మ పరమాత్మలకు భేదముకలదు. శ్రీహరి సర్వోత్తముఁడైన దేవుఁడు. జీవాత్మలు శ్రీహరి కింకరులు. జీవాత్మలకు మోక్షము తారతమ్యముపహించి యుండును. జీవాత్మ పుణ్యకర్మచే శ్రీహరి సామీప్యస్థితి వహించు. ఇదియ మా సిద్ధాంతము.

యదు:— ఇది తెలిసికొన సులభముగనున్నది.

(వితండవాద పంతులు ప్రవేశింతురు.)

అయ్యా! పంతులు మీరేమతమువారు. మీ మతసిద్ధాంతమేమి? మీ జనులా దేశంబున నున్నవారా?

వితండ:— అయ్యా! మాది చార్వాకమతము. మా మతమువారీదేశమాదేశమననేల. సకలదేశంబులందును వ్యాపించినారు. మా మతము నొకరు స్థాపించినవారుకారు. వారీ వారిబుద్ధి చమత్కృతిచే స్థాపింపఁబడునట్టిది.

యదు:— అయ్యా! ఆ మతసిద్ధాంత మేమి?

వితండ:— మతసిద్ధాంతమా? ప్రత్యక్షముగ నుండునది తప్ప మిగతది ప్రమాణముకాదు. కావున ఆకాశ మొకభూతముగ మేము నమ్మము. ఆత్మలేదు. దైవము లేదు. మోక్షము లేదు. స్త్రీ భోగము సంతోషము, దరిద్రము దుఃఖము. కావున యెటులయినను ద్రవ్యమార్జించి స్త్రీ

భోగమందుచుండవలెను. ముక్తియన మరణము. భస్మీభూతమైన దేహము మరలపుట్టదు. ధర్మార్థ కామమోక్షములని యితరులు పలికినవానిలో «అర్థకామములు» నిజము. ధర్మమోక్షములు లేవు. పరలోకమనునది మిథ్య; తత్వగుణసంబంధములచే శరీరమగును. తత్వగుణక్షీణమున మరణము సంభవించును. దుఃఖభీతిచే నింద్రియానుభవము వదలుట యవివేకము. ఇట్టిది మా సిద్ధాంతము.

యదు:— అయ్యా! ఇట్టిదిసైతమొక మతమగునా?

వితండ:— ఏమండీ! అటుపలికెదరు. ఏ మతాచార్యులువచ్చి నన్నెదిరింతురో రానిండు. వారినొక క్షణంబునఁ బడఁగొట్టెద. కంటికి నగపడని విచిత్రవార్తలు దెలిపి జనులను మోసము చేయుచున్నారు. ఎవరు వాదమునకువచ్చెదరో ముంగిటరానిండు.

మధ్వా:— ఏమీ! వితండవాదీ! వాదమునకుఁ బిలిచెదవా! నిమిషములో నీ నోటిపండ్లు విఱుగఁగొట్టనా?

వితండ:— ఇది మంచివాదము.

యదు:— అయ్యా! వితండవాదీ! నీ మత మతిదూష్యము. చర్చకుండఁదగిన మతమగునుకాని యాచరణకు గ్రాహ్యముకాదు. అయినను మా వెంటరండి.

వితండ:— అయ్యా! అటులనేయనుఁడి. నాకుఁ బ్రత్యక్షంబుగ దైవమును జూపునంతవఱకు నా మతంబునే వదలను. మీ వెంటవచ్చి మీ మతమువారితో వాదించుచుండెద.

(విభాకరాచార్యుల ప్రవేశము.)

యదు:— [నమస్కరించి] విభాకరాచార్యులవారూ! మీరును నావెంట రానెంచితిరా? మీకాదేశంబునఁ గావలసినవారయిన నున్నవారా? మీ మతము పేరేమి? దానిని స్థాపించినవారెవరు? ఆ మతసిద్ధాంతమేమి?

(గోపీచందన మూర్ధ్వపుండ్రముగ ధరింపవలెను.)

విభాక:— యదురాయా! మా మతమువారెవరయిన నచటయున్నవారో లేరో తెలియదు. ఏ మహానుభావుఁడు తన్ను పరిభవమొనరింపవచ్చిన సన్యాసి భోజనంబునకై తన యింటియెదుటనున్న వేపచెట్టులో రాత్రి సూర్యుఁడుదయించులాగొనరించెనో యా నింబార్క పరనామంబునఁ బ్రసిద్ధికెక్కి సూర్యసిద్ధాంతమును రచించిన భాస్కరాచార్యులుకారా మా మతస్థాపకులు. అయ్యా మామతమువారు రాధాకృష్ణులను జీవాత్మ పరమాత్మలుగ నెంచి జీవాత్మను నాయికగాను పరమాత్మను నాయకుఁడుగాను బూజింతురు. ఇట్టిభక్తియుతమైన యర్చనయే మోక్షసాధనమని మేము దలంతుము.

యదు:— ఇది భక్తిమతము. అయ్యా మావెంటరండి.

కామేశ్వరపంతుల ప్రవేశము,

అయ్యా! కామేశ్వరపంతులు రండి. మీ మతమెద్ది? దానికర్తలెవరు? దానిసిద్ధాంతిమేమి? వినఁగోరితి. తెలిపెదరా?

కామే:— అయ్యా! మాది శాక్తేయమతము. రుద్రుఁడు దీనికిఁగర్త. సమస్తమునకు శక్తి యాదికారణము. జీవాత్మలు శక్తితేజములు. స్త్రీ భోగమానందము. అట్టి యానందమే స్వర్గము

స్త్రీలను విధిప్రకారము పూజించి భోగింపవలెను. పంచ 'మ' కారములను జక్కఁగ సాధింపవలెను. మద్యము జ్ఞానరసము మాంసము మోక్షద్రవ్యము. ఇదియ మా శాక్తేయ సిద్ధాంతము.

యదు:— ఇది ఘామభోగసిద్ధాంతము. ఇదినింద్యము. పంతులుగారూ మీ యిష్టానుసారము మీరిచటనైన నుండనగును. మా వెంట వచ్చినరండి.

కా||పతి:— పెద్దలనుండి మేమనుసరించు మతమిది వదలుటకురాదు. మీవెంట నేనునువచ్చెద. [వెళ్లిపోవుచు] ఈ మతము లోకులు రుచ్యమని యనుసరించినను వెలివేసికొనుటకు సిగ్గువడియెదరు. మూర్ఖులీజనులు.

ధీమంతప్ప ప్రవేశము.

యదు:— రండీ ధీమంతప్పగారు! మీరును మావెంటవచ్చెదరా? అయ్యా! మీ మతమెద్ది? మీ మతసిద్ధాంతమేమి?

ధీమంత:— అయ్యా! మాది బౌద్ధమతము. శుద్ధోదన మహారాజు పుత్రుఁడు బుద్ధుఁడు దీనిని స్థాపించెను. దీనిసిద్ధాంతమేమన స్వభావశక్తిచేఁ జీవరాసులుదయించి లయమొందును. ప్రకృతియే శక్తి. పశ్చాత్తాపము భూతదయ పావనత సత్యము నీతి, యివికలిగెనేని యుత్తమజన్మంబు గలుగును దానిచే నిర్వాణంబు సిద్ధించు. దృశ్యప్రపంచము క్షణికము. నశ్వరము. పదార్థములన్నియును దుఃఖస్వరూపములు. సమస్తమును నస్థిరములు కావున శూన్యస్వరూపము తత్వము. మల శరీరము బాధకు మూలస్థానము బాధకుఁ గారణము కామము. కామమణఁచుటచే బాధతొలఁగును. జ్ఞానము తత్సాధకమై యుండును.

యదు:— ఇది యుత్తమమయిన మతమగునుగాని దైవమును నిరాకరించుట నాకు సమ్మతముగలేదు. ఈ మతావలంబనచే సర్వులు సన్యాసత్వము గోరువారగుదురు. మతమునందు నీతి బాహ్యమయిన కృత్యంబులేదు. ధీమంతప్పగారూ! మీ రవశ్యకముగ మా వెంటరండు.

ఆరాధ్యమూర్తి ప్రవేశము.

[వారికి నమస్కరించి «కూర్చుండుఁడి» యని పలికి] ఆరాధ్యమూర్తులవారూ! తాము పెద్దలు. మావెంట రాఁదగినవారు. వత్తురని వేఁడెద. స్వామీ! తమమతము పేరేమి? తమ మతసిద్ధాంతమేమి? సిద్ధాంతకర్తలెవరు.

ఆరాధ్య:— యదురాయా! మా మతము వీరశైవమతము. దీని శ్రీ సదాశివుఁడుద్భవింపఁజేసెను. బసవేశ్వరులు లోకమునందు వ్యాపింపఁజేసిరి. సదాశివుఁడు పంచముఖములచే జగత్సృష్టి యొనరించెను. ఆముఖము సద్యోజాత, వామదేవ, అఘోర తత్పురుష, ఈశాన యను నామములచేఁ బ్రసిద్ధికెక్కినవి. ఈశానమూర్ధ్వమందును, మిగతవినలుదిక్కులందు నుండును. నలుముఖముల వీరశైవ బ్రహ్మక్షత్రియ వైశ్యశూద్రులు పుట్టిరి. ఈశానముఖమునుండి గణాంగులు లింగాంగులుద్భవించిరి. ఆ లింగాంగులు తమయిష్టలింగము తమపతులుగఁ దలంతురు. ఆ సదాశివుఁడే లింగమూర్తిగ నుండును గావున మేము దానిమెడ తెగక సరసనుంచికొని భజించుచుందుము. కల్యాణనగరంబున బ్రాహ్మణవంశములో బసవేశ్వరులు పుట్టి పండితులై యిష్టలింగదీక్షవహించు వారికి నుపనయనాది కర్మలు గూడదని నిర్ధరించిరి. బిజ్జలమహారాజు కాలమున నీ మతంబు వ్యాపించెను.

యదు:— కష్టములేక మోక్షము కరతలామలకముగనుండు మార్గంబిది. దైవసాన్నిధ్యంబెల్లకాలంబు శరీరికిఁ గలిగియుండును. సులభముగ నలుగుడు నాచరించుటకు సాధ్యముగ నుండఁదగినదియే మతము. ఎట్టివారును దీని నవలంబింపనగును. దైవసాన్నిధ్యమెల్ల కాలము స్మరణలోనుండు టంబట్టి నీతిబాహ్యమగు పనులు జనులొనరింపరు ఆరాధ్యులవారూ; తాము మా వెంటనే యుండి యప్పుడప్పుడు మీ మతవిచార చర్చ చేయుచుందురని నా ప్రార్థన. [సోమయాజులనుం జూచి] సోమయాజులవారు. ఈరాత్రి వనప్రయాణంబునలిపి రేపటియుదయంబున నే వెళ్లుదము. ఆదేశమంతయు సంచరించి పుణ్యక్షేత్రంబులఁజూచి మనహృదయ సమ్మతమగు స్థలముననిలిచి యచట ముందుమార్గంబు వెదకుదము.

సోమ:— యదురాయా! నీ యిష్టానుసారంబు నలిపెదము.

యదు:— అటులయిన నీ దినంబున నే యందఱు ప్రయాణసిద్ధులుగండు. ఇపుడు పోయిరండు.

[నిష్క్రమము.]

తృతీయరంగము.

వసుదేవుఁడు - యదురాయఁడు - కృష్ణరాయఁడు - సోమయాజి.

వసుదే:— [సోమయాజినిఁజూచి] ధరణీసురోత్తమా! ఈ దేశవిచిత్రం బగణ్యంబుగ నున్నయది.

సీ. భూలలనామణి భూషణావళిఁబోలె
దక్షిణదేశంబుఁ దనరఁగంటి
నాయకమణి భంగి నవ్యకాంతుల హెచ్చి
యున్నదీ దేశము నెన్నఁదరమె
ఎచ్చటఁ గాంచిన ముచ్చట గుల్కెడి
దేవాలయంబులు తేజరిల్లు
గగనచుంబిత భూరినగ వాటికలమించి
కంటికి విందుగగాన నయ్యె

గీ. ఇట్టిదేశంబు నేఁగని దెఱుఁగ మున్ను
ఎట్టిమహనీయులీ భాగమెల్లనేలి
యెన్నికకు నెక్కిరో దానినెఱుఁగ మదిని
గోరినాఁడను తెల్పుఁడీ కోర్కెమీఱ.

భూసురోత్తమా! సముత్తుంగరంగత్తుంగ సంఘటితంబగు సముద్రమునుండి వెలిదీసిన యిలనుబోలె ననుకరించిన దేశంబు జామదగ్ని నివాసస్థానమని పలికితిరిగదా; ఆ దేశమేలిన మహానుభావులెవరు?

సోమ:— యాదవోత్తమా! ఆ దేశమును ప్రారంభమున నేలినవారు కదంబులు. తద్వంశవారిధి రాకాసుధాకరుఁడు త్రిలోచనకదంబుఁడు. తజ్జన్మంబత్యంతాద్భుతకరంబు. పార్వతీపరమేశ్వరులు జామదగ్నిచే నార్జింపఁబడిన నూతన భూతలంబు జూడవచ్చినతఱి వారి విహారోత్సవ జనితవీర్యంబు తత్సమీపగతకదంబ తరుమూలంబుఁజేర నం దామహానుభావుండుద్భవించెను. పిదప సార్వభౌముఁడై హైగా తులువ మొదలగు పశ్చిమసముద్రతీర దేశంబెల్ల నేకచ్ఛ

త్రాధిపతిగ నేలి ప్రఖ్యాతిఁగాంచెను. అహిచ్ఛత్రమునుండి యనేక భూసురోత్తములఁ దెప్పించి వారికనేకాగ్రహారంబులిచ్చి యష్టాదశాశ్వమేధ యజ్ఞంబులీసంతతివారొనర్చిరి. పిమ్మట చాళుక్యరాజు లయోధ్యనుండి దక్షిణ హిందూస్థానంబు చేరిరి. కృతవర్మయను చాళుక్యుఁడు కదంబులనుజయించి తద్దేశంబు తానేలెను. సూర్యవంశజులగు చేరులు కణ్వాయన సగోత్రులై మళయాళమునందు స్కంధపురి ముఖ్యపట్టణంబుగ నొనరించుకొని మహావరాక్రమవంతులుగ నేలుచు చాళుక్యులతో ఘోరయుద్ధంబు సలుపుచుండిరి. వీరి దేశంబు కొంగణి దేశంబని ప్రఖ్యాతిఁగాంచెను. వీరు జాహ్నవీకులజులని గంగవంశజులనియును పేరుగాంచిరి. శాలివాహన కులోత్పన్నులయిన రాజులనేకులు గోదావరీతీరంబుననుండి కాంచీపురమువఱకు వ్యాపించి పల్లవుల నోడించిరి. ఈ పల్లవకులములోఁ ద్రిలోచన పల్లవ మహారాజు ప్రసిద్ధిగాంచెను.

యదు:— బ్రాహ్మణోత్తమా! చాళుక్యు లయోధ్యనుండి వచ్చిరని వచించితిరే. వారేకాలంబునవచ్చిరి? ఏదేశంబు నేలిరి?

సోమ:— యదురాయా! చాళుక్యులు చంద్రవంశజులు. ఈ వంశపు వారయోధ్యలో నేఁబదితొమ్మిది సంతతులవారేలి నాల్గవ శతాబ్దంబున నే కారణంబుననో నర్మదానదిదాఁటి కల్యాణనగరంబు వచ్చిచేరిరి. అచ్చట రాజ్యము స్థాపించి కుంతలదేశాధిపతులని పేరందిరి. ఆకాలంబున వారు కాలచూరులను కదంబులను పల్లవులను జయించిరి. చాళుక్య సంతతికిఁ జేరిన విక్రమార్కుని చరిత్రంబతి విచిత్రంబు.

యదు:— విప్రవరా! చాళుక్యులు కాలచూరులను జయించిరని పలికితిరే; కాలచూరులెవరు?

సోమ:— యదురాయా! కాలచూరులు హైహయవంశజనితులని ప్రసిద్ధి. వారి వీరత్వశౌర్యములసదృశంబులు. వారు యుద్ధంబునకుఁ బోవుతఱి భార్యల మంగళసూత్రంబులు చేతఁగట్టుకొని వెళ్లుదురు. యుద్ధంబునకుఁబోయిన యోధుఁడు జయమొందవలెను. కానిచోఁ బ్రాణము త్యజింపవలెను. ఇదియె వారి ప్రతిజ్ఞ. బిజ్జలుని కాలమువఱకు వీరు జైన మతస్థులైయుండిరి. పిదప బసవేశ్వరుఁడీ రాజులను లింగాయతులుగ నొనరించెను. ఈ మతమిప్పుడు కర్ణాటక దేశమంతయు వ్యాపించినది.

యదు:— మహాత్మా! పుణ్యాత్ముల చరిత్రలెన్ని విన్నను వీనుల తనివి తీరకయున్నది. హొయిసాలా బల్లాళులిప్పుడు మేముండు రాజ్యంబు నేలిరని మార్గమ్మున మీరువచించితిరే? వారెవరు? ఏ జాతికిఁ జేరినవారు? వారీరాజ్యంబెటు లాక్రమించిరి?

సోమ:— యదురాయా! ఈ బల్లాళులు యాదవవంశమునకుఁ జేరిన చంద్రాన్వయ క్షత్రియులు.

కృష్ణుఁడు:— బ్రాహ్మణోత్తమా! ఈ బల్లాళులకు హొయిసాలాయను నామం బేలకలిగెను?

సోమ:— కృష్ణరాయా! అది యతివిచిత్రంబైన కథగనున్నది. ఈ బల్లాళవంశజులలో నొకరాజు నామధేయంబు 'సాల' యనియుండెనఁట. ఆకాలంబున శశాంకపురిజనులు వాసంతికోత్సవము జరుపఁ దత్సమీపముననున్న పర్వతవాసినియగు కాళికను బూజింపఁబోయి యుండ నొక భీకర శార్దూలంబు వారిపైఁబడి హింసించెను. దానికిఁ జెదరి జనులు వాసంతికోత్సవంబు జరుపరైరి. పిదప యివ్వార్త సాలరాజువిని దేవీపూజఁ దానొనర్తునని పోయి తదర్చనాధీన మానసుఁడై యున్నతఱి శార్దూలంబు ఘోరారావంబొనర్చుచు రాజుపైఁబడ సగోత్రుఁడుగ నందున్న యతి శిరోమణియొకండు లేచి "హొయిసాలా" యని కర్ణాటక భాష నుచ్చరించి యొక యాయుధము రాజుముంగిట వేసెనఁట. ఆ కృపాణంబుచే రాజు

వ్యాఘ్రము జంపెనట. ఆకాలమునుండి తద్వంశజనితులకు హొయిసాల యనుపేరు నాయెను.

యదు:— సోమయాజులవారు! చరిత్రలు వినఁ గుతూహలంబుగలవారికి మీవచనజాలం బమృతాలవాలమై సుఖమొనర్చును. ఈ హొయిసాలా బల్లాళులిప్పుడున్నవారా?

సోమ:— యదురాయా! బలహీనులయి యచటచటనున్నవారు. మా సమీపమునుండు 'హాదినాడు' యను దేశంబొక రిపుడేలుచున్నవారు. ఏమియుండిన నేమి ప్రయోజనము. రాజులు నిర్వీర్యులగు కాలము తటస్థించెను. ఈ హొయిసాల బల్లాల రాజవంశజులిప్పుడు కొన్ని సంతతులుగ నేదోయొక కారణంబునఁ బిచ్చివారగుచున్నవారు.

యదు:— స్వామీ! ఏమికారణము. సంతతివారందఱు పిచ్చివారగుటకు మహత్కారణమేదియో యొకటియుండవలెను.

సోమ:— యదురాయా! కులాంగనశాపంబు దానికి మూలకారణంబని కొందఱు పెద్దలువచించిరి.

యదు:— విప్రోత్తమా! ఏకులాంగన యెవరికేకారణంబున నట్టిశాపంబిచ్చెను. ఈవార్త వివరముగ వినఁగోరితి. తమరు నాకది తెలిపి కృతార్థునిఁ జేయుదురని వేఁడెద.

సోమ:— యదురాయా! పదమూఁడవశతాబ్దంబున వీరనరసింహరాయఁ డీరాజ్యంబేలుచుండెనఁట. అతఁడు వృద్ధదశలో వయోరూపసంపన్నయగు జవ్వనిని జగన్మోహినియను దానిని పెండ్లియాడెనఁట. వీరననరసింహరాయని చెల్లెలు తనమగని జెంజీరాజును శత్రువులు సంహరించి దేశమాక్రమించినది చూచి యందుండఁజాలక తనసుతులగు లక్షణవీరులతో సోదరునియిల్లు చేరెనఁట. అందా జగన్మోహిని లక్షణవీరులను మోహించి బాధించి వ్యర్థమనోరథురాలయి వారిపై దురాగతంబు మోపి రహస్యంబుగఁ దనమగనియానతిచే వారినిఁ జంపించెనఁట. వారి తల్లి పుత్రశోకంబున నందురుచు విమర్శచేయక వినయవివేకులగు సుతులను రాజు చంపించెనను కోపమునఁ దత్సంతతివా రెల్లపురుషులు పిచ్చివారై యుచ్చెదరుగాతమని శాపంబిచ్చి కన్నీరునార్చుచుఁ బుత్రశోకంబున ధాత్రి చాలించెనఁట. అక్కాలంబుననుండి యీ హొయిసాలా బల్లాలులు రాజ్యమునకువచ్చిన కొన్నివత్సరంబులలో నేదోయొక కారణంబునఁ బిచ్చివారగుదురు. ఇదియ వీరిచరిత్రంబు.

యదు:— (ఇంచుక యాలోచనాధీన మానసుఁడై కృష్ణరాయనిఁజూచి) సోదరా! ఇదియెంత దుఃఖకరమైనవార్త. అయ్యో! ఆ తల్లి యక్కాలంబున నెంతయడలెనోకదా.

కృష్ణరా:— అన్నా! పూర్వజన్మకర్మఫలానుభవంబెవరికిఁ దప్పును? సోదరా! ఈ వార్త వినినప్పటినుండి నా మానసంబు వ్యాకులాయత్తమై యేమియుఁ దోఁపకయున్నది. కారణంబేమో తెలియఁజాలను.

యదు:— అనుజా! నాకు నటులనేయున్నది. ఏమియుఁ దోఁపదు. అయినను మనమిచటనిలిచి యీ రాజ్యస్థితిగతులను దెలిసికొని కర్తవ్యంబు ముందు విచారించికొందము. (సోమయాజులనుఁ జూచి) సోమయాజులవారూ! మనకు సంధ్యావందన సమయంబాయెను వెళ్లుదమా.

వసుదే:— బ్రాహ్మణోత్తమా! ఈ స్థలంబు మనవసతికి యోగ్యమైయున్నది. జననభూమి వదలివచ్చిన వారికి నరణ్యమేమి? జనస్థానమేమి? ఇచటనే కొన్నిదినంబులు నిలుతము.

సోమ:— యదురాయా! మంచిది. అటులొనర్తము.

(నిష్క్రమము)

శ్రీ

మైసూరు రాజ్యము

తృతీయాంకము - ప్రథమరంగము,

మారనాయక - వాగాడంబరాచార్యులు - వరదుఁడు.

మారనాయక:—

సీ. నెలరూపు నెదకింపఁగల మోమునుఁ గాంచి
            నల రేని కాశలవగలఁ బడితి
కలుములనీనెడు కనుఁగవజిగిఁ గాంచి
            కలుకుటమ్ములు నాటఁ గలఁతఁ బడితి
నిద్దాచొకారంపు టద్దము చెక్కిళ్లఁ
            సిరిఁగాంచి వలకానియురులఁ బడితి
విప్పయి చెల్వొప్పు గొప్పకొప్పును గాంచి
            ముప్పగు నిరులను గప్పఁ బడితి

తే. గీ. ఉదిరిబంగారు ఛాయల నుదిలఁ బఱచు
మేని సింగారమును గలచానఁ గాంచి
యలరు విలుకాని ములుకులు కలకఁ బడితి
జాలిఁ జిక్కితి జాలము తాళఁజాల.

ఆ, జగాజిగిపైడిపెటారి విగిగుబ్బలమిటారి యొయ్యారి రాకన్నె గుబ్బరాచూలినిఁగోలూర వచ్చినతఱిఁ గనులారఁగంటిని ఆ యన్నుమిన్నను గన్నులగనినతఱినుండి దానియన్నువ కానుకన్న సన్నమై కన్నవన్నములం బడుచున్నాఁడను. ఆ వన్నెలాఁడిని గలయను మున్ను నే బన్నినపన్నెమున్నదో లేదో యెఱుఁగను. ఔరా! ఆ చెలి చెలువంబు: భళిరా: వీఱుండు వెన్నాడి యనియాడు పెంజడయందంబు. సైరా! గరగరికలాడు లేటగనులగేరు ముంగురులసౌరు. బాపురే! చేఁపలరూపుమాపి మరుతూపుల దూపాడనోపు వాల్చూపులగురా! మిన్నుత్రోపడుల యోగిరపుఁజవిఁ దెలువారు చక్కెరలూరు వాతెర. రగురా! అలతువిలుకానివాహమానుడిసౌరుగేరు పలుకుతీరు. ఆదిరా; ఘంపాలసి యింపుసొంపారు

గోరుల ఆమకంపు నడలసడలించు నడక. ఇట్టి యంపఁజాలను నవలలు కాని కలయికలోఁ గలయని యీ నా మేనుండ నేమి పండ నేమి. అయ్యో! ఆకస్సై కలువల తేని కొలముగఁ బుట్టినది. నేనా! మిన్ను మన్నులనన్నియు కొజ్జనుగల మన్నీని బెన్నునియజ్జ పోయిఁ బుట్టిన మినువాకతో బుట్టువు కొలము వాఁడను. మా యిరువురి కలయిక యెటుకుదురును? ఆచావ తండ్రి యీ మాటవిన్న మిన్నకయుండునా? కానని వైకొనునా? వైకొననేని యీజాలి నా యీలుగఁ వైసేయుటెటుల? ఈ నా వగల తెగులతీసు తెలియక వెజ్జ పిచ్చివాఁడై యెన్నెన్నియో మందులిచ్చుచున్నవాఁడు. లోఁగాకకు వెలి మందంటునా! ఏమిసేయుదు. వెజ్జ రానిమ్ము. నిక్కువంబుగు నా తెగులతీరుఁ దెలియఁబఱచెద. అంతవఱకుఁ బాన్పుపైఁ బరుండి పొరలుచుండెద. (అనుచుఁ బడకటింటిలోఁ బోయి పరుండును.)

(వాగాడంబరాచార్యులు - వరదుఁడు ప్రవేశింతురు.)

వాగా:—ఓరీ! వరదా! మారనాయక దొరయిందు లేఁడు. ఇంకను నిదుర లేచినట్టు కానరాదు.

వరద:— స్వామీ! వారు పెద్దనిదురపోయియుందురు. నిన్న మీరిచ్చినమందు తలక్రిందు చేయఁగట్టిది కదా?

వాగా:— ఏమియిచ్చినను కుదురకయున్నది. ఇచ్చటను మాకు నపకీర్తి వచ్చునని భీతిల్లెద.

వరద:— స్వామీ! అదియేమో; మీ చేతిమందు పడిన మూఁడవనాఁడే యెట్టివాఁడయినను గిట్టునుగదా? ఈ రాజేలాకో యింకను బ్రదికియున్న వాఁడు?

వాగా:— ఓరీ! నీ పాడుకూఁతలు మరల ప్రారంభించితివి. నా చేయి యేమిచేయును. నా చేత మందు పుచ్చుకొనువారి యాయువంతయు ముగియుచున్న యది.

వరద:— అదియేమియోకాని నేనెవరెవరికి మీవిషయము శ్లాఘించి మిము బిలుచులాగొనరించితినో వారినెల్లఁటిని మీరు చంపితిరి. మీ కెట్టిరోగమునకు నొకమందే యిచ్చుచున్నారని జనుల యూడిక.

వాగా:— ఏమిచేయవలెను? వేఱుమందు నావద్దలేదు. నా తండ్రి యీ యొకమాత్రను మాత్రము నాకు వదలి దీనిచే వైద్యుల యింటితనము నిలుపుమని పలికిపోయినాఁడు.

వరద:— స్వామీ! మనము కొన్నిమందులు చేతుందము. గ్రంథములున్నవికదా.

వాగా:— అర్థముకాని గ్రంథములెన్నియున్న నేమి ప్రయోజనము?

వరద:— అటులయినచో మీ కెవరయినను వచ్చినప్పుడు గ్రంథములు చూచెదరే అదియేల?

వాగా:— వారికి భ్రాంతిఁ గలిగింపను. నాడీలక్షణము తెలిసికొనుట యసాధ్యము.

వరద:— మీరు ప్రతియొకని కేలుఁబట్టి యైదు నిమిషములు నాడినిఁజూచి వ్రేళ్లుకొట్టెదరే? అది పట్టిదేనా?

వాగా:— వైద్యుల లక్షణమది. అటుచేయకున్న వైద్యుఁడని జనులు నమ్మరు.

వరద:— మీ రప్పుడప్పుడు చిత్రమూలము, విషవల్లి, గచ్చతీఁగె యని పేళ్లు పలుకుచుంటిరి పెదరే? అవియేల

వాగా:— అవియన్నియును చిన్ననాఁడు ముసలవ్వగారా పేర్లపేళ్లు తెచ్చి కషాయము చేయుచున్నది యాచి నేర్చినది.

వరద:— మీ రప్పుడప్పుడు శంఖభస్మము, ప్రవాళభస్మము, రజిత నవనీతము, సువర్ణభస్మము, జ్వరాంకుశము, వాతరాక్షసి, పూర్ణచంద్రోదయము చేయవలెనని జనులతో ద్రవ్యము పుచ్చుకొందురే? ఆ మందులు చేయరా యేమి?

వాగా:— ద్రవ్యమార్జించుటకు మార్గంబిది. అట్టిపేరు లుచ్చరింపకుండినచో గొప్పవైద్యుఁడని యెంచ రందురు.

వరద:— ద్రవ్యము పుచ్చుకొని మందుచేయకున్న నేమి జరుగును?

వాగా:— నూఱు నూటపరహాలు రోగులచేఁ బుచ్చుకొని యొకటి రెండు వరహాలు వెచ్చించి యెవరివద్ద నయినను నుండిన యీమందు తెచ్చి కష్టపడి చేసితినని చెప్పినచో వైద్యుని మాట నమ్ముదురు.

వరద:— స్వామీ! మీరేమయిన నన్ను నిందించుఁడు. ఇది పచ్చిమోసము. రోగాతురులై జనులు వైద్యుల మాట నమ్ముదురు. వారు మోసగారులయినచో నెవరేమి సేయఁగలరు. ఇటులైన వైద్యులు కొంపలుముంచువారు. అయ్యో! ఇట్టివృత్తికి నేనేల లోనైతిని.

వాగా:— ఓరీ! మూర్ఖా! నీవేమి తెలియని మూర్ఖుఁడవు. ప్రపంచంబున జరిగెడి యనేకవృత్తు లిట్టివి కావే? ఇదివలదనినఁ బ్రాపంచిక మెటుజరుగును?

వరద:— స్వామీ! నిజము. ఈ మోసములు గురుమూలకముగ నేర్వవలెనా? ఏల? వారివారిబుద్ధి చమత్కృతి కొలఁది రాదా?

వాగా:— జనులనమ్మికకు వైద్యులయింటితనము వారయినను గావలెను. లేదా! వైద్యులవద్దనుండి యీ విద్య నేర్చి జనులకు నమ్మిక పుట్టింపవలెను.

వరద:— నిజముండే, మీ మాటలు నిజము.

వాగా:— అంతకుమునుపు, అనేకుల కనేక విధంబులుగ నుపకారంబొనరించి యనేకులను శిష్యులుగ నొనరించికొని వారిచే శ్లాఘింపఁబడుచుండవలెను. ఆ శిష్యులు రోగులయింటికిఁబోయి వచ్చుచు నే వైద్యుఁడు వచ్చినను కుదురదు. వాగాడంబరాచార్యులే వచ్చి మందివ్వవలెనని పొగడుచుండవలెను. అప్పుడుగదా గురువు గొప్పవాఁడగును. ఈ విద్యలేక విద్యలేనివాఁడు విద్వాంసుఁడనిపించికొనుట యసాధ్యము.

(మారనాయకుఁడు లేచినట్టగును)

ఓరీ, వరదా! మనరాజుగారు నిద్ర లేచినట్టున్నది. ఊరకయుండుము.

(మారనాయకుఁడువచ్చి)

మారనా:—దండమండీ! వెజ్జగారూ నిన్న రాత్రియంతయుఁ గంటికిరెప్ప వేయక నిదుర లేచియుంటినే. ఇప్పుడించుక కూరుకుపట్టెను. అంతలోనే కొట్టినట్టు మెలకువాయెను.

వాగా:— దొరగారూ! అదియేమియో నేనిచ్చినమందులెల్ల నీటిలో పోసినట్లు వ్యర్థమగుచున్నవి

యని. దినదినంబు మీ బలంబు సన్నగిల్లుచున్న యది. మీ మోము వెల్లబాఱుచున్న యది. మీ కాంతి తగ్గుచున్న యది.

వరద:—(గురువులం జూచి) ఇటీవల వీరు వాసంతికోత్సవంబునకుఁ బోయినతఱి నేమయిన గాలి సోఁకియుండునా?

వాగా:— అటులుండినచో భూతనాడి యాడుచుండవలెనే? అట్టిది కానరాదు.

వరద:— కొన్ని ధాంగభూతములున్నవి. వానిని నాడిపైనఁ దెలిసికొనుట యసాధ్యంబని చరక శాస్త్రంబునుండి నిన్న చదివి చెప్పితిరే? ఇదియు నట్టిదియుండునా?

వాగా:— ఇంకను గొన్ని దినంబులు చక్కఁగఁ బరీక్షింపవలెను.

మారనా:—అయ్యా! ఈ వడుగాడిన నుడినిక్కువంబుండునని నేనెన్నితి. ఆనాఁడాగుబ్బకామాలి జాతరలో హదినారు మన్నీని ముద్దుకన్నెను నేఁగని దానికలయికకై కన్నమున్న గుడుచుచున్నాఁడను. ఆచాన కలయిక నాకు మంచిమందగునని తోఁచెడు.

వరద:—(స్వగ) ఇట్టివైద్యులావని చేయఁదగినదియ.

వాగా:— మారనాయకా! వారు క్షత్రియులు. మీరు శూద్రులు. వైవాహిక సంబంధము మీకెటు గూడును?

మార:— వెజ్జుగారు! ఆదొర యొప్పఁడని నే నెఱుంగుదును. ఆచాన కలియికలేక నేఁ బ్రదుకను. దీనినిఁ గుదురించునది మీపని మీబలిమికది మించినది కాదు.

వాగా:— మారనాయకా! నాచేనది సాధ్యంబగునేని యెంతటి సాహసంబైనను జేసెద. కర్తవ్యం బెద్ది? తెలుపుము.

మారనా:—వెజ్జుగారూ! మీరు చిన్నతనంబునుండి యన్నివిద్దెల నేర్చిన పెద్దలు మీరు హదినారు వీటి మన్నీనివద్దకుం బోయి మీవిద్దె చూపవలెను.

వాగా:— దొరగారూ! నేనేమి చేయవలెను. పోయెదను, వారిని దర్శించెదను. ముందు చేయఁదగినది యేమి?

మారనా:—అయ్యా! ఈ వడుగు మీవాఁడేగదా; ఇచ్చటిసుద్దులు వెలిపేయఁడుగదా?

వాగా:— వాఁడు నామిత్రుని కొమారుఁడు. ఓటునోటి వాఁడు కాదు.

వరద:— దొరగారూ! నాకీ చెవినుండి యీ చెవికి నొకతూటున్నది. చెవులనుండి కడుపులో రెండు తూటులు దిగినవి. కాని చెవులనుండి నోటికిఁ దూటులు లేవు.

మారనా:—అయ్యా! వెజ్జుగారూ; మీరా రాజును గాంచినపుడు మీరెన్నికగన్న వెజ్జులని యతఁడెఱుంగునుగాన దనకేమయిన మందునడుగును. మీరతనికి వెఱ్ఱిపట్టునట్టి మందివ్వవలెను.

వాగా:—(తిచ్చపడి యించుక యాలోచించి) అయ్యా! యీపని నేనెటులొనరింతును. పాతక హేతుకమైన కార్యంబొనర్ప నెటుల మనమొప్పును?

మారనా:—వెజ్జుగారూ! ఇది పాతకపుఁ జెడుగగునెటుల? తొలిమినుకల వెల్లగఱచి తెలిరంగు బందియు

ముల్లఁదార్చి కొలను దోకార్చు మంతరములు నేర్చి వెలకేని పున్నెములెన్నియో వంతరించు మీకుఁ గొలకలుగునే? పెరిమఁ బూని పెండిలిఁ గావించిన పున్నెము వచ్చును. ఎన్ని బొంకులైనను బొంకి యెన్ని మంతులైన నొనర్చి యొకపెండిలి సేయవలెనని పెద్దలుపలుకరా? శాస్త్రములు దెలుపవా? ఇట్టి మేలు మీరు నాకొనరింతురేని దానినేను మఱతునా? పిదప మీరును నా బలె రాజులై సుగంబుగ మననగునుగదా.

వరద:—(గురువులనుఁ జూచి) తాతా! మీరేల సందియించెదరు? మనరాజుగారు కోరినది సులభమైనపని. పిచ్చికుదుర్చుట కష్టమగును కాని పిచ్చిపట్టించుట యేమికష్టము? వీరికిఁ బచ్చ విల్తుని పిచ్చిపట్టినది. దానిని కుదుర్చుట కష్టము. వైద్యులగు మనమెటులైనను గుదుర్పవలెను. తప్పదిది. హదినారు దేశపు రాజునకుఁ బిచ్చియెత్తినచో వీరు తమరోగము కామే కుదిర్చికొనిరెదరు.

వాగా:— మారనాయకా! నీ రోగము కుదుర్పుటకై సేవవని చేయవలసివచ్చినది. చేసెదను. నను నీ కెటు మన్నింతువో; నీ యిష్టము.

మారనా:—పుడమిచేలుపుమిన్నా! సందియము వలదు. ఈ దినంబుననే జేయువరహాలు పంపెద. ఇపుడే పయనముగండు. పని చేఁగూడినపిదప వరివల్లెలిచ్చెద. నిక్కువంబిది.

వాగా:— మంచిదండీ! పోయివచ్చెదము.

మారనా:—దండము పోయిరండి.

(వాగాడంబర వరదాచార్యుల నిష్క్రమము.)

ఈ పుడమిచేల్పు తడయక యా పుడమికోనని వెడఁగుఁ జేసినపిదప రాకన్నియను దెచ్చి పెండ్లిసేయుఁడని యడిగించెద. అటుసేయరేని కడుబీతుఁగుడిచి యడలించెద. అపుడు నొడంబడరేని వారి నేలనెల్ల నాఁగికొని నేనేలికనై యా నెలఁతుకను నా యాలుగఁ జేసికొనియెద. అపుడుగదా నా సుగము మిన్నందును. ఆ మెలత కావికావి మోవిచవి తేనియలామెతగ నేఁ గ్రోలకున్న నా మవ్వంపు జవ్వనం బడవిఁగాచిన వెన్నెలంబలె రిత్తయగును కదా? చిలుకపలుకులఁ బిలువ మార్చు నా కలికి, కలికిపలుకులు వీనులు తనివొంద వినఁగ నే నెన్నఁడు విందునోగదా? ఆకొమ్మ నను నెదఁగుమ్మకయున్నఁ గమ్మవిరింటివంట పూవమ్ములు జిమ్మి నను గలఁచఁడా? కమ్మని తెమ్మెర నన్నుఁ గ్రమ్ముకొని సొమ్మసిలఁ జేయదా? ఆ మెక్కిఱుమ్మెదదిమ్ము ద్రిమ్మరుచు జుమ్ముజుమ్మని యఱచుచు నా తలదిమ్ము విరపదా?

చం. చెలిఁగనఁగమ్మవిల్తు విరిచిల్కులముల్కులు నాదెగాటమై,
కులుకుమిటారియుబ్బు చనుగుబ్బలనా యెద మోపి మోవితే
పుల చెవిఁజూపి మంపెసఁగు బూవిలునాలముఁ జేయకున్న నె
చ్చెలువు నజాలి మానిదుదిసేకము గూలఁగఁ ద్రోయఁజాలదే.

ఏమి సేయుదు కొంతతఱి సంతసముమాని వంతలఁగుందుచుండెద. అంతలో నా పుడమిచేల్పు

రాజువని చక్కఁజెట్టుము. వీవప వాపని చక్కనగును. పోయిపవ్వళించెద.

అనుబంధము 18.

(నిష్క్రమణము.)

ద్వితీయ సంగము.

చామరాజు - కామాంబిక - జగదంబ - వాగాడంబరాచార్యులు.

వరదాచార్యులు.

కామాంబిక:— (నిలుకడలేక యూఁగులాడుచు నైగరి కేకలు వేయుచున్న చామరాజునుంజూచి) నాథా! నిమ్మదిగఁ గూర్చుండుము. ఏమి యీ యున్మాదము (అనుచుఁ బరుపుపైఁబరుండఁ బెట్టినరసఁగూర్చుండి) నాథా వైద్యునిఁబిలిచి కొనిరాను సేవకునిఁబంపినాను. అతఁడిపుడేవచ్చును హృదయేశ్వరా. నిన్నరాత్రి నిద్రచక్కఁగవచ్చెనా? ఔషధసేవన సార్వకాలము గూడదని యెన్నిమారులు చెప్పి తెలిపినను నామాటలు సరకుసేయవు. రోగముండినపుడును లేనపుడును మందులు పుచ్చుకొను పిచ్చివారుకలరా! అయ్యో! ఈ యున్మాదపుఁ జేష్టలు మానినవారునగరా; నీ ముద్దుబిడ్డ జగదంబ నినుఁబల్కరింపవచ్చినది. స్వస్థచిత్తమున మాటలాడుము.

జగదంబ:— నాయనా! ఏమి ఇటుసేసెదవు? నినుజూచినవారు పిచ్చివాఁడని నగరా? ఇంతలో నాకుఁబెండ్లిచేసెదనని మొన్నటిదినంబున నాడితివే? పిచ్చివాఁడు పెండ్లియెటుచేయును? నాయనా; నీవిటు చేయుచున్న నగుబాటగును

చామరాజు:— వృత్తము:— వరునిఁ దెచ్చెదన్ వలదు చింతిలన్

తరుణినమ్మవే తగదు భీతిలన్

మరునిఁబోలుచున్ మహిమ భాసిలన్

బరగు సుందరున్ బడఁతి తెచ్చెదన్.

[అనుచు దిగ్గునలేచి పఱుగిడుటకుఁ బ్రారంభించును. కామాంబిక పట్టి కూర్చుండఁబెట్టి]

కామాంబిక:— నాథా! నీ చేఁతలఁజూచి జగదంబ బెగడొందిన వగలుచు మొగమునన్నఁజేసికొని యున్నది. దానిసంతసంబునకైనను నీవూరకయుండరాదా?

జగద:— నాయనా! బలహీనుఁడవై యీరీతిగంతులు వైచినచో నపాయంబగును. వైద్యుంబిలిచి యుంచిమతివిభ్రమత గలిగినది. ఇంచుకపాలు పుచ్చుకొనియెదవా?

వాగాడంబర వరదాచార్యుల ప్రవేశము.

కామాం:— అయ్యా ఆచార్యులవారూ: మీరేమందిచ్చితిరో: పుచ్చుకొని నప్పటినుండి నిలిచినచోట నిలువక, యాడిన మాటలాడక, నిద్రాహారంబులు మాని, కప్పిగంతులు వేయుచుఁ గేకలిడుచు; శ్రమపడుచున్నవాడు. చూడుడి.

వాగాడ:— అమ్మా; అటులగుట సహజము. మందు తీక్ష్ణమైనది. సన్నిపాతంబున వ్యాపించినది ఇట్టి యేమిచేయును. త్వరితముగ గుణమగును. (వరదునింజూచి) వరదా! మనమిచ్చిన మందెంత త్వరలో శరీరమంతయు వ్యాపించినది చూచితివా?

వరద:— ఔ; మీచేతిమాత్రయనిన సామాన్యమా; పరమునందలి మేలుపపేక్షించి యుండెందఱికి మందులిచ్చి మహనీయులైతిరో. ఈ దేశమున మీచేతిమందు తినిరానివారలు కష్టములేని వారెందరికి మీచేతిగుణ మెంతటి శక్తికలదో సద్యఃఫలమిచ్చుచుండును. ఎట్టిరోగములు దహింపఁజేయు సామర్థ్యంబు మీకుఁగలదనికదా దగ్ధహస్తులనియనులు మీకుబిరుదు నొసఁగిరి.

వాగా:— వరదా: నిజము. మనరాజుగారికిపుడే మందివ్వవలెను?

వరద:— స్వామీ: నాడినిఁబట్టి చూడుఁడి.

వాగా:— (రాజునరసంజేరి చేతులుపట్టఁబోవ రాజుపిడికిట నొకదెబ్బవేయును) వరదా! చచ్చితిరా: ఎంతటి దెబ్బకొట్టెను. అయ్యో: ముసలివాఁడను. చచ్చితిని.

వరద:— (వాగాడంబరాచార్యులను లేవనెత్తి కూర్చుండఁబెట్టి) తా తా: ఉన్మాదులకు మందిచ్చు వైద్యులీ కష్టముల కోర్వవలెను. కాదేని రాజమన్ననలెటు కలుగును?

వాగా:— నాకు మన్ననలువద్దు తన్నులువద్దు. అబ్బా యెంతటి దెబ్బ:

జగదం:— నాయనా: ఏమియిటు చేసెదవు. ముసలి బ్రాహ్మణుని దన్ననగునా? చేయిచూడనిమ్ము. (వాగాడంబరులనుఁ జూచి) అయ్యగారూ: ఈ తూరి నేఁబట్టికొని యుండెద. నాడినిఁబరీక్షింపుఁడి.

వాగా:— అమ్మ:నాచేతులు వణఁకుచున్నవి. నామనమునకు నాడీలక్షణంబు చక్కఁదెలియదు. వారఁడుచూచును. (వరదునిఁ జూచి) వరదా: ఈ తూరినీవుచూడుము.

వరద:— తా తా: నాకనుభవజ్ఞానంబులేదు. మీరనేకులను జూచినవారు కావున మీకెటులెఱిగినట్లు నాకుఁదెలియుట సాధ్యముకాదు.

వాగా:— నాడిఁబట్టుటకు లక్షణజ్ఞానంబు ముఖ్యము. అనుభవజ్ఞానంబు ముఖ్యముకాదు. నాచేతులు వణఁకుచున్నవి. నీవేచూడుము.

వరద:— (మంచిదిఅనుచు రాజునరసంజేరి చేయిపట్టబోవఁగ రాజుకాలితో నైగనితన్న వరదుఁడు క్రిందపడిలేచి) తా తా: నాకువలదు. నాకువైద్యము చేయుటయే వలదు. ఈ దెబ్బలెవరు తిందురు? అన్నిరోగాల వలెగాదు. దెబ్బలరోగమిది. తెలిసెను. రాజునుగంభమునకుబంధించిమందివ్వవలెను.

వాగా:— నిజము. నిజము. అటుచేయవలెను. కాదేనిరాజుగారి కపాయమగును. నిన్నయిచ్చిన మందొకతూరికే వీరుతబ్బిబ్బయినారు. అముందునకు నిరుగడయివ్వవలెను.

కామాం:— వైద్యులవారూ: ఆయిరుగడ మందువైరము యిచ్చినబాగుగ నుండును. నాచేతినుంది యిచ్చెద.

నాగా:— (కరాటమునుండి యొకమాత్రనుదీసి) అమ్మా: దీనినిసేవింపనిండు. (అనుచుమాత్ర నిచ్చును.)

కామాం:—(అందికొని) నాథా! ఈ మందుపుచ్చికొనినచో రోగము గుణమగునని వైద్యులుచెప్పుచున్నవారు. తీసికొమ్ము. (రాజునోరు తెఱవకయుండును.)

జగదం:— నాయనా: ఇటులేలసేసెదవు? మందులేక రోగము గుణమగునా? నాయనా: నీవిదితీసుకొందువా లేదా? (అనుచు మాత్రను తల్లినుండి పుచ్చికొని రాజునోటిలో వేయును.)

(రాజు నములుచులేచి నాగాదంబరులను వరదుని చక్కగ మర్దించి వెడలగిడి గ్రామమువదలి పోవును.)

జగదంబ:— నాయనా! నాయనా! పోవలదు పోవలదు.

కామా:— నాథా! ప్రాణనాథా! పోవలదు పోవలదు.

(అనుచుం బట్టంబోవుదురు.)

వరద:— నాగా! ఇన్నియవస్థల వైద్యముచేసి కన్నవారిని గష్టపెట్టుదు రోగములు హెచ్చింపంజేయుచు లేనిరోగములు తెప్పించుచుం బొట్టపోసికొనుటకంటెను భిక్షమెత్తువృత్తి మంచిది కదా.

నాగా:— కష్టములేనివృత్తి యేదియులేదు. కులాగతవృత్తి వదలుట మాన్యతకాదు. వరదా! మనమీ గ్రామమిప్పుడే వదలి కోరగల్లుచేరి మా దొరగారికివార్తం దెలిపి సుఖముగ నుందము. ఇచట మనమింకనుంట యుక్తముగాదు. ఈ స్త్రీలువచ్చి యేమిమందిచ్చెనో యీ పాడు బ్రాహ్మణుండని నిర్దాక్షిణ్యంబుగ నెదుటనే తిట్టుదురు. ఇట్టి సంకటములు నే వేలార్లు చూచినాడను. మనము పోవుదము.

(నిష్క్రమింతురు.)

తృతీయ రంగము.

కామాంబిక - జగదంబ - ఓబళమ్మ.

జగదంబ:— అనుబంధము 19.

తండ్రీ! మమునెల్లంగాదని నీవే యవనిం జొచ్చితివి. అయ్యో! పట్టవచ్చినవారినెల్లంగొట్టి దిట్టతనంబుంబూని కాఱడవిం జేరితివే? నాయనా! ఆ కాననమున నీ కన్నవస్త్రంబులిచ్చి కాపాడువారెవరు? నీవిటు లున్మాదుండవై కాననంబుం జేరితివని కానివారు వినినచో రాజ్యం బేమగునో కదా? మూషికంబునకు మార్జాలము పొంచినరీతి ద్వేషులు వశకంబులుసాధింపం గాచియుందురుకదా? ఇంక మాగతియేమి? మాకుదిక్కెవరు?

సీ. కంటకకలితమై కఱకగు కానలం
జేరితే నాయనా సేమమనుచు
మురుగులొలువరుని నీకరసి తెచ్చెదనంచు
వచియించువా రేరు వసుధ తండ్రి

వద్దకు రావమ్మ ముద్దులకూతురా
యనిపిలువారు నాయన్న యెవరు?
అదనైనతఱి నీకు నన్నవస్త్రములిచ్చి
కాపాడువారలు గలరె జనక

గీ. రాజసుఖములం బెంపొంది తేజరిల్లు
రాజువీవెటు లటవినిం దేజుపక్కి
బ్రదుకుదువు తండ్రి మేమెటు బ్రదుకంగలము
చెట్టుగుట్టలపాలయి చెడితె జనకా.

నాయనా! నీవులేని మా బ్రతుకు వెతలబ్రదుకుగదా; తండ్రీ తండ్రీ? ఎందున్నావు. పదియైదు దినంబులాయెనే. నీవార్త తెలియకున్నది. ఒకగడియ నానుడివినకున్న నైదువంగాలని యాడుచున్న నీ మాటలు పొడిమాటలేనా? తండ్రీ! ఆనాడు నిను వెన్నాడి బలిమాలి యెంతవేడినను మారుమాటాడక వెడలగిడితివేల? అంతటిమంతు నేనేమొనర్చితి.

ఉ. ఓజనకా! యటన్న వినవో కనవో చనవొప్పనీసుతన్
భూజనులెల్లనాడరెటు బూతులఁ గోతలఁ గొట్టి తిట్టగా
రాజయి సర్వమున్విడి శరణ్య మరణ్యవరేణ్య మంచుంబో
రాజిలునే యశంబు? రిపురాజులు మత్తిలి విత్త మిత్తురే?

నాయనా! నా వ్యసనమపారమాయెను. ఏమిసేయుదు?

కామా:— తల్లీ! జగదంబా! మనపురాకృతకర్మ మిటులుండ నెవరేమిసేయందురు? వెతలంగుడుచుచు క్షితిని మనుమని ధాత నానొసట వ్రాసినవ్రాతకు మారువ్రాత వ్రాయ మనవశమా?

చం. వెతలకుం బుట్టినిల్లు: గనవే మనవే ఘనవేణి యంచునీ
క్షితి విధి యీగతిన్ బ్రదుకంజేసెనె వ్రాసెనె బాసెనే దయన్
యితమని యిట్టులుండ నగునే తగునే యిగం నేను ధారుణిన్
గతిం గనం బ్రోవుమా కరుణంగావుమ దైవము యోయుమాపతీ.

తల్లీ! జగదంబా! సకల సత్పథవిచారవిహారులు పరమదేదీప్యమాన సచ్చిదానంద స్వరూప శరీరులు సకలామరఖినుతామితకీర్తిస్ఫారులు శిష్టజనపరిశిష్టకష్టసంహారులు త్రిలోకసంచారులు భక్తలోకోపకారులు దురితవ్రాత సంస్మరణభీరులు నిత్యసత్య సహకారులు నగుమునబసవేశ్వరులుతప్ప నిట్టిసమయమ్మున మమ్ముంబ్రోచి దరింజేర్చు ధీరుండు ధారుణి మఱియెవరునులేరు. కావున వారిపై భారముంతము.

(ఓబళమ్మ ప్రవేశము.)

అమ్మా! ఓబళదేవి! ఎప్పుడువచ్చితివి? మాకెంతటి దురవస్థ వాటిల్లెను. వింటివే? మొన్న నానంతికోత్సవంబున నెంతసంతసంబున నుంటిమి? ఇపుడెంతవంతల వందరుదున్నాము.

ఎచ్చటివాడో పిడుగువలెఁ జాతుషైద్యుఁడొకఁడువచ్చి నా ప్రాణప్రియయన కోడ్డియో మందిచ్చెను. దానిసేవనచే నా నాథునకుఁ బిచ్చియెత్తి యింటనిలువక ప్రేలుచు విపిన భూముల సంచరించుచున్నవాడు. మాదుఃఖమపరిమితమైనది.

మ. సతతానందసుఖైకభాగులుగదా సర్వంసహాధీశులీ
గతిఘోరాటవిఁ జేరి మత్తులగుచున్ గాయంబుఁ గాఁజింపఁగా
హితమౌనే? మననౌనె? యేమిగతియో యింతీ యరణ్యంబు నా
పతిచేరెన్ మతివీడి; తోఁచదకటా భావంబునం దేమియున్.

తల్లీ! ఏమియుఁదోఁపదు. ఏమిసేయుదము.

ఓబళమ్మ:—అమ్మా! ఆడువారము మనమేమిసేయఁగలము. మున్ను మీరెన్ని చెడునోములు నోచితిరో వానిపంట నిపుడు మీరు గుడుచుచున్నవారు. వెతపడనేల? నీమగఁ డెన్నిదినంబు లటు లుండును. పుట్టుపిచ్చివలె మందుపిచ్చి యెల్లకాలంబు నిలుచునా? నిలువదు. మీరిట్లు కలఁ తలచే డెందమును మలఁచుట కర్జముకాదు. అయ్యో! ఆపసిబాల జగదంబ మోమెంతవాడి నది. ఏమమ్మా! పెద్దదానవయి పిల్లకు బుద్ధులుసెప్పి యూరడింపక దానికంటె హెచ్చుగనీ వేడ్చుచున్నావేల? ఆ ముద్దియ వెఱవదా; చాలు - చాలు. వెతమానుఁడు. నాయన్న మారనాయకుఁడు రాజుగారెచటనుండినను బట్టితెండని వేగులవారిని నలుదెసలకుఁ బంపి నాడు. అతనికై మీరువెఱవకుఁడు. చెక్కుచెమర్పక యతఁడిలుసేరును. (జగదంబను జూచి)

చం. ఇడుమలు మూడినప్పుడొక యించుక తాలిమిఁబూనఁ జెల్లదే!
పుడమిని సెట్టివారికినిఁ బుట్టవె చెట్టలొకానొకప్పుడున్
కడఁజనునే కరంబడలఁగల్గిన నెవ్వగ యన్నుమిన్న నీ
వడలకుమమ్మ నెమ్మిఁగని యాటలఁ బాటలఁ బ్రొద్దుఁబుచ్చుమా.

జగదంబా! ఇట్టివలవంతల నీ చెలువంబుఁ జెఱుపనేల? మదిని కలమలమాడ్పనేల వలదు. లెమ్ము. సుగమ్మలకు నెలవైనమేనును వగలసెగల మిగులఁ గాగలింపనగునా? మవ్వఁపు జవ్వనమీరీతి మవ్వఁగలఁపనగునా? ఓగిరమ్ముమాని జాగరమ్ముచేసిన జాగరితనమ్ము వీగదుఫు గాని సేగి నీగుదువా?

మ. తగునమ్మా చెలువమ్ము జవ్వనము రిత్తన్ బుచ్చఁగాఁ జేయమే
లగునా నీకిది ముద్దుగుమ్మ హరుసం బారంగఁ బాయమ్మ నీ
విగఁగోల్పోవక యుండవమ్మ నెలఁతా యీయిల్వడిన్ నిల్పుచున్
జిగురుంబోణులలోన మిన్నవయి వాసిన్ వన్నెయున్ గాంచుమా.

జగదంబా: వెతలఁగుందినచో మేలగునా వలదు. ఎలనాగా. యెలిమి నుండుము. (కామాంబికనుఁజూచి) అమ్మా. కామాంబికా: పాయంపుమెలఁతచెలువు పాయునటుల చేయనగునా: నీమగఁడు పిచ్చివాఁడాయెను. నీకుమగసంతులేదు. ఏలను ప్రదమిచాలినంతయు

న్నది. నీయింటికెసం బీఱుగుపనిలుప వలెనుగదా? వీరమ్ముచే బిగువగుతగ కానికిమగు పని చ్చినఁగదా నీకుసుగముచేఁ గూడును. అటుకాదేని కానివారు కావరమెక్కి యీపుడమి నాఁగికొని నిన్ను కన్నపన్నాగంబులనిడి నన్నగిలఁజేయరా: దీనినిఁదలఁపవేల?

కామా:—ఓబళాంబా: నీపలికినదంతయు సత్యము. ఆభీతినాకునుగలదు. కావుననే నేనింతచింతిల్లుచు న్నాను. మగఁడున్న త్రుఁడాయెనే యనుచింత యొకదిక్కు బాధించుచున్నయది. ఆమ గఁడైన నింటనుండక ఘోరారణ్యముఁజేరి యేమాయెనో యనుచింతవేఱొక దిక్కు వేధించు చున్నయది. వయసునుతకు వరుఁడు దొరకఁడే యనుచింత మఱియొక దిక్కుమండుచున్న యది. ఇటునామనంబు ముచ్చిచ్చులంబడి మాడుచున్నయది. ఏమిసేయుదు.

ఓబళా:—ఏమిపిచ్చిదానవమ్మా. నీవు పిచ్చివాని నీమగని నెవరేమిసేయరు. వానిమనుగడ యుడివోవ దు. ఎలమినుండుము. చెలియా: ఇపుడు మీకున్న యిక్కట్టులఁ బట్టికలిమిబలిమిని చెలు వారు లావరికదా యీచెలువచెలిమికి తగినమనువు. అట్టివీరమ్మున పేరందినవాఁడు నాయ న్న మారనాయకుఁడు. వానికీచాన నిచ్చిపెండ్లిచేసిన మీకెల్లరకు సేమమగును.

కామాంబిక:—

మ. అవునమ్మా యిటుమాటలాడఁ దగునా? యన్యాయ మిట్లుండునా!
భువినెందైనను క్షత్రియుల్ సుతలకున్ బోయన్ వరున్ జేసిరే!
అవనీతంబిదిగాదె? కష్టముల దైవాధీనతన్ జిక్కితే
కువయున్ జేవయుఁదక్కుమాత్రఁ జనునే గోత్రాభిమానం బెటన్.

ఓబళాంబా: ఇట్టిమాటలా నీవాడఁదగినవి. భూపాలురగు బాహుజన్ములు తమసుతల బోయలకిచ్చి పెండ్లిచేసిన వారుగలరా! గ్రహచారము చాలకయిక్కట్టులఁ జిక్కినమాత్రాన కులాభిమానంబు పరిత్యజించి కులముకానివానికిఁ గూతురు నిత్తురా? అయ్యో: నావతివమతి యుతుఁడై యుండినచో నీయిట్టిపలుకులు పలుక నోరాడు చుండెనా?

ఓబళా:—కామాంబిక: ముందువెనుక తెలియక మాటలాడకు. విద్దెంపుఁగొనములుగలిగి కలిమిబలిమి చేఁగ్రాలి మేనియందంబున మించినవగకాదు మగువకు మగఁడగును కాని కొలమొకటి కలిగి నతునువు మనువగునా? నాయన్న మారనాయకుఁడు చెలువుచెలువారెడి యందగాడు. మేలుగొనములు గలవాఁడు. నేలనేలువాఁడు. బోయకొలమని తలపకు. మేటతపసి వాల్మీకి కొలము నీవెఱుఁగవా?

ఉ. గొల్లగఁబుట్టు వెన్నునకుఁ గొందలపాటును లేకయివ్వరే?
పిల్లల రాచవారు మును? పేరునుబెంపును వారు వీడిరే?
పిల్లుగనీలువుర్ గలిగి పిల్లలు తల్లులుగాఁ జెలంగరే!
కల్లలవంగడంబు నెవఁగాంచిరె! కర్జముసుజ్జగించిరే?

తల్లీ. కామాంబికా. [illegible] యుల్లమునల్లడిల్లఁ జేయకుము. నామాట

వినుము. నాయన్నకు నీయల్లునిగ మన్నింతువేని రాచమన్నీటి కొలములో నీ సంకువారు మన్ననఁ గాంతురు. ఈనేలయెల్ల మనపాలగు.

కామాంబిక:— అ ను బం ధ ము 20.

శా. పోపోవే జగజంత యిట్టివచనంబుల్ పొందుగానుండునే
పాపంబెన్నక శీలముల్ గులమునుల్ బాటింప కీరీతిగా
భూపాలాన్వయజాత నిమ్మనుచు నింపొందల్ ఛలాపల్కితే
ఛీ. పో పాతకి జాతికొద్ది గుణముల్ చే కూఱుగా ధాత్రిలోన్.

పాపాత్మురాలా: దుఃఖోపశమనంబునకుఁ బలెవచ్చిదుఃఖంబు నీవచనంబులచే హెచ్చింపఁజేసితివి. నీవుమాకు హితశత్రువు. తారతమ్యంబులు తెలియక మాటలాడుదువు. ఇఁక నీవిచట నుండఁ జనదు. వెడలిపొమ్ము.

ఓబళాం:—ఏమీ! కామాంబికా; నేవెడలిపోవలెనా? నేమీకుఁ జెఱుఁగుదలఁచుదాననా; మందివి నిక్కవము. నీకుఁదెలిపెదవినుము నాయన్న మారనాయకుఁడు నీకూఁతురుపైఁ జాలిఁ జెంది నాడు. నీవయి యొడంబడిపెండిలిఁ జేంచినచో నీప్రదమి నీకు నుండుననియునుఁ గాదేని యీ నేలనెల్లఁదాఁగొని బలిమిని నీ చెలువనాలుగఁ గొందునని పలుకుమని ననుఁ బంపెను మున్నే యట్టి చెడ్డ పలుకుఁ బలుకుటతగదని నెమ్మదిగనేఁ దెలిపితి. ఇందున నాదోప మించుకైన లేదు. నేఁబోయి నీవాడినపలుకులు. నాయన్నకుం దెలిపెద. నేఁబోయివచ్చెద.

[అనుచుఁ బోవుచుండును]

అ ను బం ధ ము 21.

[అనుచుఁ బోవుచుండును.]

జగదంబ:— (లేచి.) అ ను బం ధ ము 22.

ఓబళాంబా: నాతల్లివచనంబులకుఁ గినియవలదు. ఆయమ పూర్వకాలపు చాంధసురాలు యుక్తాయుక్తజ్ఞానంబు లేదు. దేశకాలంబు లరయునంతటి శక్తిచాలదు. అట్టిదానిమాటలు దిట్టమనినమ్మి మారాజ్యంబునకే చెట్టలు తేకు. నే నొకటినీకుఁ దెలిపెద. ఇఁక నొకనెల నాతండ్రిరాకకై వేచియుండెదము. ఆగడువునకు రాడేని నీ యిష్టానుసారంబుగ వర్తించెద. ఈమాట నీకుసమ్మతముగదా.

ఓబళాం:—సరి సరి. నిక్క మాడితివి. ఇదికదా తెలివిగల తెఱవప్రౌఢతనము. జగదంబా; నే బోయి వచ్చెద. గడువుగడవనీయకు. నీయందలి తమిచే నాయన్న యన్నము నీరు నిదుర వదలి వగల బొగలు చున్నవాఁడు. నాకుఁబ్రొద్దైనది. పోయివచ్చెద.

(నిష్క్రమించును.)

జగదంబ:— అ ను బం ధ ము 23.

హా. తల్లీ (తల్లిం జేరి) మనకెంతటిదురవస్థ సంభవించెను. ఎంతటి దుఃఖసాగరంబున మనము మునిఁగితిమి. అయ్యో! చిన్ననాటనుండి యెన్నరానిమమతచే ననుఁ బెంచిననాయనుంగు తండ్రి కిట్టికష్టంబు తటస్థించినందునఁగదా మనకీయవస్థ ప్రాప్తిల్లె. తండ్రీ. రూపగుణకులశీల వయో విద్యలనన వద్యుఁడైన వరునిఁ దెచ్చినీకుఁ బెండ్లిచేసెదనని నన్నెల్లకాలంబు బుజ్జగించుచుంటి వికదా; అయ్యో! నీపలికినవరుఁడీ కురూప - దుర్గుణ - తుచ్ఛకుల - దుశ్శీల - మూర్ఖుఁడగు మారనాయకుఁడేనా? నే నెన్నుచుండిన సుఖములకెల్ల వీఁడు మారకుఁడుగాదా! తాతా; నీవనవరతము ననుఁ జేరఁదీసి గారవించి ముద్దుకూతురా; ఈ రాజ్యము నీది. ఈ భాగ్యమునీది. వృద్ధదశనున్నమము నేరీతిఁ గాపాడెదవోయని జాలిపలుకులు పలుకుచుంటివిగదా? నీవిపుడరణ్యంబున నెంత గాసి పడి తల్లడిల్లెదవో. ఎంతతపించెదవో ఏమి సేయుదు?

కామాంబి:— బిడ్డా. ఎన్నికష్టంబులు మూడినను సైఁచుచుంటిని. భూతరూపంబున వచ్చిన యోబళాంబ రోతపలుకులు నాచెవులకు ములుకులై మానసము గలంచు మార్గణములై ప్రాణము దొలఁచు బాణములై నాటెను. ఏమిసేయుదము. అనాథల మైనమాకెవరు దిక్కు. రిపుగజ సింహంబుగనున్న నీతండ్రి యస్వస్థుఁడై ఘోరారణ్యములు చేరెననికదా: యానీచుఁడు నిన్నుఁగోరెను. అయ్యో. మానము ప్రాణముగఁ గాపాడఁదగిన క్షత్రియ కన్యను బోయవానిచేత నిడ నెవరోర్తురు.

జగదం:—తల్లీ! ఓబళాంబకు నేఁ దెలిపినది నాజిహ్వనుండి వెడలెనుగాని మానసమునుండి వచ్చిన మాటగాదు. నెలదినములలో నాతండ్రి దొరకఁడాయెనేని ప్రాణములు వదలుదుముగాని యాతుచ్ఛమానవునిఁ బెండ్లియాడి కులముచెఱుదునా? కులమునకుఁ గళంకముఁ దెత్తునా? దైవానుగ్రహంబున నాతండ్రి సురక్షితముగఁ బురిఁజేరినచో మారనాయకుని యమపురిఁ జేర్ప యత్నింపకుందునా? వీరక్షత్రియకన్య నేఁగానా?

కామాం:—(జగదంబను కన్నీరుఁగార్చుచుఁ గౌగలించుకొని) అమ్మా; బిడ్డా నీ తెంపుమాటలు విన నోపను ముందేమిసేయును నాకుఁ దోఁపదు. ఆ పరమాత్మునిపై భారముంచితిని.

సీ. ధరణిలోఁ దరుణులై తనరుటకంటెను
వచ్చికమేసెడు పసులు మేలు
క్షత్రియనారులై క్షమనుఁ బుట్టుటకంటె
నడవులనుండు మృగాళి మేలు
కులగోత్రములవన్నెఁగల పుట్టువునకంటె
కామినిమున్నీరు గనుటమేలు
అన్నియుఁ గలిగియు నతివ లనాథలై
యుంటకంటెను కాటిమంట మేలు.

గీ॥ రూపయౌవనధనములు నేవుమీరి
మానధనమును రక్షింపఁబూనునారి
జగతినుండుట కంటెను చావుమేలు
తోఁపదేమియుఁ గూతురా దోసఁగులొసఁగె

(అనుచుఁ గన్నీరుగార్చుచుండును.)

జగదం:—అమ్మా; విచ్చుట. దుఃఖించినఁ బ్రయోజనమ్ము లేదు.

శా॥ తల్లీ! యేడ్వకు మిట్టిచేటతఱిఁ గాదా ధైర్యమున్నట్టి మా
యుల్లంబుల్ వ్యసనాగ్నిఁ ద్రోయకను సా మోహాయముల్ జేసి యా
చెల్లాటంబుల బోయనుల్ జెఱపగాఁ జెల్లుల్ గదా కానిచో
బల్లాలాన్వయవంశ మిద్ధరణి శోభల్ బాయదే మాయడే.

మాతా: దుఃఖంబు మనకు సంభవించిన విపత్తుమాన్పదు. కావున నీవెప్పటివలె యాట కలిగియుండుము. నీ కిపుడు పతివియోగం బొగటియగాదు. నెలదినంబుల వఱకు నీసుతయోగంబు సైతము కలుగను చింతిల్లకు. ఇట్టిసమయంబున స్త్రీత్వమానంబు రక్షించుకొని సాహసంబుచూపి కార్యంబు సాధింపదే. దీనమైమానము గోల్పోయి భంగపడును. నేనునీవరసలేనని యెంకరికిని దెలియఁజేయుము.

కామా:—కూఁతురా: జగదంబా: నీవెచటికి వెళ్లను యత్నించితివి?

జగదంబ:—

అనుబంధము 24.

తల్లీ నన్నే ప్రశ్నయడుగకు. నెలదినములలోనే వచ్చెదను. వివరమ్ముఁ దెలిపెద. నా తండ్రివార్తను దెచ్చెద.

కామా:—అమ్మా: జగదంబా; నినుమానినే నిలువఁజాల.

అనుబంధము 25.

ఉ. కోనలుకొండలున్ గుసుమకోమల దేహవు నీవుమెట్టగా
కానలె శీతవాతములనంగము దాళునటేఁ తలంపవే
చానలుకానలన్ దిరుగఁజాలిరె యెందును? బోలదమ్మ నీ
యాననమేను గానకెటు లమ్మ మనన్ గలదానఁ గొమ్మరో.

(అనుచుఁగౌఁగలించుకొని కన్నీరు గార్చును)

జగదం:— తల్లీ: దుర్వ్యసనమున్న మానుము. నావనికి నంతరాయమ్ముగ నీవుబలికి నివారించితివేని మనము న్నింటఁ జెడుదుము. ఆదురాత్ముకుఁడు మారనాయకుఁడు నాతండ్రినిఁ బట్టించిచంప యత్నించును. నాసహసంబు వెచ్చించి నాతండ్రిని రక్షించెద. రాజ్యముకాపాడెద.

కామా:— (ఇందుకయాలోచన నభినయించి) తల్లీ. నీవుదీర్ఘాలోచనపరురాలవు. కావుననీయుద్యమంబునకు భంగంబుబలుకను దైవమునిను రక్షించుఁగాత.

జగదం:—అమ్మా: శ్రీఘ్రమైనది. పోవుదమురమ్ము.

(నిష్క్రమము)

తురీయరంగము.

జగదీశ్వర - యదురాయ - కృష్ణ.

జగదీశ్వర:—

ఉ. కానఁగరావదేల జనకా మనకా ఘనకాననంబులన్
మానితమానె యీయడవి మానుమ పూనుమ యానుమాహితం
బౌనుదులివ్వి; నేఁబిలువ నాడక చూడక నీడకానకే
తానము చేరి నావొగద? తాపమె కోపమె యేపమేలొకో.

తండ్రీ ఘోరారణ్యంబులె మా గాత్రంబులు తిరిగితిరిగి వేసరిలి. నీ పేరును జీరి చీరి బడలితి. జనకా! నీకన్నకూతురు నీయునుంగుకుత నీను దుద్ద నీ గారాబుతనయ నీవొరామిచితుత కన్నకష్టంబులు కఠిన కాననంబున గుడుచుచుండ నొకతూర్యైన నొకమాట యాడియూరటకలిగింపరాదా? తండ్రీ నేఁజేసిన ద్రోహమేమి? పేలఁగాలిడ దూళితాకి మాయునని నన్నాదరించుచున్న నీవు నేఁడేల యిన్నియిడుమల బడలితను మాటలాడవు? అయ్యో. తండ్రీ; నాబలంబు నేటికిఁ దగ్గెను. ముందడుగిడఁజాల.

సీ. కడుడస్సి కానలో నడుగిడఁజాలను
గడవుమీఁదెక్కి తటి యడరెనింక
సడయాడవడిఁ దప్పె నుడులాడ నోరెండె
యెడరులు బలమయ్యె నొడలు వడఁకె
వడగాలి బలమయ్యె నుడిగెను బలమెల్ల
జడిమ డెందము జొచ్చెనుడవనేమి?
ఒడయనిఁ గనుకాంక్ష యడియాసయయ్యెను
పుడమియాసలు నాకువెడలెనకట

గీ. కడుభయంబయ్యె నియ్యెడనడవినెల్ల
తడవుకాంచితి దొరకఁ డేయడవిఁబడెనొ?
చెదుఁగుఁ బోయనిచేతిలోఁబడెనొ మున్నె
యిడుమలంబడి నాతండ్రియుడిగెనేమొ

అయ్యో: నాయుద్యమం బంతయుబూడిదలో వోసినట్లయ్యెను. నాచేయఁబూనిన సాహసమునకు సమీచీన మార్గమ్ము దొరకదాయె. ఏమిసేయుదు. ఇంచుకవిశ్రమించి ముందుప్రయాణం బాలోచించెద. ఏమీ: ఏవరోవచ్చుచుండు, చప్పుడగుచున్నది. ఎవరుండెదను.

(యదురాయ కృష్ణుల ప్రవేశము.)

కృష్ణ:— అన్నా! యదురాయా! విడిదికిదూరమైతిమి. అడవిఁజేరితిమి. ఆధుడుకుమెకము మాచేఁబడదాయె. బడలిక బలమాయె. మనమిఁక మనమందిరంబునకు వెడలుదము.

యదు:— కృష్ణా! ఏమిమాటలివి. క్షత్రియకుమారుఁడు పట్టినపనిఁ దుదముట్టింపక మానునా? నీవుబడలియుండినచో నీవిచటనే యుండుము. నేనామెకంబునుఁ దరిమి లోఁగొని వచ్చెద. నిజము.

కం. పట్టినపని యుడివోవఁగ
నెట్టుట యెటుధర్మమగును నెఱశూరునకున్
పట్టినపని బడలికచే
నెట్టఁగనగుబాటు మనము నెలతలమెభువిన్.

అట్టినగుబాటుపని నేనెన్నడును జేయను. ఆమెకంబు దూరమగును. కావునదాని వెన్నంటెద. మనక్షత్రియ ధర్మంబనుసరించెద.

కృష్ణ:— అన్నా! అటులైన నేనును వచ్చెద. వెళ్లుదురు)

జగదీ:— వీరిరువురెవరుందురు? రాజకుమార చిహ్నలగుపడుచున్నయవి. వీరిరువురన్నదమ్ములని వారిమాటలచేఁ దేటఁబడెను. అన్నయదురాయఁడనియును దమ్ముడు కృష్ణుఁడనియును వారిసంభాషణము తెలియఁబఱచెను. యదురాయఁడా విజయునింబలె కడు పౌరుషవంతుడు గనఁబడెడు. బడలినతమ్ముని పలుకులకు నతఁడేమని బదులిడెను?

" పట్టిన పనిబడలికచే "
నెట్టఁగనగుబాటు మనము నెలతలమె భువిన్.

ఇటులాడెనుగదా! ఆమహానుభావుఁడెంత పట్టుగలదిట్టయో? అట్టివానిచే పట్టనియాడుబుట్టువు బ్రదుకేల? నెలతలుపూనినపట్టుదల, నెట్టువారనియును శూరలునారులు కారని యాడెనుగదా! ఆసుందరాకారుని నాకునోహరునిగఁజేసి కొందునని నేఁబట్టుదలబూనితి. దీనిఁదగప్పింపనెవరితరముగాదు. ఎటులయినను వానినామిత్రునిగఁజేకొని నాతండ్రియుదంతంబు నరయవలెను. ఆధీరునిఁ జూచినప్పుడే నాబడలిక పటాపంచలైపోయెను. అదిగోదూరమ్మున వారిరువురు మెకమును దరముచున్నవారు. పిదపనేవారిఁ బోవుదురో చూచెద. నాపాలిదైవము నాకు సాక్షాత్కరించినట్టు మనముప్పొంగెడు.

(యదురాయ కృష్ణుల ప్రవేశము.)

యదు:— తమ్ముడా! ఇపుడు నీవించుకనిలిచి బడలికతీర్చికొనుము. పట్టుదలఁ బట్టినపనిఁ బూనిసేయునపుడు దేహశ్రమకు నోడుట పురుషధర్మంబుగాదు.

కృష్ణ:— అన్నా. నిజమాడితివి. నీవునించుక విశ్రమించికొనుము.

[జగదీశ్వర రాయుడు వచ్చును.]

యదు:— అయ్యా! నీవెవడవు? ముఖభావంబు చూడ రాచకొమారుని రీతినగపడుచున్నాడవు. ఈయడవిఁ జేరితివేల?

జగదీ:— అయ్యా! మీరెవరు? విదేశరాజకుమారులుగ నగపడెదరు?

యదు:— అయ్యా! మాది ద్వారక. క్షత్రియులలో యాదవులము. పుణ్యక్షేత్ర యాత్రలకై మావారలీదేశంబునకు వచ్చినవారు ఈసమీపమునందు వనంబున వసతిఁజేసికొని యున్నవారు. మేమిరువురము సోదరులు. మృగయావినోదంబునఁ దవిలియిటఁ జేరితిమి. అయ్యా నీవృత్తాంతమేమి?

జగదీ:— మహానుభావులారా! అది విన దుఃఖకరమైనది. దానిని మీకెటు విసుతు.

యదు:— అయ్యా! ఎంతటిచింతాకలితో దంతంబైనను నీవది మాకుఁ దెలుపుదువని వేఁడెదము. పురుషప్రయత్నమున నదికానున్నచో సర్వవిధముల దానినొనరింప సాహసించెదము. సందియము వలదు వైళంబె తెలుపుము.

జగదీశ్వరరాయ:— అనుబంధము 26.

అయ్యా! పావనాగుదేశంబు నేలుచుండిన పాళయపాళాబల్లాలికుల మణియగు చాయరాజేంద్రుని పాలనకొమారుఁడను నాపేరు జగదీశ్వరరాజు. నాతండ్రి యిప్పటికి నలుబదెనిమిది దినంబులక్రిందట సన్నద్ధుఁడై యిలువెడలి పయనిగెడెను. భటులను దేశదేశంబులకుఁ బంపినను నాతండ్రిజాడఁ దెలియదాయె. నే నిప్పుడిరువదియైదు దినంబులుగ ఘోరాటవులెల్లఁ దిరిగితిని. నాతండ్రి కానరాఁడాయెను. నాతల్లివ్యసనంబు తెలుపనలవికాదు. నాయనుంగు చెల్లెలిదుఃఖం బపరిమితంబు. ఏమిసేయుదు. ఎటు నే నాపురిఁ జేరుదు?

యదు:— (ఇంచుక యాలోచన నభినయించి) రాకుమారా! నీతండ్రికెవరయిన ద్వేషులున్నవారా?

జగదీ:— (ముక్కుపై వేలిడికొని యచ్చెరువందుచు) ప్రాణసఖా! నీవుకుశాగ్ర బుద్ధివనుటకు సందియము లేదు. "ప్రాణసఖా" యనినిన్నుఁ బిలిచితినని కోపగింపకు. నాలుకజారివచ్చెను.

యదు:— (నవ్వి) సజ్జనులతో నొకపలుకు పలికిన మాత్రాన నే సఖులగుదురు. కావున మన మిరువురము ప్రాణసఖులనుటకు సందియంబు లేదు. కానిమ్ము. నీతండ్రిద్వేషులెట్టివారో తెలుపుము.

జగదీ:— ప్రాణమిత్రమా! సమీపముననే కోరగల్లు పాళెగారు మారనాయకుఁడను బోయవాఁడు నాతండ్రికి హితశత్రువుఁగ నుండెను. ఆగ్రామమునుండి యొకవైద్యుఁడువచ్చి నాతండ్రికి మందిచ్చెను. అదిమొదలు నాతండ్రి యున్మత్తుఁడయి యిలువెడలి తిరుగసాగెను. కతిపయదినంబులపిదప నా కిరాతకునిచెల్లెలు మాగృహంబుఁజేరి యూడిగపుపనుల మము నాదరించి హితంబుపచరించురీతి నటించి నాయనుంగుచెల్లెలిని తనయన్న మారనాయకున కిమ్మని యుపదేశించెను. నాతల్లి కోపమున నామెను ధిక్కరింప నా చెడుచేడియ కడుకినిసి తనన్నకడకేగి నాతల్లి యొడంబడదని మారాజ్యమపహరించి బలవంతమ్మున నాచెల్లెలను తనయన్న వివాహమగునని బెదరించెను. నాచెల్లెలతి సౌందర్యవతికావున యా బోయచేడియయు నమూనానచటి యొకనెలలో దనతండ్రి రాఁడాయెనేని వివాహమగునని కోడంబడిన సమా

చారంబు దెలిపెదనని నుడివెనట. దానినియ్యకొని బోయెత పోయెను. నే నివ్వార్త విని కోపగిల్లి చేయునది లేక నా తండ్రిని వెదుకవచ్చితిని. నా దుఃఖసమాచారంబిట్టిది. వీమి సేయుదు.

యదు:— (దీర్ఘాలోచన నభినయించి తమ్మునింజూచి) కృష్ణా; ఈ రాజకొమారుని దుఃఖవార్త వింటిమి కదా; ఆ పిచ్చివానిగతి యేమయి యుండును?

కృష్ణ.— అన్నా! ఆ ద్రోహి మారనాయకుఁ డాతడుణ్కై రాజును బట్టించియుండునని నాకుఁ దోఁచెను.

యదు:— తమ్ముడా! నాకు నదియే తోఁచినది. ఆ పిచ్చిరాజు దొరికియుండునా?

జగదీశ్వ:— ప్రాణసఖా! ఇప్పటికి నై నుదినంబులక్రిందట నీ ప్రాంత్యముకు నొకపిచ్చి వాడు సంచరించు చుండెననియును వానిఁ వెంబడించి యిరువురు వెదకుచుండిరనియు నిచటి పసులకాపరు లాడిరి. కావున నేనీ ప్రాంత్యంబునఁ దిరుగుచున్న వాఁడను.

యదు:— ప్రాణమిత్రమా! వెన్నంటినవారు పిచ్చివానిఁబట్టి గుండును వానిని మారనాయకునిప్రోలికిఁ బిలిచికొని పోయియుందురు. నీవు వెఱవకు. మా యంటమ్ము. మా విడిదికి బోయి భుజించి యా క్రూరుని బాధలనుండి నీ తండ్రిని విడిపించుయత్నంబుఁ జేసెదను. సేనాబలంబు లేకున్నను తంత్రబలంబు పోవునా?

చ. వెఱకువమయ్య మావెనవు నీసకపోవునే? ధర్మబుద్ధి నే
మఱక యొనర్చు కార్యములు మంచిఫలమ్ములనిచ్చుఁ గావునన్
దొఱఁగక నీకు సాయపడి దుఃఖనివారకతంత్ర మూని యా
మొఱకుని మోసగించుతు మిఁక మోదముననందుమ ప్రాణమిత్రమా.

ప్రాణసఖా! నీవింక దుఃఖింపకు. మేమా క్రూరుని మోసగించి చంపవలెను. నీ తండ్రిని రక్షింపవలెను. ఆ పనికి నీ దినంబున నే దీక్షవహింపవలెను. మనము పోవుదము రమ్ము.

జగదీశ్వ:— ప్రాణమిత్రమా! నేను చిన్న నన్నపమ్ము చేసికొనియెద. నే రాచకులంబునఁ బుట్టినను లింగ బలిజమతస్థుఁడను. కావున స్నానాహారవిషయంబులు నేను మఱుగుగఁ జేసికొనుట విధిగ నున్నది. దానికి మీరు సమ్మతింతురుకదా.

యదు:— ప్రాణమిత్రమా! నీ యిష్టానుసారంబు నడుపుము.

జగదీశ్వర:—

ఉ. ధన్యుఁడనైతిఁ బ్రాణసఖ తండ్రివిచారము దప్పలేదు నా
కన్యవిచారమిద్ది నిజ మాడితి నీముఖదర్శనంబునన్
మాన్యతఁ గంటినింక యనుమానము గానితి రాజవంశజా
గన్యను జేయనుండి యెటుగా చెదొ యన్వయ మెట్టు ద్రోచెదో.

యదు:— ప్రొద్దుపోవుచున్నది. పోవుదమురమ్ము.

(నిష్క్రమణము.)

పంచమరంగము.

అద్వైతబ్రహ్మశాస్త్రి - వితండవాది - అద్వైతగజకంఠీరవులు కామేశ్వరులు
యదురాయఁడు - కృష్ణుఁడు - జగదీశ్వరులు పిచ్చిచామరాజు - కోరగల్లుభటులు

గజకంఠీ:— శాస్త్రీ. అద్వైతమతసిద్ధాంతమునుఁబట్టి యేల కంఠము లెంచుకొనియెదవు? నీమతమొకమతమా: జీవేశ్వర పరమేశ్వరులొకటయిన మనమందరము దైవములగుదుముగదా: అటులయిన సృష్టిస్థితిలయకర్తృత్వము మాయందావహిల్లునుగదా: అటులగునా? లక్ష్మీపతిత్వము మనకుఁ దటస్థించునుగదా: అటుతటస్థపవనునా. ఇదిమూర్ఖవాదము. వదలుము.

బ్రహ్మ:— ఏమీ! నోరున్నదని నిక్కినిక్కిమాటలాడెదవు. ఓటికుండకు వాగుహెచ్చనినట్టు జ్ఞానహీనుఁడవు నీవఱచిన నే వెఱతునా? కాలిదోమ్మకు గిలిగింతలా? ఓరీమూర్ఖా; కుండలో వాయువాకాశంబులుండునా యుండవా? బాహ్యాకాశవాయువులు ఘటములోనుండ వానినినీవు భిన్నమని మోహమున దలంతువా? తలంపవా? వాయువును శక్తిబలంబున వేఱుజేయనగు ననితలంతువే మో? కానిమ్ము. అందుండాకాశము వేఱుపఱుప సాధ్యమగునా? భాండమును ఖండంబు జేసిన నందుండా కాశమేమగును. బాహ్యాకాశతత్వంబున లియ్యమగునుకదా: అటులనే శరీరమునందు వ్యాపించినజీవాత్మ శరీరము నశించినతోడనే పరమాత్మలోఁ గలయును.

గజకం:— అటులయిన సమస్తశరీరస్థజీవాత్మలు పరబ్రహ్మము చేరునుగదా? కర్మాచరణమేల?

బ్రహ్మ:— ఆలయశుద్ధికొఱకు కర్మయుక్తము. నివాసస్థానము శుద్ధిగనున్న నివాసితేజమునకే కళంకముండదు. నివాసికి శుచిత్వముగలిగి పరబ్రహ్మము నందైక్యమగు సంతతిశక్తి వచ్చును?

గజకం:— శాస్త్రీ! ఇవియన్నియు యుక్తివాదములు. నిజములు కావు.

బ్రహ్మ:— మూర్ఖా. నీకుఁ దెలియకున్న విషయము బద్ధమగునా? ఎలయఱచెదవు?

గజకం:— ఏమీ: అఱచెదనా? అటులైన నిన్నడిగెద. ఓరీ! మూఢా: తల్లినిపెండ్లియాడఁగని మతమునీ దొకమతమా? అద్వైతమంట ఆమాటకర్థము రెండు కావు ఒకటేయని కాదా? అటులయిననేనడిగెడి ప్రశ్నకెటు బదులిడుదువు? నీతల్లియు నీభార్యయు నొకటేనా? వేఱువేరా? వేర్వేఱంటివేని నీమతముచెడును. ఒకటేరూపని యంటివేని నీవు తల్లికిమగఁడవయ్యెదవు. దీనికేమి సమాధానము!

బ్రహ్మ: —ఓరీ చాండాలా! నీవునీచుఁడవు కావుననే నీచవాదమాడుచున్నావు. నేనట్టిప్రశ్నలు చేయరాదని వదలితి. వలయు నేని నేనొక ప్రశ్నయడిగెద. సమాధానము పలుకుము. నీతల్లికిమగడొకఁడా? పలువురా? ఒకడంటివేని నీమతముచెడును. పలువురంటివేని నీతల్లిపాతివ్రత్యమునకు భంగమగును. దీనికేమి బదులిడుదువు?

గజకం: —దానికిబదులిదిగోయే " యని(తన్నఁ బోవును:)"

(వితండవాది యడ్డముపడి విడిపించును.)

వితండ.— అయ్యా! మీరుభయ లస్థిభారములేక కట్టడముకట్టను యత్నించుచున్నవారు? ప్రారంభ

మునఁ బరమాత్మ జీవాత్మయను తత్వములే మిథ్య. వానిస్థాపనకై చేయువాదము మిథ్యా వాదము. కావున నట్టివాదము నింద్యము.

కామే:— ఏమయ్యా! వితండవాదీ అటుపలుకకు. రూపములేని పరబ్రహ్మముండదు. రూపమున్న పరబ్రహ్మముండదా? మేము పూజించుశక్తి రూపముగల పరబ్రహ్మకాదా? లేదని యెటు కూసితివి? పంచ ‘మ’ కారములు సాధింతువేని నీకాశక్తియగపడును. అదినీకుఁ బ్రత్యక్ష ప్రమాణంబగు.

వితండ:— ప్రత్యక్ష ప్రమాణమయ్యేనేని నేదానిని సాధించెద. ఎద్దియు నమ్మకూడదను పట్టుదల నాకు లేదు. అయ్యా! మీపంచ ‘మ’ కారసాధనచే నాకుఁ బిచ్చిపట్టునేమోయని భయమయ్యెడి.

పిచ్చివా:—(గంతులువైచుచు వారిఁజేరి)

వృత్తము:—పట్టంగాఁబూనితే నన్నిటల్
గుట్టలల్ దిప్పెదల్ మిమ్మిటల్
కొట్టెదల్ దిట్టెదల్ బిమ్మటల్
జెట్టెదల్ జెట్టలల్ గూర్చెదల్.

(అనుచు నందఱిపైఁ బడఁబోవును) దిక్కుకొకరు పఱుగిడుచుండ భటులు వెనుకనుండి వచ్చి పిచ్చివానిఁబట్టి కట్టుదురు.

వృత్తము:—ముట్టితిరే నన్నిటుల్
గట్టితిరే రెట్టెనుల్
నెట్టనుడీ కొట్టకుడీ
పట్టెద మీపాదముల్.

(అనుచుఁబాదములపై బడఁ బోవఁ గొందఱుభటులీడ్చికొని పోవుదురు.)

వితండ:—(ఒకభటునిఁజూచి) ఓరీ! భటాగ్రేసరా! ఈ పిచ్చివాఁడెవఁడు. వీనిని మీరేలపట్టితిరి?

భటు:— అయ్యా! ఇతఁడు కోరేగల్లు పాళెగారు బంధువు. పిచ్చిపట్టి కొన్ని దినములుగఁ బోలువడి యడవులఁ దిరుగుచుఁ జేతికిఁ జిక్కకయుండెను. ఈదినమిచట దొరికెను. వెళ్లెదము.

(అనుచు భటులు పిచ్చివానిఁగూడి వెళ్లిపోదురు.)

వితండ:— చూచితివా! కామేశ్వరపంతులు. ఈ పిచ్చివాఁడు మీ మతమువాడేయని తలఁచెద.

కామే:— ఏమివితండవాదీ! అటుపలికెదవు జ్ఞానమున్నదా లేదా? హెచ్చరికతో మాటలాడుము. ఒకమంత్రములో నిన్ను దగ్ధముచేయఁగలను. ఏమని తెలిసికొంటివి. మామతమువారెల్ల కాలము బ్రహ్మానందమునంది సుఖముననుందురు. ప్రాపంచిక కష్టమెద్దియు వారికిఁ గానరాదు. దేహశ్రమ తెలియదు. తాముండునదే భూలోకవైకుంఠమని యెన్నుచుందురు.

వితండ:— దైవము లేదనువారము మేము. నీతిలేనివారు మీరు. క్షితిలో నీతిబాహ్యులతోమైత్రి పాముతోఁ జెలిమికాదా. అదువారుండినయింటిలో మిమునమ్మి విడవరాదని పెద్దలు పలుకరా?

కామే:— ఓరీ! చాండాలా! ఏ పెద్దలుచెప్పిరి. వారిని బ్రద్దలుచేసెద. నా యెదుటఁ బలికికొనిరమ్ము. ఆ తప్పుమాట కూసినందులకు నీతల నిపుడు బ్రద్దలుచేసెద. ఎవరడ్డువచ్చెదరో చూచెద.

(అనుచు వితండవాదినిఁ దన్నఁబోవును.)

(యదురాయఁడు, కృష్ణుఁడు, జగదీశ్వరరాయఁడు, ప్రవేశింతురు.)

యదు:— ఏమి కామేశ్వరపంతులూ! ఇటు గద్దించుచు చేయుచున్నావు? ఊరకకూర్చుండుము.

(కామేశ్వరపంతులు వితండవాది కూర్చుందురు.)

అబ్బన్న:--యదురాయా! క్రొత్తవాఁడితఁడెవఁడు? ఇతనిపేరేమి?

యదు:— అయ్యా! ఇతఁడు నాపాలి గ్రామము రాజపాలనకొమారుఁడు. తనపాలనతండ్రికిఁ బిచ్చియెత్తి యరణ్యములఁ దిరుగుచుండ నతనిని వెదకవచ్చినవాఁడు. ఇతనిపేరు జగదీశ్వరరాయఁడు.

కామే:— పురుషులందఱు జగదీశ్వరులు. స్త్రీలందఱు జగదంబలు. ఇదియ మా మతసిద్ధాంతము.

అబ్బన్న:--ఓరీ, జగదీశ్వర జగదంబలకు భేదమేమి? భేదములేదుకదా? ఉభయులొకటేను. ఇది నమ్ముడి. సందియములేదు.

(జగదీశ్వరుఁడు ఉలిక్కిపడి.)

జగదీశ్వ:--(స్వగ) ఏమీ! ఈ విప్రునకు నావార్త యెటుతెలిసియుండును? నేనెంతో రహస్యముని దాచితినే! ఏమిసేయుదు?

యదు:— ప్రాణమిత్రమా! ఏమి యాలోచన చేయుచున్నావు?

జగదీశ్వ:—ప్రాణసఖా! ఏమియుఁగాదు. స్త్రీ పురుషులొకటియని యీ విప్రోత్తముఁడాడెను. ప్రపంచంబున నట్టిదికలదాయని యచ్చెరువందితి.

యదు:— వీరు తమతమ మతౌన్నత్యము లపుడపుడు వెల్లడిచేయుచుందురు. క్రొత్తవారు వచ్చినపుడు తమపాండిత్యము మఱీ హెచ్చుగ బైటఁబెట్టికొనఁ జూతురు. ఆమాటలెందుకేల? కర్తవ్యం బాలోచింతము.

వితండ:— యదురాయా! ఆలోచించునంతటి పనియేమి తటస్థించినది?

యదు:— వితండవాదీ! ఆ రాజు పిచ్చివాఁడై యరణ్యంబులు తిరుగ నారంభించినవాఁడని వానికి హితశత్రువైన కోరగల్లు పాళెగారు, మారనాయకుఁడువిని యిదేసమయమని యా రాజకూతురు జగదంబను బెండ్లియాడఁగోరెనఁట. ఒప్పంబడరేని రాజ్యమపహరించి బలవంతముగ్గన నా మెలఁతను బెండ్లియాడెదనని భీతిఁ గలిగించినాడు.

వితండ:— దానికి వీరేమి బదులిడిరి?

యదు:— ఒకనెల గడువుపెట్టి ఆ నెలలో రాజు దొరకడేని వివాహంబున కొడంబడుదుమని తెలిపిరఁట. దానికై యీ ఘనుఁడు చింతించుచున్నవాఁడు. గడవులోపల మింతటిలో వెదకియు

చున్నది.

కామే:— ఈ సంధాన మెవరెవరితో జరిపిరి? ఈ జగదీశ్వరరాయని కోరగల్లులో నెవరైనఁ జూచిన వారున్నవారా?

జగదీశ్వ:— అయ్యా! ఆ బోయపాళెగారు చెల్లెలగు బళాంబ నాపాలసతల్లితో సంధానము జరిపిన దఁట. నన్నుఁజూచిన వారా గ్రామమున నెవరును లేరు.

కామే:— అటులైనఁ జక్కఁగనున్నది. రెండుగడియలకు మున్నొక పిచ్చివానినిఁ గోరకల్లుభటు లిచ్చటినుండి పట్టికొని వాయువేగ మనోవేగములఁబోయిరి. ఆ పిచ్చివాని ముఖముపై రాజవర్చస్సుండెను.

యదు:— ఏమీ! ఏమీ! కోరకల్లు భటులు పట్టుకొనిపోయిరా?

జగదీశ్వ:— ప్రాణమిత్రమా! ఆ పిచ్చివాఁడు నా తండ్రియనుటకు సందియంబు లేదు. దైవమా, ఏమి సేతుదు? తండ్రీ! ఆ క్రూరులు నిన్నేమి సేయుదురో కదా; నిన్నెంత దండింతురో కదా; నిన్ను ప్రాణంబున నుంతురో వధింతురో?

అనుబంధము 27.

యదు:— మిత్రమా! దుఃఖించినఁ బ్రయోజనమ్ములేదు. ఆ మారనాయకునకు రాజకుమారి నిత్తు మనియును రేపు మాపు దినములలో వివాహము చేయుచున్నఁ బిదప దినములు లేవనియును వివాహము విశేషడాంబికముగాక యుండవలెననియును రాజుభార్య సమాచారంబుఁ బంపిన దని బ్రాహ్మణులువారికిఁ దెలిపి వానిని హదినాడు గ్రామము జేర్పవలెను పిదప రాజు నెచ్చట నుంచిరోయని తెలిసి యతనిని బంధవిముక్తునిఁజేయ యత్నింపవలెను.

కామే:— ఇదికదా యుక్తి, ఇదికదా ప్రజ్ఞ.

వితండ:— యదురాయా నిప్రజ్ఞ కెదురా! (యదురాయని జూచి) అయ్యా నేనును వితండవాదిన్ని యీ బోయపాళెగారుసంజేరి సమస్తము నావేత్తును. కార్యము కట్టెక్కిందును.

కామే:— యదురాయా! నా నైపుణ్యమించుక కనిపెట్టుము. మీ కార్యము చేసెద. నా కార్యమును జక్కఁబెట్టికొనియెద. నా శక్తిప్రభావ మప్పుడు గదా మీరెఱుఁగుదురు?

యదు:— అయ్యా! మీరును వితండవాదిగారును మాతోటవచ్చి కార్యనిర్వాహకత్వమునకు సాహాయ్య పడుడు. ఆలస్యంబునకుఁ గాలంబు లేదు. మార్గమునఁ గార్యాలోచన లొనరింతము లెండు.

(వితండవాది, కామేశ్వరపంతులు, యదురాయు, కృష్ణ, జగదీశ్వరుఁడు, వెళ్లుదురు.)

(ఆ[illegible] [illegible] గజకంఠీరవులు లేచి.)

ఆబద్ద:— అయ్యా! లెండు. మనము సంధ్యావందనమ్మునకుఁ బోవుదము. ఇఁక మీతో నేను మరి వాదముజరుపను. వాగ్వాదముపోయి జుట్లపందెము క్రిందదిగును.

గజకంఠీ:— నేనును నీతోనిఁక వాదము బెట్టుకోను. పోవుదము రమ్ము.

(నిష్క్రమింతురు)

శ్రీ

మైసూరు రాజ్యము

తురీయాంకము - ప్రథమరంగము.

వితండవాది - కామేశ్వరపంతులు - మారనాయకుఁడు.

మారనా:— [పంతులనుఁజూచి] సామీ! నిన్నరాతిరి సత్తికొలువు చక్కఁగ జరిగినదియా? సుఖం బుగ నిదురపట్టెనా; దోమల కలవరము లేదుకదా?

కామే:— దొరగారు! తమ పోష్యవర్గంబులోఁ జేరినవారికిఁ గొఱంత పుట్టినదియుంబున్నదైన నుం దునా? తమచెల్లెలి నా కన్నియును నమర్చెను. ఏకొదవయును లేదు. మనవారుకూడఁ బను పిడుదలలో దమకన్ని సన్మానములు కలిగెనని సంతసించినారు.

వితండ:— దొరగారూ! నిజము. మేమెరిగినవారికి సకలసన్మానములు జరుగుచున్నవి. అందఱును సంతసించితిమి. పూర్వకాలమువారు బుద్ధిలేక మనుష్యులని యొప్పుకొని యొకమతమువారింట మఱియొకమతమువారు భుజింపరాదని నిర్ణయించినారు. కామేశ్వరపంతులవారి మతమున నే మెచ్చినదిని పచ్చగనుండుచోట మేయుదురు. రుచ్యమయి జలము ద్రాగుదురు. ఇంపైన చోట నిద్రింతురు. సుఖపురుషులువారు. అయ్యా మారనాయకుగారూ! మేమువచ్చి మూఁడు దినంబులాయెను. కామాంబిక రాణిగారు మనకై కాచియుందురు. మనమీదినముననే వెళ్లవలెను. ఆలస్యంబునకుఁ గాలంబు లేదు.

మారనా:— అలసతయేల? నేఁడే పయనమగుదము. [కామేశ్వరపంతులంజూచి] సామిగారూ! పయన మునకు మేలు లగనము నేఁడట. పెండ్లిపయనము కావున మంగళదినమున బోవలెనుగదా?

కామే:— మారనాయకా! నేఁడు శుక్రవారము. నాఁడు బూజదినము. ఎల్లి శనివారము ప్రయాణ మగుటకు రాదు. కావున నేను భానువారముదయముననే వెడలివచ్చెద. పెండ్లికొడుకవు నీవుగావున నీవీదినంబుననే వెళ్లుము. మన వితండవాదియును జగదీశ్వరుఁడును యదురాయఁ డును నీవెంటవత్తురు. మారనాయకా! ఈ పెండిలి యించుక విచిత్రమైనది గనుక నీవును విశేషజనులను వెంటనిడికొని పోవలదు. రాచనగరులోనే నీకు విడిది చేసియుంచినారు అచటనే బసచేయుము. జగదీశ్వర యదురాయలు నీకు మిత్రులుగనుందురు.

మారనా:— పంతులగారు! రాణిమెట్లు లావణ్యవతియిత్తురో యారీతినుండెద. ఆ యందగత్తె పొందుదొరకినఁ జాలు. ఆ వన్నెలాడి నా కలలో వచ్చుచున్నది.

చం. వెలఁదులమిన్న నెన్నగవు వెన్నెల మేలిన్ గ్రమ్మ యొన్నడా
యలరులవిల్తుపాలియను వాడవడిపోకటిఁ దొల్తు నరిచూడ జే

కులఁ బడునాకు నాకలికిఁగూడికఁ గల్గఁగఁ జేసితీరు మీ
వలుకు కుమారుఁ పల్కుఁడు నె? పానము మీయది నిక్కువంబుగన్.

సామిగారా! మీయానతికి వేఱుదలంపను. నేఁ బైనకు రొయ్యెద. (కామేశ్వరపంతులవారిం జూచి) పంతులవారూ! మీరు పలికిన చొప్పున నిచటనే యీ రెండుదినంబులుండి సేవలు సలిపి యచటికి రాఁదగును. తిమకువలయు దినుసులన్నియు సమర్చి మిముసేవింపుమండు లాగు నా చెల్లెలికిఁ జెప్పిపోయెద.

కామే:— మూరనాయకా! నీకే శ్రమయుపలను. నీ చెల్లెలికి దైవభక్తి చక్కఁగఁ గుదిరినది. అప్పుడే నాచే నుపదేశమందినది. పూజాద్రవ్యములు నే నడుగకనున్నే యమర్చి సిద్ధపడియున్నది. ఆమె లోకోపకార ప్రాణిగనున్నది. వసులెట్టి శ్రమపడినను దానిఁ జూచి యోర్చునది కాదు.

వితండ:— దొరగారూ! మునవంతులకుఁ దమయింట నైద్రియుఁ గొఱతఁబడదు. వారిమంత్రప్రభావ మట్టిది. వారిఁ జూచిన మాత్రములోనే జనులు వారు పెద్దలని పూజింతురు.

మూరనా:— నిజము. నాకును వారికొలువు ననుంటకు మనమున్నది. తెలిగాదు. పెండ్లికిఁ బోవలెను.

వితండ:— దొరగారూ! అటులయిన మీరీ దినముననే పయనమగుట నిజముగదా; నే నిదిదకి వెళ్లి మనవారి కీవృత్తాంతము దెలుపుదునా?

మూరనా:— సందియమేమి! తెలుపుము.

కామే:— వితండవాదీ! నేనును మీబసకువచ్చి మాటలాడి మరలెద.

వితండ:— మంచిది పోవుదము.

(నిష్క్రమింతురు.)

మూరనా:— నా తొలినోముపంట యిప్పుడుగదా నాకుఁ జేకూరెను

ఉ. అన్నులమిన్న మేనితళుకా బెళుకా కులుకౌర నెన్నఁగా
హొన్నుహొరంగదెంత, తిరమూనవికాఱు మెఱుఁగదెంత, మా
కన్నెను గూడుచున్ మరునుగంబునఁ గాంచుచు గౌరవించుచున్
మన్ననలందుచున్ మనుచు మానుగనే లెద రెండునేలలున్.

అద్భుతముగదా నాసుగము మిన్నందును. నాకుఁగల కొలదోసంబుతొలఁగు. రాచపట్టిఁ బెండ్లియాడెను. ఏ దొంతటి వీరమ్మగల దిట్టమోయని నన్నెల్లవారు కొనియాడెదరుగదా; ఆ కన్నెలాడి నన్నువలచినది. కానిచో యీ జగజంతెల్లి యొడంబడునా? ఈ పంతులవారునైతము నాకు సాయముచేసినారు. నేను నేఁ గొందఱివిమాత్రను పిలిచికొనిపోయెద. ఆ పిచ్చిరాజును నేను మరలవచ్చునంతవరకు గదిలోఁగాంచి యెవరికి వానియునికిఁ దెలియకుండ భటులఁ బెంచకుని నా చెల్లెలికిఁ దెలిపెద. అదివివ్వాణికావున నిన్నియుఁ జక్కఁబెట్టును.

(నిష్క్రమము.)

ద్వితీయరంగము.

వితండవాది. కామేశ్వరపంతులు - యదురాయుఁడు - కృష్ణుఁడు - జగదీశ్వరుఁడు.

వితండ:— (యదురాయనిఁ జూచి) యదురాయా! ఆ మూరనాయకుఁడీదినంబుననే పావనాదు

గ్రామమునకు వెళ్లుచున్నవాడు. వానివెంట నైదాఱుగురు భటులుమాత్రము వత్తురు. మనము వానివెంటనే వెళ్లవలెనుగదా?

యదు:— వెళ్లవలెను. వెళ్లక తీఱదు. ఆ పిచ్చిరాజెచ్చటనుండునది తెలియకున్నది. ఈ పట్టణనివాసుల నెవరిని విచారించినను వానియునికి తెలియకనున్నవారు. కారాగృహంబున వాఁడు కానరాడు. మనమీ మూరనాయకునివెంట వెళ్లితిమేని యీ రాజేమగునో? మనపూనినపని వ్యర్థముకాదు.

జగదీశ్వ:— ప్రాణమిత్రమా! నాతండ్రి యెందును గానరాడు.

సీ. ఘోరాటవులఁ జేరి దారి గానక పోరి
కానరైతిని నిన్నుఁ గన్నతండ్రి
గుహలను నేఁ దూటి యహరహములు దిరి
నినుఁ గానరైతినో జనక యెందు
గరువుగట్టులనెక్కి కలకునట్టులు ద్రొక్కి
కననైతిఁ దండ్రి నీయునికి నెచట
నగరులనగముల నడియాడి నలఁగితి
గానినిన్నెందునుఁ గానరైతి

గీ. ఏమిదోఁపదు జనక నీవెందుఁ జనితొ
క్రూరుఁడీ బోయ నినుఁ బట్టి కుతుకనెట్టి
యసులు వెస నార్చెనో గాని యుంటివేని
నగపడవె నీవు నాయనా యవనిలోన.

ప్రాణసఖా! నాకేమియుఁ దోఁపదు. నా తండ్రి కానరాడు. మనము తలఁచినరీతి నీ క్రూరునిఁ బరిమార్చితిమిపో నాతండ్రి వచ్చునా: నా తల్లిదుఃఖము మానునా: నా చెల్లెలి మానసంబునకుఁ జల్లఁదనంబు గలుగునా?

యదు:— మిత్రమా; నీవిటులడలఁగనగునే; పూనినకార్యంబు వీడనగునే.

చం. అడలఁ బ్రయోజనంబగునె? యాకట! యాకటికిన్ గటారికిన్
మెడనిడఁ జేసి బాహుజులమేటికొలంబును గాఁచి పిమ్మటన్
బుడమి సమస్తమున్ బుడకి భూవిభువార్తలెఱుంగఁ బోలదే?
బడుచుల బోల నోనె నగుబాటగు గాదె జగాన నెవ్వగన్.

ప్రాణసఖా! నీ తండ్రికై వగచు సమయంబిది కాదు. ఈకిరాతకునిఁ బరిమార్చి యాక్షత్రియతరుణిమానంబును గాచి రాజ్యంబీఘాతకునుండి రక్షించిన పిదప మిగతకార్యంబు చక్కఁబెట్టనగును. కాదేని బాహుజులకులంబునకుఁ గళంకంబు కలుగు. ఇది నిజము.

కామే:— అయ్యా; జగదీశ్వరా! నీవేల యీరీతిఁ బరితపించెదవు. నీతండ్రి ప్రాణంబున నున్నవాఁ డనుటకు సందియమ్ము లేదు. నామాటనమ్ముము. నాశక్తిప్రభావంబు నీ వెఱుఁగవు. వితండవాదియొకఁడూహించి యుండవచ్చును. మారనాయకుని యీపురినుండి వెడలించి నీ పురిఁజేర్చి మీ పన్నినయెత్తుగడ ఫలింపఁజేయుడి. నావద్దఁ గృష్ణరాయఁ డొకఁడుండ నిండు. క్రుచ్చిక్రుచ్చి నన్నెద్దియు నడుగకుడు. సాహసము క్షత్రియులసొమ్మని తలఁపకుఁడు. శక్తి కలవారందఱు సాహసులే; మీరా మారనాయకునిఁ బిలిచికొని యీ దినంబున నే వెళ్లుఁడు. జగదీశ్వరా! నీకలంచిన కార్యములెల్ల ఫలించినచో నీ చెల్లెలిని మాయదురాయున కిచ్చి పెండ్లిచేయవలెను సుమా. అప్పుడు మఱచెదవేమో.

యదు:— పంతులవారూ! ఫలమపేక్షించి కార్యముచేయుదునని తలంచితిరా? వివాహమనునది వధూవరుల మానసమునఁ బుట్టు మోహాతిరేకఫలంబుగాదా? తన సోదరి చిత్తవృత్తికి నితఁడు పూటకాపా? ఆ సుందరి మానసమెటులుండునో?

జగదీ:— యదురాయా! ప్రాణమిత్రమా; ఏమి. అటు పలికెదవు. నీ సౌందర్యాకారంబు పురుషులంగ నగవరుడు మముబోలువారు వలచి మోహించుచుండ నవయౌవనవయోముదితలు ముదితలు మోహింపరా: నిన్నుఁ జూచినకంట నన్యులఁ జూడఁ గలనైనఁ దలంతురా? ఇపుడేల యా మాటలు. ఈ కామేశ్వరపంతులవారి పలుకు లతివిచిత్రంబులుగ నున్నవి. వారిపైభారముంచి నేఁ బురిఁజేరెద. అయ్యో! నేనెటు పురిఁజేరుదు?

సీ. నాతల్లి నను గని నీతండ్రి యెచటని
యడిగిన నేనేమి యాడనేర్తు
గహనంబులో నేను గననైతి జనకుని
యని జననికి నెటు విన్నప నేర్తు
ఆదరంబునఁ జేరు సోదరి కేరీతి
నూఱటఁ గలిగించి యుండనేర్తు
ఘనుఁ బెంచి గారవించిన తండ్రిఁ గానక
మందిరమెటు చేరి మనఁగ నేర్తు
గీ. పంతులాడిన మాటలమంతనమ్ము
నెఱుఁగఁజాలను నెటులలుగ నేర్తు
సందియము గూడె మిత్రమా డెందమునను
ప్రాణమున నున్న వాఁడె భూపాలుఁడవని?

యదురా:— మిత్రమా! నీవిపుడీరీతి వ్యసనాయత్తచిత్తుఁడవైతివేని కార్యంబెల్ల చెడును. ఇట్టిపిఱికివి ముందు మనము తలంచిన సాహసమెటు చేయుదువు?

కామే:— జగదీశ్వరా! నామాటలు నమ్మి నీవు వెడలుము. కార్యంబు ఫలింపఁజేయుపని నాయది. వచనమ్ము గమ్ము. లెమ్ము. (కృష్ణునింజూచి) కృష్ణరాయా! నాదొక విన్నపమున్నది చేసెదనంటివేఁ తెలిపెద.

కృష్ణరా:— పంతులగారూ! కార్యంబుఁ గట్టెక్కింప నెంతటిపనినైనఁ జేయుదును. సందేహము వలదు. అది యేమి తెలుపుడు.

కామే:— ఏమియు కాదు. ఈ మారనాయకుఁ డీపురి వదలి యించుక దూరంబు చేరినతోడన నీవు సేవకుని వేషంబు దాల్చి పాతేగారు వీటిలో నా సేవానుసేవకుఁడై నామహిమఁ బొగడుచు నామంత్రప్రభావంబెల్లరకుఁ దెలియఁజేయుచు నన్ను దైవంబురీతిఁ జూచుచు గాఁచియుండవలయుఁ. కొంతదినంబులిటు చేసినఁ జాలును. కార్యంబు చక్కఁబెట్టికొనియెద. నీవచటికి వచ్చునపుడించుక నల్లమందు తెచ్చికొని సిద్ధముగనుంచికొనియుండుము.

కృష్ణు:— పంతులవారూ: తమయిష్టానుసారంబొనర్చెద.

వితండ.— ఈ పంతులవారి మార్గము లతివిచిత్రములు. మనము ప్రయాణమునకు సిద్ధులమగుదము.

పంతు.— యదురాయా! నేఁబోయివచ్చెద. హెచ్చరికచే సకలకార్యంబులు చక్కఁబెట్టుడి.

యదు:— మంచిది.

(నిష్క్రమణము)

తృతీయరంగము.

కామేశ్వరపంతులు - ఓబళాంబ - కిట్టిగ.

అనుబంధము 28.

కామే:— (స్వగతము) కానిమ్ము. ఆ శనైశ్చరుఁడు వెడలిపోయెను. తలఁచినంతపని నా మిత్రు లొనరింతురు. ఇఁక నేఁ బూనినపని సాధింపవలెను. ఆ కిరాతకుని చెల్లె లెల్లకాలంబు మారుని భల్లంబులఁ దల్లడిల్లుచు నహోరాత్రంబులు పురుషతల్లజులఁ దెచ్చికొని కామసుఖము గొల్లలాడుచుండును. నిన్నరాతిరి యున్నయున్నపుడే క్రొన్ననవిలుకాని కేళికిఁ మిన్నకవచ్చి క్రన్నన గూడెను. స్వేచ్ఛగనుండునపుడు నన్ను వీడునా? కంతునికొంతాలపాలయి యేకాంతమునసున్న నాసంగతిఁగోరి యిపుడే యా యింటివచ్చును. అపుడింత నేర్పుఁ జూపవలెను.

సీ. వెలయొప్పులాడులు కలుములుగలవానిఁ
గలయులాగెడి రీతి వెలదిలాగె
బౌజారిమదవతు లాజారులను జూచి
గోజాడుబలెనది జూడునన్ను
తిండిచేఁగండలు మెండయి యిఱుకో
దండునిరతికేళిఁ దవిలియుండు
జవ్వని నిదురకు నెవ్వానినైనను
మవ్వముగాఁ గోరిమమతఁగూడు
తే. గీ. కొమ్మ విటపాళికినిఁబట్టు కొమ్మ భళిర
యింతి జారులకును జేతిబంతి గదర

కలికి కాముకజనులను గలిసియగుర
పనిం జేబట్టి పనులు సాధింపందగుర.

దుర్మార్గవృత్తినైన మీకలికాలంబున జనులకుఁ గార్యసాధకోపాయంబుగఁ బరిణమించును. నిన్నరాతిరి యా సాని నను జేరి మారుకేళిసలిపినపుడు రాజవృత్తాంతం బడిగితినిగదా? ఉన్నవాఁడని తెలిపెనుగాని యెచటనుండునది తెలుపదాయెను. ఈనాఁడా చేడియను క్రీడలోఁగూడక శక్తిపూజ నైవంబిడి శరీరము మలచులాగున మత్తెక్కించి మదవతీనామంబు సార్థకంబుఁ జేసి మదినుండు రహస్యంబు వెలిపుచ్చెద. చూచెద నాసాహసంబు.

(అనుచు మౌనమూనుచు చింతనభినయించుచు మఱుఁగునఁ గూర్చుండును)

ఓబళాంబ ప్రవేశము.

ఓబళాంబ:— అనుబంధము ౨౯.

ఆ వలపులరేడు పంతులు నాయన్నయన్నవాఁడని తెలిపి తానై నాపైఁబడక క్రేగంటి చూపు తూపులచే నాహృదయమును వెదచ్చి చిఱునవ్వును బసమసుచే నన్నుఁ దనదానిఁగఁ జేసికొనెను. రాతిరి నేనై వానిపక్కఁజేరి చీకటితప్పు పనికి వేడినతఱి వెలుచెను. వెఱువ వలదని మైచఱచినతఱి నాకసుగంబులు నొల్లగ నందించెను ఆవలకానిని నే వదలఁ జాలను. నాయన్నచేతు వానికి నిఁకఁ గొన్ని దినంబులుండదు. మనమార వానిం జిలుకమూ మాటోడు బలుబంపుఁ బనికిఁ ద్రేరేచి చక్కెరలూరు కెమ్మోవిపానకమ్ముఁ గ్రోలి సంతసము సంజెద.

ఉ. వచ్చువులుంగురాతు, ననుఁజాయక, యెల్లెడ వెంవ మందునన్
నిచ్చలుచేరి కూళయయి నెయ్యముపీదుచు వాడితూపులన్
గ్రుచ్చుచునుండ నేనెటుల గుట్టున నుండుదు? కోడె కాండ్రనున్
మచ్చికమీరఁగూడి మదిమంటల నార్పక విందు సౌఖ్యకన్.

ఆ యంబగాడు పమంగట. ఆలు లేదఁట. ద్వారకనుండువాఁడఁట. క్రొత్తగ నిచటికివచ్చి భ్రమ్మరుచుండునఁట. సత్తినిఁ గొలుచువాఁడట. బాపనవాఁడయిన నన్ని వంగడముల వారితో నోగిరముఁబుచ్చుకొనువఁట. ఇట్టివాఁడు నాకు మగఁడయిన నాసుగంబునకు మేర యుండదుకదా. నా మగడగుటకు నొడంబడెనేని నాసానమైన వానికినిత్తును. నేడందులకు వేఁడెద.

(అనుచుఁ బోయి చింతనభినయించుచుఁ గూర్చున్న పంతులనుఁ జూచి యచ్చెరువందుచు సరసఁజేరి)

ఏమిది. వలవంతఁ గుందుచు నున్నవాఁడు. పల్కరించెద. నా వలపులసామీ! నీవేల మోమువంచికొని యిటుకూర్చుంటివి? నిన్నెవరేమనిరి? మౌనమూనితివేల? ఈ వీటికి నేనిపు డేలికసానినై యుండ నన్నేలుసామికి నీకు నేకొఱంతయు నేలగలుగును? నామేను నీయది. నాసిరి నీయది. నాసానము నీయది. నమ్ముము. నీవు నన్నెల్లతఱి నేలెదనని ప్రలినయొసఁగి

నచో నిన్ను నీ నేలనేలు సామినిఁజేసెద. సత్యమిది. నా డెందమంతయు నినుఁబొందినది. నను సరసఁదీసి కౌఁగిటఁగ్రుచ్చి నీ కెమ్మోవి చక్కెరపానకంబుఁగ్రోలనిచ్చి ముద్దులలాలించి గారవింపుము. (అనుచుఁ బైఁబడఁబోవును.)

కామే:— ఓబళా! నన్నంటకు. నా మానసము వ్యసనాయత్తమైనది. సంతోషానుభవంబునకు సమయంబుగాదు.

ఓబళా:— వలెంతకాఁడా! సంతసముతఱి వంతయేల?

పంతు:— ఓబళా! అబలవు నీకు నా కార్యంబుఁ దెలిపిన నేమిప్రయోజనము? నా కార్యంబు నీ శక్తికి మించినది?

ఓబళా:— నెఱజాణా! చేతకానివారిఁ దెలుపలని యెంచకు. అంతటి రొల్లిదంబుగ ననుఁజూడకు. వీరమ్మున నే నేరికి వెనుకఁద్రొక్కను. నీమదిఁదెలుపుము. పిదప నా బలిమిఁజూపి నినుమెప్పించెద.

పంతు:— మోహనాంగీ! అసాధ్యమైనకార్యము నీవెటు లొనరింతువు? ప్రజ్ఞలుపలికి యేల చేటు వయ్యెదవు?

ఓబళా:— వగకాఁడా! ఈ నెరవాది పలుకులేల? వట్టిపగ్గెలు పలుకుదానను గాను. ఇఁక నీ యెగుమాలు చాలు. నామన మరయఁ గోరితివి కాఁబోలు.

పంతులు:— ఓబళా! నీవు నాకుఁ జేయు పరిచర్యచే నే ముదమందితిని. రాత్రింబవళ్లు నన్ను నీ వాదరించునంత మఱియెవరాదరించిరి? నీపై నాకుఁగల మోహాతిరేకంబు తెలుపశక్యంబె? నీ నీటు నీ కులుకు నీ యందము నీ మాటలనేర్పు నీ నెరజాణతనము నీ శయ్యాచాతుర్యము మఱియెరికైనఁగలదా? నీయట్టి కలువలచెలువను వదలఁగలనా? నాకుఁగలిగిన చింత నీ విషయంబునఁగాదు. నా విషయంబున నే.

ఓబళ:— చెలికాఁడా! సందియమేల? నైనంతె దానిఁదెలుపరాదా?

పంతులు:— మోహనాంగీ! నే శక్తిపూజను జేయువాఁడను. రేపు దుర్గాష్టమి. పైగ శుక్రవారము. నాకది పెద్దదినము. అదియునుఁ గాక ద్వాదశవర్షదీక్ష రేపటితో సమాప్తమగును. ఆ పూజకు నెద్ది కొఱఁతకలిగినను నాకు నశుభంబగును.

ఓబళాం:— అందగాడా; పనికిరాని పనికిఁగాను వగలఁగుందుటతగునా? ఈ వీడు నీయది కాదా? సిరి లేదా? సంబారములు లేవా?

పంతులు:— మోహనపురాణీ; ధనకనక ధాన్యాది వస్తువులకుఁ గొఱఁతయని నేఁ బలికితినా?

ఓబళ:— చెలికాఁడా! మఱియేది నీకుఁ గావలయును.

పంతులు:— (ఆలోచించి) మోహనాంగీ; నే నేమని తెలుపుదును? నా చేయుశక్తికి రేపునడిరేయి నరబలియివ్వవలెను. అదియెటు సాధ్యమగు?

ఓబళ:— వలపులసామీ; అదియెంతటిపని మనయింటఁ బలువురు గొలువుననున్న వారుకదా? వారిని దరించునపుడొకనినిఁ బట్టి బలియివ్వనగును.

పంతులు:— కులుకుమిటారీ; నీ పలుకు నాపైనతిశయమోహరసంబు జిలికెను. అయిననీవేమి చేయుదువు. నీకు సాధ్యమైనకార్యములన్నియు నీప్రియునికై నీవొనరింపనమకట్టితివి. సాధ్యముకానివని నీవెటు చేయఁగలవు?

ఓబళా:—ననవిలుకాఁడా; మానసిబలికదా నీవు కోరితివి? మఱియేమి? కొలువు గొలుచుమానసి వనికి రాఁడా?

పంతులు:—వలపులరెయొయ్యారీ; అట్టినరుఁడు వనికిరాఁడు. సార్వభౌమలక్షణంబులు గలపురుష రత్నము బలియిచ్చినచో శక్తిసాక్షాత్కరించి కోరినవరంబులొసఁగును. అదికదా నా చింత.

ఓబళా:— [ముక్కుపై వ్రేలిడియాలోచించి] పచ్చవిలుకాఁడా; మనయింటనొకపిచ్చిరాజున్నాడు. వాని నాయన్న యెవరికిఁదెలియనటుల యింటిలో పలిసేలమాళిగలోఁ గట్టివేసి పెట్టియున్నవాఁడు. తానువచ్చినపిదప వానినిఁ జంపఁదలఁచినాఁడు. ఆపిచ్చిరాజావనికివచ్చునా?

పంతులు:—ప్రేయసీ; ఆరాజా పుట్టు పిచ్చియా? పెట్టుపిచ్చియా?

ఓబళా:— చెఱుకువిలుకాఁడా; పెట్టుపిచ్చి నాయన్నవాగాడంబరాచార్యుఁడను వెజ్జునిఁ బ్రేరేచిమందిప్పించి పిచ్చిపట్టించి వాఁడడవులు దిఱుగునపుడు వానివెన్నంటి చెఱఁబట్టినాఁడు.

పంతులు.—మనోహారిణీ. ప్రాణప్రియా. నీయుపకారంబు నే నెటుమఱతు. నీ పలికినరాజు నాపనికి వచ్చును. ఱేపురాత్రి నీవభ్యంగనస్నానము చేసికొని నాభార్యగఁ బ్రక్కనఁ గూర్చుండి శక్తినిఁ బూజింపవలెను. మనకాశక్తికోరినవరంబు లొసఁగును. అర్ధరాత్రి సమయంబున నొకకంచెద్దులబండి సిద్ధముగనుండనిమ్ము. ఆరాజును శ్మశానమునకుఁ దీసికొనిపోవలయును. నేనచ్చటినుండి మరలివచ్చిమంగళస్నానంబు సేయునంతకు నీవొకగదిలోదాచికొని యెవరికిఁ గానరాకయుండుము. ఎవరు పిలిచినను మాటలాడకుము. "శక్తీ! నన్ను నీలోనుంచుకొని రక్షింపుము" నిధ్యానించుచుండుము. పిదపఁగలుగుసుఖంబు నీవు గందువు.

ఓబళా:— వగలమగఁడా! నీతగులమునాకు బలమాయెను. నిన్నుఁజూడకనిలువఁజాలను. ఱేపుగదా యీ పూజ నేఁడెల్లనైద తెగక మరునుగంబుల నోలలాడుదము రమ్ము తడవేల?

అనుబంధము 30.

పంతులు:—పడఁతీ! నా సేవకుఁడు రాకతడసినాఁడు. ఏలని రమ్మని తెలిపియుంటిని. ఇప్పటికాలపు సేవకులకు సమయము కార్యము కానరాదు.

ఓబళా:—చెలుముల ఱేఁడా. నేఁ బోయపిలిచివత్తునా?

పంతులు:—వాలీ! నీకేల యాశ్రమ. వలదు. రమ్ము సరసఁ గూర్చుండుము.

(ఓబళాంబ కూర్చుండును.)

కిట్టిగాఁడు ప్రవేశించును.

పంతులు:—ఓరీ! కిట్టిగా! నేనెపుడు రమ్మని యానతిచ్చియుంటిని. యెప్పుడువచ్చితివి?

కిట్టిగాఁడు:—మహాప్రభూ; నేనపుడేవచ్చితిని. ఈనగరులో నొకయువతి నామార్గంబున కడ్డమునిలిచి నన్నే మోహప్రశ్నలడగి నన్నే మో చేయ యత్నించెను. తనగదిలోనికిరమ్మనెను. నేను తమపేరు చెప్పిభీతిఁ గెడపివచ్చితిని?

పంతులు:—ఓబళా! ఇదియేమి? పురుషునిఁజూచి స్త్రీ యారీతియడ్డగింపవచ్చునా? అదియెవరో దానినిఁగనిపెట్టి బుద్ధిగాదనిదండింపుము.

ఓబళా:—జాలికాఁడా. చెలువునిఁజూచిన చెలికించుకమదినెనరు కలుగును. అదియేమితప్పు? ఈ బంటు రూపరిగావున యాచెలికోరియుండును. వీఁడెంతటికట్టడికటికరియో దానినిగేరివచ్చినవాఁడు.

పంతులు:—వాలీ. ఈ బంటులంటకాదు. వాల్గంటులదంటతనంబు వానికినంటరాదు. (కిట్టిగానిఁజూచి) కిట్టిగా! నీయింట భద్రముగనుండుము పొమ్ము.

[కిట్టిగాడు వెళ్లును.]

వాహానాంగీ. మనము పడకటింటికిఁ బోవుదము రమ్ము.

ఓబళా:—మంచిది.

(నిష్క్రమణము.)

తృతీయరంగము.

కామేశ్వరపంతులు - కిట్టిగాడు - ఓబళాంబ - ఛామరాజు.

కామే:—కృష్ణరాయా; మనకార్యంబు సఫలంబగును ఆపిచ్చివానిని నిప్పుడే తెచ్చెద. నల్లమందు తెమ్మని చెప్పియుంటినే తెచ్చితివే?

కిట్టిగాడు:--పంతులు. ఇదిగో తెచ్చినాను. పుచ్చుకొనుము. [అనుచునల్లమందిచ్చును]

పంతులు:—[దానినిబుచ్చికొని] అబ్బా. ఎంత పెద్దగుళిగ తెచ్చినావు. మంచిదాయెను. మోక్షద్రవ్యము నుభుజించి జ్ఞానరసము పానీయముగఁగొని యాసిద్ధమాత్ర సేవించిచో శాశ్వతానందంబు గలుగును. దురదృష్టవంతులకు మూఁడుదినంబులైనను నట్టియానందబు సమకూఱును.

కిట్టిగాడు:--పంతులు. నీవుపలికినవస్తువులేవి? వానినెవ్వరికేనిమిత్తమివ్వఁగోరితివి?

పంతులు:--కృష్ణరాయా: వినఁగోరితేనిఁ జెలిపెదవినుము:

శా. మోక్షద్రవ్యము మాంసమౌను గద సమ్మోదంబు సిద్ధించు, నా
పేక్షన్ జెల్ల భుజించువారికెపుడున్; బీయ్యూషమై, సేవ్యమై,
యీ తోఁడోణికిన్ జను, జ్ఞానదాయకరసంబే వేళమద్యంబహో
యత్యుగ్రంబగుముక్తినిచ్చునహిఫేనంబిద్ది సేవించినన్.

ఈద్రవ్యసహాయసంపదచే నేనామత్తకాశినిని మల్లిలఁ జేయుదును. పిదపఁ వాకాకాసీని నొకగూఢమైనగదిలోఁద్రోసి పిచ్చివాని నోరు కట్టి పట్టికొనివత్తును, బండిపైవేసికొని వైళంబె మనము మదనారు గ్రామంబు చేరవలెను. ప్రయాణంబునకు సిద్ధుఁడవైయుండుము.

కిట్టిగాడు:—పంతులా; గదిలోఁబడినయాచేడియయడలుచు నఱచిన మనపని చెడునుగదా?

పంతులు:—కృష్ణరాయా: ఆ యింతిమత్తెక్కి మైమఱచిపడియుండును. అఱవదు. ఒకవేళ కొంతకాలముపైనస్మృతివచ్చినను శబ్దము చేయనటుల నే బోధించినాను. సేవకులు నైతమిచట యేమిజరుగుచుండినను జూచి మూనముగనియుండునటుల యానతి చేయించినాను. కావున మనపని సులభముగజరుగును.

కిట్టిగాడు:—పంతులా! నీయాజ్ఞయసదృశము నీ యిష్టానుసారంబున నే నుందెద. త్వరలోరమ్ము.

(పంతులు వెళ్లిమత్తెక్కిన ఓబళాంబను దెచ్చి యొకగదిలో ద్రోసి చిలుకవేసి మరలలోనికిఁ బోయినోరు వస్త్రమునబిగించి పెడరెట్టగట్టఁబడినపిచ్చిరాజును దెచ్చి తానును కిట్టిగాడును వెళ్లిపోవుదురు.)

[నిష్క్రమణము.]

శ్రీ

మైసూరు రాజ్యము

పంచమాంకము - ప్రథమరంగము.

యదురాయఁడు - కామేశ్వరపంతులు.

యదు:— (కామేశ్వర పంతులఁజూచి) పంతులవారు: మీరు వచ్చినప్పటినుండియే కాంతంబున మిముఁజూచి కొంతసంభాషింప వలెననిచిత్త మిగులొత్తుచుండినను సందర్భము కుదురక యుండెను. దైవవశమున నట్టిసమయ మిప్పుడుతటస్థించెను. ఆపిచ్చిచామరాజును మీరెటుదెచ్చితిరి?

కామే:— యదురాయా: ఆవివరములునీకేల? కార్యమైనదియొకటి. నామతము నీతిబాహ్యమైనదని యానాఁడు నుడివితివికదా? అట్టినీతిలేనిమత మెంతటిపని చేయునుచూచుము. మారనాయకుని సోదరిని యాదరించి మారుకేళ్లిని లాలించియురులు కొలిపినానేవలో నిలిపిస్మరావేశతఁ బైకొనవచ్చినవేళఁ గాచి దానిని నిర్లక్ష్యముగఁజూచి శక్తిపూజామిషంబున రాజబలి నపేక్షించి పిచ్చిరాజును బలియిడ నొప్పించి, యామత్తకాశినిచే రాజుండుస్థలంబుఁదెలిసి దానిని మత్తుఁగొనఁజేసి గవిలోఁద్రోసి పిచ్చిరాజుతో నీపురిఁజేరి యా రాజుకు విడినపిచ్చిమందును వెలిగక్కించి మత్తుదించి రక్షించుచున్నాడను. ఇఁక రెండుదినములలో నారాజు మునుపటివలె నారోగ్యముగనుండును.

యదు:— అయ్యా! నీ మహదుపకారంబు నే నెంతని కొనియాడుదు. ఈ కలికాలంబునఁ గార్యసాధకమతంబు నీయది యనుటకు సందియంబు లేదు. నాయుదంతంబంతయు జగదీశ్వరరాయనికిఁ దెలియునా?

కామే:— అన్నియుఁదెలియును. ఈ దినంబునవచ్చి తండ్రితో మాటలాడెను. ఏమేమో రహస్యములు సైత మాడుచుండెను.

యదు:— పంతులూ! ఆ మారనాయకుఁడు వివాహమునకుఁ ద్వరపడుచున్నవాఁడు. వానిఁ దుదిముట్టింప వెరవెద్ది? వాని వెంటవచ్చిన భటపంచకము తప్పక వానిపంచ నిలిచియుండురు.

కామే:— యదురాయా! నేనిప్పుడు వారిబసనుండియే వచ్చితిని. వారికిఁ దప్పఁద్రావినాను: మత్తెక్కి పడిపోతూ మత్తుకొంచము మద్యమిచ్చి యిచ్చటికిఁ బిలిచికొని వచ్చుచున్నాను. ఇచ్చట నే వానిపని ముగిరిచి భటులకుఁ బంచత్వము గొలిగింతము.

యదు:— అయ్యా! ఏమికారణంబు చెప్పి నీ వతని నిచటికిఁ బిలిచికొనివచ్చెదవు?

కామే:— నేటిరాత్రి వివాహము. నాయకసాని యాటపాటలు జరుగును రమ్మని పిలిచికొనివచ్చెద.

యదు:— అయ్యా! నాయకసానిరొవరు కావలెను?

పంతులు:— మనఘారిలో నాట్యము అభినయము చక్కఁగ వచ్చినవారు స్త్రీ వేషముదాల్చి యాడవలెను. వారికి శస్త్రనాట్యముసైతము వచ్చియుండవలెను. నాకువచ్చును. నేనాపనిప్పాని నచో మరియొకరిపనికిఁజాలదు. మనకృష్ణరాయలవారికి భరతశాస్త్రము వచ్చునుగదా; వారీపనిఁ జేయఁజాలరా?

యదు:— పంతులూ! ఆరీతి నే నెటులయిన నేర్పాటుచేసెద. నీవు మూఁడుగడియలలో వానినిటకుఁ దోడితెమ్ము.

పంతులు:— మంచిది. నేఁబోయివచ్చెద.

(నిష్క్రమము.)

ద్వితీయరంగము.

మారనాయకుఁడు యదురాయఁడు - కామేశ్వరపంతులు - వితండవాది

బోగముసుబ్బాసాని.

సుబ్బాసాని యాడుచుండును.

మారనా:— (మత్తెక్కి) ఏ, సానీ! మంచిపద్యము పాడిఁజెప్పి చేతులుతిప్పుము చూతము.

సుబ్బా:— (నవ్వుచు నలుదిక్కులఁజూచి) మంచిదిసామీ. అటులనే చేసెద.

ఉ. నాయమె మారనాయక యనంగశరావళి నొచ్చి పాశముల్
బాయఁగ! తాల్మివీడఁగ సహాయము చేసుటదే? యెఱుంగవే?
కాయజు: డీయిలన్ యువనికాయముకాయముఁగూలఁజేల్పువా
లాయముగాను, బాకులఁజలంబున నివ్విధిఁబట్టిచూడుమా.

(అనుచు నభినయించుచు బాకునుదీసి మారనాయకునిపొడచును. మారనాయకుఁడు హా! హా! యని కేకవేయ)

కామేశ్వ:— (వానినిఁ బిగఁబట్టి) మారనాయకుగారు. భయపడకుడి. కేవలుడి. మారుఁడీరీతిఁ దన కటారులఁ గ్రుచ్చునని యభినయించెను. ప్రత్యక్షాభినయమిది.

సుబ్బా:— "బాకులఁ జలంబున నివ్విధిఁబట్టి చూడుమా" (అనుచు మరలఁ బొడుచును. మారనాయకుఁడు క్రిందఁబడి ప్రాణంబుల్ల పదలును.)

కామేశ్వ:— సుబ్బాసానీ! నీ యాటపాటలుచాలును. నవ్వులాటలచే నితనిప్రాణంబులు దీసితివి. ఇఁక నీయిల్లుచేరుము: యదురాయా ఈ శవమును రహస్యముగా నిచటనుంచను ద్రోయం పుము. నేనున్ను వితండవాదిన్ని పోయి భటపంచకమును దుదిముట్టింతుము.

వితండ:— అటుచేయక తీరదు. చేయవలెను.

యదు:— (జగదీశ్వరునిఁజూచి) ప్రాణమిత్రమా! నీభటులను బిలిపించి యీ క్రూరుని కళేబర మెచ్చ

శ్రీ

టనయినఁ ద్రోయింపుము. వీరపఁ నీ సేనను గూర్పుము. ఆకస్మికముగ మనమెల్లరము నోరుగల్లు సాధించి యా బోయసేనను ఆక్రాంతవలెను. ఇప్పటికార్త వారికిఁ దెలిసె నేని వారు యుద్ధమునకు సిద్ధపడియెదరు.

జగదీశ్వ:— హృదయమిత్రమా! నీమాట జవదాటను. నాకంద్రదిక్కి వార్తఁ దెలిపి సేనను గూర్చికొనివచ్చెద.

(నిష్క్రమింతురు.)

తృ తీ య రం గ ము.

ఉ ద్యా న వ న ము.

యదురాయఁడు - జగదంబ.

అ ను బం ధ ము 31.

యదు:— (స్వగతము) ఏమీ! ఓరుగల్లు సామ్రాజ్యమును సాధించి వచ్చినతఱినుండి నా ప్రాణమిత్రము నా కంటఁబడకయున్నవాఁడు. ఆవాఁడా యరణ్యంబున నన్ను దర్శించినప్పటినుండి యొక గడియయైన నా వియోగంబు సహింపనివాఁ డింబలెనుండిన మిత్రుఁడే కారణంబును లేక యదృశ్యుండయ్యెను. ఎంత వెదకినను దొరకఁడు. ఎవ్వరినడిగినను ఆ రాజునకు జగదంబయను పుత్రికయున్నదిగాని జగదీశ్వరరాయఁడను కొమరుఁడని యేకవాక్యతగఁ బలుకుచున్నవారు. అట్టి పేరువాఁడు తమపురియందే లేడని తెలుపుచున్నవారు. ఈ చిత్రమేమయియుండును? రాచనగరులో నెవరు లేనపు డొకయువతి నా కంటికెదురుపడెను. ఆ యువతి యెవరుండును?

సీ. వెలిదమ్మియలరుల చెలువంపుగలుముల
వెలిదమ్మికనుగవఁ గలదివెలఁది
పరిపక్వబింబ ప్రవాళపల్లవకాంతి
గేరువాతెఱ తీరునారియాఱ
ముంగురులయ్యారె రంగారుభృంగమ్ము
లం గేరుశృంగార లలితకాంతి
సొంపులనింపు ప్రాయంపుఁ బ్రాభవమ్మెల్ల
గుబ్బలనుబ్బులఁ గూర్చునెలఁత

ఆ. వె. సోముగోష్ఠుదన్ను మోమునుమ్చటగల
యన్నుమిన్నఁ గన్నులారఁగన్న
వన్నెకాడెవండు క్రొన్ననవిలుకాని
యంపగమికిసైఁచి యవనినిలుచు.

ఆ జిగిబిగి వగలమగువ జగదీశ్వరుని సోదరియౌనుగదా? ఆ పరిపూర్ణ పూర్ణిమాచంద్రవదన

చంద్రదికాసహాసంబు నా వివేకతఁ గూల్చెను. ఆ నవపల్లవదళరదచ్ఛదన కలికిలావణ్యరసంబు నాతనువతనుతాపంబునఁ జేర్చి నా కతనుదాహంబు గలిగించెను. ఆ మత్తమదచకోరలోచన కటాక్షవీక్షణక్షురికల్ శరునియత్నుఁడై నా హృదయంబు భేదించి, కలఁచెను. ఆ పృథువిదంబనితంబబింబభారాలసయానా, నగరాజ ఘనరాగమనంబు నా సనంబనైన పద్మాముఖు డెకలించిగొనుచెను. ఆ చెలువవియోగంబు నాకనలసంయోగంబై నిలిచినచోట నిలువనీక బాధించెను. ఆ కాకరి యా చలువలనౌలవులు గోరివచ్చితిని. వచ్చినదేమి? ఆ వచ్చినిలుకాని ముచ్చటపడ్డ హెచ్చి యిచ్చకొచ్చటను చిచ్చునఁ ద్రొచ్చినట్లయినది.

అ ను బం ధ ము 32.

అయ్యో! ఆ నవలామిన్నవాన్ను జేగి మేను ఆ పూవిన్నదున్నదుకొను ఆమోము పేరుగుగున్న తెన్ననగుగడలు ఆ వన్నెగత్తె చెన్నుచెలువారుతో వలు ఆకన్నెవెదడమున్ను తెలిగన్నులు ఇదియదియనలేల. ఆ సర్వాంగముల మిక్కుటపుఁ దలంపులు నాచిత్తమెల్లవ్యాపించి యొద్దికాంచిన సమ్మద్దియరూపంబని భ్రాంతికలుగుచున్నది. అందఱిలోనుండి యూరీతి, యా, కలికి శశవశపడినచో వారందఱు నను జూచి కలకలమని నవ్వుదురు. అరాళంబైన విరాళంపు దుర్దశ యొట్టిదనునది వారికేమి తెలియును? నేఁటు నిలువఁ జాలను. ఈ యారముఁ జూరి యందున్న యలరుల తలిమంబున నామేనుపై విపరెద. నాపాలి దైవము నన్నుంచిన నుంపనిమ్ము కాదేని చంపనిమ్ము.

(అనుచు నీరమునఁ బరుండియుండును.)

(జగదంబ ప్రవేశము.)

జగదంబ:— అ ను బం ధ ము 33.

హా హా నే నెంత కృతఘ్నురాలను. ఈ గడియలోఁ జేసినమేలా గడియలో నే మఱచితిని. అయ్యో! ఆ సుందరాంగుఁడు నేఁగనఁబడమి నన్నెంతనిందించెనోగదా!

సీ. కన్ననాయన్ననుగానక కానలో
తాతెడిననుఁ జూచి యూఱడించె
జనకునివార్తలు వినివినమాత్రాన
ఘనసాహసముజూపి మనిచెనతఁడు
బలవంతమునననున్న భార్యగాఁ గోరిన
కులహీనుబోయను గూల్చెనతఁడు
రాజ్యాభివృద్ధియు రాణింపమెనరించె
కులముద్ధరించెను సులలితముగ

తే. గీ. కంజభయనావకోర రాకాసుధాంశుఁ
డంగశృంగార నిరసితానంగుఁడకట

నేను జేసిన మోసంబు నిజము దెలియ
కేమిదలంచెనో నేయుదు నేమియిచట,

(ఆలోచన నభినయించి) నేనాఘనుని సరసనుంజని యతరాధినినేనని యున్నవార్తవిన్న వించినచో నన్నతఁడు మన్నించును నిజము. అయిన నేనెటు లజ్జమాని యీపురుషశిఖామణియొద్దకుఁబోదును. పోనిపో ఆ ఘనుఁడు నన్ను చులకనఁజూచి నిరాకరించినచో నేనేమి సేయుదు?

చ. వనితలజన్మమీయిలను వ్యర్థము వ్యర్థము నిక్కువంబుగా
మనమునఁగోరినట్టి ఘనమాన్యునిఁగాంచుట తప్పువానితో
దనియఁగమాటలాడుటది తప్పుమనంబుగలంచు మోహముక్
వినుచుటతప్పు: పండితులవిద్యలు చానలయందుఁజెల్లుఁబో.

ఈ రీతి మానమర్యాదలకులోనై నా మానసాపహారు నెన్ని దినంబు లెడఁబాసియుండుదును. ఎన్ని దినంబు లటులుండఁదగును? రెండు రాత్రులు కటికజాగరంమాయెనుగదా? లజ్జచే నిటుల నేయుండినచో దీనికిఁ బరిమితి యెప్పుడుగలుగవలెను? కలంగకున్న నామనోభీష్టం బెపుడు తీరవలెను? ఆ సారసాంబక సమానమూర్తి నేసరి తనయిష్టానుసారంబు పోయినచో నేఁ బ్రదుకఁగలనా? వానినేఁ బరిణయంబగుటకు నా తలిదండ్రులనుమతించినారు. ఆ సుందరుఁడెందులకియ్యకొనునో కొనఁడో? తెలియరాదు. ఏమిచేయుదు? ఆ యందకాఁడీవనమందున్నవాఁడని నా చెలిపలికెనుగదా; ఇచట నగపడఁడు. ఎందుఁబోయెనో; ఆ సుందరాంగుని పొందు నే నెపుడుగందునో? ఈ వనమెల్ల సంచరించిచూచెద. (అనుచు వనసంచారము చేయుచుండును.)

కం. వనమెల్లసంచరించెద
వనరుహనాయక సమానవరునివలచెదఁగా
వనితేలమిన్ననునయ్యెద
వనజాక్షునికృపనుగాంచి వసుధమనియెదఁగా.

యదు:— ఏమీ! యెంతకష్టపడినను గంటికినిదురరాదు.

అనుబంధము 34.

ఆ డిండీరమందహాస వాసరనఁజేరి పలుకరించినటులగుచున్నది. లేచిచూచిన నగపడదు. ఇంతటిదైనభాగ్యియుండునా? ఈ చిలుకలపలుకులవిని నాకాభ్రాంతి కలిగియుండునా? కాదు. కాదు. పలుకరించెద.

చ. కలికిరోడాగితేల యలుకా? యలుకా? పలుకాకనొచ్చితిఁగా
దలిరులవిల్తుకాఁడీ యలదక్కులఁ జిక్కులఁ గ్రుక్కులఁగటా
మఱికలఁబెట్టనీకు ఫలమా? చలమా? బలమాటెబ్బాళిచే
వలచితినిన్నురావె మగువా; బిగువా తగువాఁడనీకునేఁ,

ఓ కలాపికలాపకుంతలా! ఈ కలాపమేల! ఈ చిలుకలయులుకు పలుకులు నేఁ వినఁజాలనో; నీ సంకుమదామోద దేహపరిమళంబు పరిఢవిల్లఁజేసి వీనిపోగుదార్పుము. ఓ రామామణీ! ఈ కోకిలలకు హల్లీసలాపాలాపంబులు నిలిపి నీ నాదంబు సార్థకంబొనర్పుము. ఓ మధుపాన మదమత్త మధుకర నికర వ్యాకీర్ణ చికురా; ఈ ద్విరేఫారావముల దెబ్బదునకు నే సహింపఁజాలను. నీ మధురబింబాధ వేణిఁజూపి వానినిఁ దిలువుము. ఓ అపూర్వాంకోమావళీ; ఈ మలయానిలము విలయానలమై నను బాధించుచున్నయది. నీ మెఱుగారు నూగారు రూపంబుజూపి యా చలువగాలి నాపై మలయనటుల చేయుము. మగువా! యీ బిగువేల. పగవాడను నేను గాను. నీ జగాఁజిగి మొగంబు నేఁ గనులారఁజూచెద.

[జగదంబ మఱుగునుండి వెలివచ్చును.]

యదు:— సీ. కాలువపొలంగులకాంతిని నిరసించు
కాంతయెవ్వతె పేరుకరుణఁ జెప్పుము.

జగదం:— కాసుతహదినారు రాజ్యమేలెడు శ్యామ
రాజకన్యను నేను రమణ వినుమ

యదు:— జవ్వనియివ్వనిఁ బువ్వులఁ జూడఁగ
రమ్యములైయుండు రమణీకసుమ

జగదం:— రాకుమార కయిటరాజిల్లు వరపుష్ప
మరయవచ్చితిఁ జిక్కెనటుఁగ వలయు.

యదు:— తే. గీ. తరుణినిన్నొకటడుగఁగఁదలఁతుగలదు
జగ:— పురుషవర యొరటేనానుంట పూజ్యమగునె?
యదు:— మానినీమణినీకనుమానమేల?
జగ:— అడుగుమా వేగనదియే మోయవనిపాలా?

యదు:— ఓలవలీ దళకపోలా? కొన్ని దినంబులకు మున్ను కాననంబున నొకయువరత్నముంగాంచితిని. అతఁడు పదినారు రాష్ట్రపురాజ పాలన కొమారుఁడని పలికెను. తనతండ్రి కిఁగలిగినయున్నాదావస్థవిషయము దెలిపి తనచెల్లెలగు జగదంబయను చెలువకుఁ గలుగఁబోవుకులహీనతను గుఱించి దుఃఖించెను. నేనతని నూఱడించి సాహసమొనరించి రాజును దెచ్చి యీ కుమారుఁడగు మారనాయకునిఁ జంపితి. పిదపవాడుఁ బ్రాణమైయుండిన మిత్రుఁడగపడఁడు. జగదీశ్వరుఁడను నామంబున నటించుచుండెను. అతఁడెల్లకాలంబులందు సోదరీ సౌందర్యాతిశయంబు నాకుఁ జెలుపుచుండెను. తదుక్త యథార్థకుఁ దేమయి యుండెదుసు. ఓ వికసిత శతపత్ర నేత్రా; నామీఁదను వార్తఁ జెలిపినన్ను సంతోషవారిధిఁ దేల్పుమా.

జగదం:— కాముకవర్యా! యేమీవిపరీతపుమాటలివి? యిట్టివిచిత్రములు పలుకుచున్నిట నిలువఁజాలెదవా? మంచిపేర్పరిచితివే! నాతండ్రికి జగదీశ్వరుఁడను పాలక పుత్రుఁడెవఁడును లేఁడు.

యదు:— ఓ ఆకర్ణాంతవిశాలలోచనా! ఈకన్నులనేఁజూచినదెల్ల మిథ్యయగునా! నేనా పురుషవరుని తో సంభాషించినది మిథ్యయగునా? అతనితోనే దిన్నికార్యంబులొనరించినది మిథ్యయగునా? నేను నీవునిచటనుండుట మిథ్యయగునా? ఆ మింటవెలయు జగచ్చక్షువంత మిథ్యయగునా?

అనుబంధము ౩౫.

జగదం:— పురుషాభరణా! నిజము. ఇన్నిగురుతులు సాదృశ్యముగనుండుటఁ బ్రపంచమంతయు మిథ్యలగునా? కావు; ఆపురుషుని ముఖసౌందర్యంబెట్టిదైనది గుర్తింపఁగలవా? ఆ చెలువుని పలుకుబడి నీకు లక్ష్యములోనున్నదియా?

యదు:— ఓ తప్తకాంచనసమదేహా! నాకవియెల్లకాలంబును కంటఁగట్టిన రీతిగనున్నవి. దానికిం దైనసందియంబు లేదు.

జగదం:— పురుషరత్నమా! అట్లైన వానికిన్ని యింతకమారుఁడు. నీమిత్రుఁడు నవుఁబోలియుండెనా? అతనిపలుకుల వరణి నాపలుకుల వరణిగనుండెనా?

యదు:— (ఎగాదిగ జగదంబనుఁజూచి యచ్చెరువంది యనుమానించి ముందరికివచ్చి) (స్వగ.) ఉండు నా? ఏమో! ముఖసౌందర్యము శరీరకాంతి పలుకుబడి యంతయు జగదీశ్వరునిఁబోలినవి. అతని వలెకయిది కాదు. అతనివస్త్రములుకావు. ఏమిసేయుదు? నీజయునిచో నటుకాదే ని యాసగరాట్పయోధరి నన్నుఁజూచి నవ్వును. ఏమిసేయఁబోవదు.

జగదం:— మోహనాంగా! ఏమీ! దీర్ఘాలోచనాధీనుఁడవై యేమోపలుకుచున్నావు. ఏమియిది.

యదు:— ఓ పరమాణుమధ్యమధ్యా! నీవేజగదీశ్వరుని రూపంబుదాల్చి పురుషవేషంబున నాకగపడితి వని నే నందియించెద.

అనుబంధము ౩౬

జగదం:— ప్రసన్నవదనా! నం కేతముల. నిజము. నేనేయాపురుషుని నిన్నికార్యములొనర్చి నీ యుపకృతులన్నివిధంబులనంది నిన్నీరితిఁగాఁతులు నుండు మోసగత్తెను. నన్నెట్లు మన్నించెదవో నీ భారము.

యదు:— కాంతరాజమరాళయానా! నేనిపుడుగదా ధన్యుఁడనైతిని. ఓ చంచరీకచికురా? నీసాహసంబు నకు మెచ్చితి. నన్నింతటి సంతోషజలధిఁ ముంచినందులకు నీకు నా కౌఁగిలి తప్ప యేమియివ్వఁ గలను? [అనుచు నాలింగనము సేసి కౌఁగిలింపుచు.]

జగదం:— (దూరంబునకుఁబోయి) ప్రాణేశ్వరా! నేనువారికన్యకుగానా? నామనమారనిన్నా నేను మోహించి వరించి నాప్రాణములెల్ల నీయందుంచిన దానవైనను బరిణయమానకమున్న నిన్ను నేనంటనగునా? వలదు. దూరమునుండి మాటలాడుము.

యదు:— (స్వగ.) చక్కఁగబుద్ధిచెప్పెను. కాముకులకు వివేకముగలుగునా? (ప్రకా.) జీవితేశ్వరీ. నీమానమర్యాదలకు నేమెచ్చితి. పరిణయమునకు నీతలిదండ్రులు లేమందురో కదా? వారొడంబ డకేని నాగతియేమి?

జగదం:— ప్రాణనాథా: నాతలిదండ్రుల సమ్మతినేనందితిని. మనవివాహంబునకు నంతరాయం బెద్దియును లేదు. నీకురాజ్యప్రాప్తి సైతముకలుగును.

యదు:— రమణీలలామా! నీకరగ్రహణమందే మకరిజరాజరాజ్యమునందు ఫలంబొకటియేగాక రాష్ట్రా ధీశత్వ సామ్రాజ్యమునందు ఫలంబు సైతముగంటినేని యీ ధరణిలో నాకంటె ధన్యుఁ డెవఁడు?

అనుబంధము ౩౭.

జగదం:— మోహనాంగా! నేనిటవచ్చి చాలాకాలంబాయెను మందిరంబునకుఁబోవలెను. ఈపుడు నా తండ్రి సింహాసనం బెక్కి కోరగల్లునుండి మనము బట్టితెచ్చిన వైద్యునివిషయము విచారణ జరుప యత్నించిన వారు నీవునచటికిరమ్ము.

యదు:— మోహనాంగీ. అటులొనరించెద. పోయిరమ్ము. నేను నా విడిదికిఁబోయెద.

(నిష్క్రమింతురు.)

తురీయరంగము.

చామరాజు - యదురాయఁడు - కృష్ణరాయఁడు - వితండవాది - కామేశ్వరపంతులు
వాగాడంబరాచార్యులు - వరదుఁడు - ఓబళాంబ జనులు - ద్వారపాలు - భటులు
న్యాయవాదులు - బ్రాహ్మణులు - కార్యదర్శి.

చామరా:— సభాసదులారా! రాజపుత్రులారా! రాజకుమారులారా! ఈ మహాపురుషుని (యదురాయ నింజూపి) నిష్కారణ ప్రేమాతిరేకంబున నేఁ బునర్జన్మంబీ ధారుణిఁగంటివి. అనవద్య వైద్యశ్రేష్ఠుఁడుకానని కోరగల్లునుండి వాగాడంబరాచార్యులనువాఁడువచ్చి నైజముగ నర చేసంభవించు దుర్బలంబు పోఁజేయు రాజమాత్రలు తనవద్దనున్నవని పలికెను. వృద్ధులయి బుద్ధిచెడినవారు యౌవనవృద్ధిఁగోరుట మానవసామాన్య ధర్మమైనందున నేను నట్టిమందు సేవింప నిశ్చయించితి. రెండుమాత్రలు సేవించితి. పిదప నేనేమైతినో నాకుఁదెలియదు. ఈ కార్తేయశిఖామణి (కామేశ్వరపంతులంజూపి) నాకెద్దిగొ మోహము తెచ్చి లోనుండు గ్రక్కించెనఁట. పిదప నాకు స్మారకరికవచ్చెను. నా యున్మాదవస్థలో నా ముద్దుకూతురు జగ దంబ పడినయిడుములు నుడువనలవికాదు. ఇటీవల విచారించఁగఁ దులో మారనాయకుఁడను క్రూరుని ప్రేరేపణచే వాగాడంబరాచార్యులకు పాపఁ డిచ్చిపట్టు మందిచ్చినట్టు విశదమ య్యెను. ఆ కిరాతకుని యీ మహాత్ముఁడీ ధరాతలంబునుండి ద్రోపెను. కిరాతకునకుఁ గిరా తక ధర్మంబున్యాయంబు. బ్రాహ్మణుఁడై నిత్యకర్మానుష్ఠానపరుఁడై సత్యవ్రతనియతుఁడునై నుండఁదగిన భిషగ్వరుఁడు కేటికకై యిన్ని ప్రాణంబపహరించిన ప్రాణికి యోగనిర్ణయ కల్పించు

నటితటి కార్యమొనరించిన వాఁడెంతటి ద్రోహియని మనమూహింపవలెనో మీ రెఱుంగుదురు.
ఈ ద్రోహివైద్యునకును వానిశిష్యునకును ధనవిభాగవిషయంబున వచ్చిన వివాదంబు వాని
మోసము బయలువేయుటకు నాదికారణంబై పరిణమించెను. దుర్వృత్తి కొన్నిదినంబులు
దాఁగెను. విచారణకై వారినెల్లరిని మనభటులు బట్టితెచ్చినారు. సభాసదులయెదుట విచారణ
జరిపి ద్రోహస్థాపనఁ జేసి దండించుట రాజధర్మము కావున నట్టివిచారణ జరుగుట
విధాయకము. అయినను యీవిచారణ ప్రారంభమునకు నే నొకటి తెలుపంగోరెదను.
ఈవిషయ విచారణంబున నర్థిని నేను. ప్రత్యర్థి వాగాడంబరాచార్యులు. సభా
సదులు మీలోఁగొందఱు సాక్షులు నత్తురు. నేనర్థిగాను న్యాయాధిపతిగానుమంట
ధర్మవిరుద్ధంబు. కావున నే నొకటితలంచితిని. నాకుఁ బుత్రసంతానంబు లేనందున
నా పుత్త్రిని నొక రాజపుత్రునకిచ్చి వివాహంబొనర్చి యామెకు నారాజ్యము ధారాదత్తముగ
నిచ్చియతని రక్షణలో నేనుండదలఁచితిని. నిన్నటిదినంబున నే యామహనీయుని సమ్మతిఁ
బడసితి. ఇపుడు పట్టభద్రాభిషిక్తునిగ నొనర్పఁదలంచితిగావున సభాసదుల సమ్మతి వేడెద.

సభాస:—(అందఱులేచి) సమ్మతి. సమ్మతి. జనసమ్మతి లోకసమ్మతి, దైవసమ్మతి.

చాము:— సంతోషము. [అనుచుదిగివచ్చి యదురాయని సింహాసనమెక్కించును. మంగళవాద్యంబులు జరుగుచుండును.]

యదు:—సభాసదులారా; దైవజ్ఞులారా; ఇంతటిసంతోషసమయంబు నే నెన్నఁడును గాంచి యెఱుంగను.
ఈ రాజాధిరాజు తనయాగుణతేజో నుపకృతి, మదినంతకాలము నేమఱవఁగలనా? జనన
దేశంబు వదలి కానకతలంబు గ్రుమ్మరి, కష్టకష్టములకోర్చి తీర్థయాత్రలుజరుపవచ్చిన
నన్నింతగ మన్నించి రాజ్యంబిచ్చి తనముద్దులకన్య నిచ్చివివాహంబొనర్పనకట్టిన యీరాజ
వరుని మేలికరీరంబున మఱువఁగలనా? నాకన్నతండ్రిగ నాదయామయుని భావించి
యతని యనుగ్రహమునంద సర్వప్రయత్నంబులు చేసెద. నేరాజ్యంబేలు నపుడు ధర్మపథుల
రక్షించెద. మతత్రైశద్యములు మాని సర్వమతంబులఁ గాపాడెద. శీర్ణదేవాలయంబుల
నుద్ధరించెద. మానవధర్మమార్గంబెల్ల విషయంబుల ననుసరించెద. బీదల రక్షించెద. సాధుల
కే బాధరానటులఁ గాపాడెద. ఇట్టిబుద్ధి సదాకాలంబు నన్నెడఁబాయకుండునని దైవము
ను బ్రార్థించెద.

[మంగళవాద్యంబులగును]

యదు:—సభాసదులారా; మనము తలపెట్టిన విషయంబు విమర్శింప మీరుపక్షపాతంబునకే మార్గంబు
నియ్యక నాకుఁ దోడ్పడుదురని వేఁడెద. ప్రత్యర్థి నిచ్చటికిఁ బిలిపింపుడు.

[కొత్వాలుపోయి వాగాడంబరాచార్యులను బట్టికొనివచ్చుచుండ.]

వాగా:— అయ్యా; కొత్వాలు. ముసలివాడను. నీ బలము నాపైఁ జూపకు. నెమ్మదిగఁ దోడ్కొనిపొమ్ము.

యదు:— కొత్వాలు; నెమ్మదిగఁ గొనితెమ్ము. [వాగాడంబరులంజూచి] అయ్యా! ముసలివారు మీరు.
కావున నే దుర్భాషలాడ. బలవంతము శక్తి లేనిచోఁ గాపాడుదుని.

వాగా:— ఆహా; మీరుకదా కరుణాసముద్రులు. రాజపుత్రాధికారమునకు నిట్టివారు కదా యర్హులు
ఇట్టివారు రాజ్యమేలుచుండిన జనులెదపై చేయిడికొని నిద్రింపవచ్చునుగదా.

యదు:— అయ్యా! మీరామారనాయకుని ప్రేరణచే నీచామరాజుగారికి మస్మాదంబు గలిగింప నౌషధం
బిచ్చి తన్మూలంబునవారిని జంపయత్నించితిరని యర్థిగారగు నీచామరాజుగారు వాదించిరి.
అదోషకర్తలు మీరగునా: కాదా?

వాగా:— స్వామీ: అంతటిపాపమా; అంతటిదోషమా; శతవృద్ధుఁ నేనేను. పిల్లలవాఁడను. అటులొనరిం
చిన వైద్యులతుంటికనంటే మంటఁగలయరా? నేనిర్దోషుఁడను.

యదు:— అయ్యా; దోషస్థాపనకు సాక్షులున్నారఁట. వారినిన్యాయము శాస్త్రవిధులంబట్టి ప్రశ్నింప
నర్థిప్రత్యర్థులు న్యాయవాదుల నుంచికొనఁదగు.

చాము:—(లేచి) స్వామీ: నేనురాజుగారిపరము న్యాయవాదిగ మంత్రకధికారము పొందినాడను.

యదు:— అయ్యా: మీవరకు న్యాయవాదులెవరు?

వాగా:— స్వామీ: నేనెప్పటినుండి న్యాయవాదినిఁ బెత్తురు? ధనమిప్పనిదె వారల న్యాయవాదివచ్చునా?
ధనమెచ్చటినుండి దెత్తును? నేఁగొంచెముగ ధనమిచ్చియుంచికొనిన న్యాయవాది మరాశకు
లోనై ధనికులగు చామరాజుగారి పక్షమవలంబించినచో నాగతియేమి? గొల్లెనుఁ దక్కింప
గతికవానికిచ్చి నట్టగునే? ఇంతకు నావద్ద ధనంబు లేదే? ఏమిసేయుదును?

యదు:— (వితండవాదిఁ జూచి) వితండవాదీ! నీవనేకదినంబులు న్యాయవాదిగ నుండి యెఱుఁగుదు
వాఁడవు. ఈ పేదకుఁ బాసటవై వాదింపఁగూడదా!

వితండ:— (చిత్తము మహాప్రభూ అటులొనరించెద.

యదు:— అటులయిన విమర్శకుఁ బ్రారంభింతము. అద్వైత బ్రహ్మశాస్త్రిగారును, అద్వైతగణకంఠీరవా
చార్యులును, ద్వైతసిద్ధాంతులు, నీసభాంగాధ్యక్షులై యుండనిండు. వారిదేశపు వారుకారు.
కావున నే వారికే పక్షపాతంబుండదు. (వారినింపిలుచును)

(వారునింహాసనము ప్రక్కనఁదోయి కూర్చుందురు.)

[కామేశ్వర పంతులంజూచి] అయ్యా! మీసాక్షిని బిలువుడు.

కామే:— (చామరాజుగారూ:) అర్థులుమీరుగావున మిమ్ము మొదట విచారింపవలెను.

చాము:— (లేచినిలుచును. కార్యదర్శిప్రమాణము చేయించును)

యదు:— రాజాగారూ: మీరుగూర్చుని మీవిషయంబు దెలుపవచ్చును.

వితం:— అందుకు నాయాక్షేపణ. అర్థినిలిచి వాఙ్మూలమిచ్చుటవిధి.

యదు:— ఆయాక్షేపణ నే నొప్పను. న్యాయమెఱుఁగుటవిధి.

వితండ:— చిత్తము.

కామే:— చామరాజుగారూ! మీకీవాగాడంబరాచార్యులను దెలియునా?

వితం:— స్వామీ: ఈ లేనిపోని ప్రశ్నలతో ప్రయోజనమేమి? “ రాజాను దెలియును. మందిచ్చినాను. ”

అని ప్రత్యర్థి యొప్పుకున్నవాఁడు. ఒప్పుదలవిషయంబున ననేకప్రశ్నలడిగి కాలక్షేపము సేయనేల?

యమ:— నిజము. కామేశ్వరపంతులవారూ. ఆ ప్రశ్నలతోఁ బ్రయోజనమేమి? వివాదాంశమ్ము నకురండు.

కామే:— ఆ యంశము లతఁడొప్పినది యిప్పుడుగదా తెలిసెను.

(చామరాజుఁజూచి) అయ్యా! వారిచ్చినమందు మీరు పుచ్చికొంటిరా?

చామ:— పుచ్చుకొంటిని.

కామే:— ఎన్ని పూటలు.

చామ:— రెండుపూటలు. ప్రాతఃకాలము. సాయంకాలము.

కామే:— అది కషాయమా! మాత్రలా!

చామ:— గోళిగెలు.

కామే:— పచ్చివియా? ఎండినవియా?

చామ:— అంతపచ్చివి కావు. అంతయెండినవి కావు.

కామే:— వాని రుచి యెటులుండెను.

చామ:— కటువుగాను విషముగానున్నదైను.

కామే:— వానిని సేవించినపిదప మీ కెటులుండెను?

చామ:— నాలుక యెండసాగెను. తలతిరిగెను. చెవులుమూసికొనిపోయెను. కన్నులెఱ్ఱబాఱెను హెచ్చరిక తప్పసాగెను. బుద్ధి నిలుకడఁదప్పెను.

కామే:— ప్రత్యర్థివెంట మరెవరయిన వచ్చియుండిరా?

చామ:— అతనిశిష్యుఁడొకఁడు వచ్చియుండెను. అతనిమిత్రుని కుమారుఁడట.

(కామేశ్వరరావు కూర్చుండును.)

వితండ:— [లేచి నలుదిక్కులుఁజూచి మీసలుదువ్వి] స్వామీ! వీరిచ్చినమందు పేరడిగితిరా?

చామ:— లేదు.

వితండ:— వీరిచ్చినమందు వీరియెదుటనే పుచ్చికొంటిరా?

చామ:— లేదు.

వితండ:— మందుపుచ్చుకొనినదినమునను అంతకుముందు దినంబునను మీరేయాహారంబు పుచ్చుకొంటిరి?

కామే:— (లేచి) స్వామీ: ఇట్టిప్రశ్న యడుగఁగరాదు. బదులిడ సాధ్యంబుగాని ప్రశ్నయిది. ఈవితండవాదిగారు నిన్నరేయేమి భుజించిరో వారు చెప్పఁగలరా?

వితండ:— ఆప్రశ్న ముఖ్యము. అడుగఁదగినది. అడిగెదను. ప్రత్యర్థి నిర్దోషియనుటకు నదిసాధనఁగనుండును. ఈప్రశ్న యీవిషయంబున శాస్త్రవిధికి విరుద్ధంబుగాదు. ఇట్టిప్రశ్నలనేక న్యాయవాదులడుగుదురు. వారినెవరును నాక్షేపించలేదు.

యమ:— అడుగఁదగిన ప్రశ్నయిది. అడుగుడి.

వితండ:— ఏమండీ: ఆదినములందు మీరేయాహారంబు పుచ్చుకొంటిరి?

చామ:— నాకుజ్ఞప్తిలో లేదు.

వితండ:— కొబ్బెరకూరాదినములందు మీరుభుజించియుందురా?

చామ:— ఉండిననుండవను.

వితండ:— నారికేళ జలపానంబు మీరెప్పుడు చేయుచుందురుగదా?

చామ:— చేయుచుందును.

వితండ:— స్వాభావికమున మీది పిత్తప్రకృతి.

చామ:— నిజము.

వితండ:— మీతండ్రిగారికి వృద్ధాప్యమునఁ బిచ్చిపట్టెను?

కామే:— (లేచి) ఈప్రశ్నకుఁ గారణంబేమి?

యమ:— అడుగనిండు. కారణంబున్నది.

చామ:— నిజము.

వితండ:— మీతాతగారి కటులనే పిచ్చిపట్టెను.

చామ:— పిచ్చిపట్టెనని విన్నాను.

కామే:— వినుకలి సాక్ష్యముగాదు.

వితండ:— ఇట్టివిషయంబున ముఖ్యమైనసాక్ష్యము.

యమ:— వితండవాదీ. అడుగవలసిన విషయంబు మరేమయిన నున్నదియా?

వితండ:— స్వామీ: ఉన్నది.

యమ:— ఆలస్యమేల. అడుగుము.

వితండ:— చామరాజుగారూ! మందుపుచ్చుకొనినదినము వైద్యులు చెప్పిన పథ్యముగమనించితిరా?

చామ:— గమనించినాను.

వితండ:— వారు "శయ్య" కూడదని వచింపలేదా!

చామ:— లేదు.

వితండ:— ఔషధసేవనవేళ 'శయ్య' కూడదని మీకుఁ దెలియదా?

చామ:— తెలియదు.

వితండ:— ప్రత్యర్థి యిచ్చినమందు మీవద్దయిప్పుడున్నదియా?

చామ:— లేదు.

వితండ:— ప్రత్యర్థితో మీరు వాదించియుతన్నువిడఁదన్నితిరా? లేదా?

చామ:— తన్న లేదు.

వితండ:— తన్నలేదా? ప్రమాణముచేసియున్నవారు. నిజమునుపలుకుడీ.

చామ:— తన్న లేదు. లేదు.

[వితండవాది కూర్చుండును.]

యము:— (కామేశ్వర పంతులుంజూచి) ఏమండీ! మీరెండవ సాక్షిని బిలువుఁడు.

కామే:— (వరదునిఁ బేర బిలుచును.)

(వరదుఁడు వచ్చును.)

కార్య:— (వరదునిఁ బ్రమాణము చేయించును.) నీతండ్రి పేరేమి?

వరద:— మురదయ్య.

కార్య:— నీవయసెంత

వర:— 25, యేండ్లు.

కార్య:— నీకులమెద్ది

వర:— నిజమయినకులము దాసరికులము?

కామే:— నీవుప్రత్యర్థి వద్దశిష్యుఁడుగ నుంటివియా?

వరద:— బాహ్యప్రపంచమునకు శిష్యుఁడని తెలియునట్లు నుంటిని నిజము.

కామే:— నిజముగనీవు శిష్యుఁడవుగాదా!

వరద:— శిష్యుఁడునా? అతనివద్ద శిష్యుఁడనై నేర్చికొనఁ దగువిద్య యేమున్నది?

కామే:— వైద్యము.

వరద:— అతనికంటె హెచ్చుగనాకు వచ్చును.

కామే:— అతనివద్దనుండునపుడు నీవేకులమువాఁడవని పలుకుచుంటివి.

వరద:— నేన్నబ్రాహ్మణుఁడని యతఁడుచెప్పుచుండెను. కొందఱితోతన కొమార్తెకుమారుఁడని చెప్పెను. కొందఱితోతన కొమారుఁడని చెప్పెను. కొందఱితోతన మేనల్లుడని చెప్పెను కొందఱితో తన మిత్రునికొమారుఁడని చెప్పెను.

వితండ:— ఈకాలక్షేప ప్రశ్నోత్తర ములవలని ప్రయోజనంబేమి?

కామే:— ప్రత్యర్థి చెడ్డ నడవడిక కలవాఁడనియును మోసగాఁడనియు నిర్ధరించుటకు ముఖ్యమైన ప్రశ్నలివి.

వితండ:— ప్రత్యర్థినడవడిక యిందుముఖ్యాంశముకాదు. ముఖ్యాంశ సంబంధాంశముకున్నగాని యిట్టి సాక్ష్యము పుచ్చుకోఁ గూడదని శాస్త్రవిధియున్నది.

కామే:— (వరదునింజూచి) నీవు ప్రత్యర్థి శిష్యుఁడవై "అర్థికి" మందిచ్చితివా?

వరద:— ఇచ్చినాను.

కామే:— మందిచ్చుటకుఁ బ్రేరేపించినది ప్రత్యర్థి [illegible]

వరద:— మారనాయకుఁడు.

కామే:— ఏమికారణము.

వరద:— ఆ మారనాయకుఁడీ రాజాగారి కొమార్తెను కామసంతృప్తికొఱకు [illegible] మోహింపఁజేసి పొందింప నీతనిఁ బ్రేరేపించెను.

కామే:— అందులకుగాను ప్రత్యర్థికి ధనమిచ్చినాఁడా?

వరద:— నాలుగువేల వరహాలిచ్చినాడు.

వితండ:— (ప్రత్యర్థినింజూచి మెల్లగ) ఏమయ్యా! నీవుపేదయని పలికితివే? నాలుగువేల వరహాలిచ్చెనట. నాకు ధనమివ్వవలెనుసుమా?

ప్రత్యర్థి (మెల్లగ) నన్నీ దోషనిర్ముక్తునింజేసినచో నిచ్చెదను.

కామే:— (వరదునింజూచి) మీరేమందిచ్చితిరి? వివరముగఁ దెలుపుము.

వరదు:— అనుపూర్విగఁ దెలుపఁ గాలంబుపట్టును.

యము:— ఎంతకాలంబైనఁ బట్టనిమ్ము. జరిగినదెల్ల విస్తరించి నిజముపలుకుము.

వరదు:— అయ్యా! అటులైనఁ జెప్పెదను. మారనాయకునకు మాటయిచ్చి ప్రత్యర్థి తనయింటికిఁ జేరినను బిలిచి యేమిచేయవలెనని యాలోచించెను. ఆలోచన కుదరక, మూలంబడిన తాటాకులగ్రంథములెల్ల చదివించెను. ఆ గ్రంథంబులు సంస్కృతంబులనుండుటచే ప్రత్యర్థికి తాత్పర్య మర్థము కాలేదు. ఏ గ్రంథము వెదకినను 'ఉన్మాదనివారణ ఔషధంబులు' దొరికెనుగాని 'ఉన్మాదోత్పత్తి ఔషధంబు' దొరకదయ్యె. పిదప 'వైద్యరహస్యము' అనుపుస్తకమొకటి దొరికెను. అందు సర్వవస్తుతత్వములైది యొకపట్టిక తెనుఁగున ప్రత్యర్థి పెద్దలచే వ్రాయంబడినది దొరికెను. ప్రత్యర్థి నాతో నాపట్టికఁ జదివించి "మైత్ర్యుద్రేక పదార్థము" లను వస్తుగుణంబులందున్న యీ వస్తువులెల్ల కాన్పొక కాయిదముపైన వ్రాసికొనెను. పిదప నా కాయిదము నాచేతనిచ్చి యందు వ్రాయంబడిన వస్తువులను దెప్పింపుమని నాకానతిచ్చెను. నేను మంగలి రంగనితోఁ దెప్పించితిని. వానినెల్ల మూడుదినంబులు మర్దించి గుళిగెలుచేసెను. ఆ గుళిగెలలో రెండు రాజాగారికినిచ్చెను. మిగతవి ప్రత్యర్థిగారివద్ద నున్నవి. అందున రెండు నావద్దనున్నవి. అవి యివేను. (అని రెండుగుళిగెలిచ్చును.)

వితండ:— గుళిగెలు సాక్ష్యముగాదు. ద్వేషకారణంబున సాక్షి వానినిఁ గల్పించియుండును.

కామే:— గుళిగెలు ముఖ్యమైనసాక్ష్యము. ప్రత్యర్థిమందిరంబు శోధించి యతని వైద్యకరాటంబు లోఁ బడినది. అందుఁ గొన్నిగుళిగెలున్నవి. వానితోనివి పోల్పవగును.

వితండ:— ఇది స్పష్టసాక్ష్యము. ప్రత్యర్థి తనమందిరంబు వదలినపిదప గల్పించిన సాక్ష్యమిది.

యము:— (వరదునింజూచి) ప్రత్యర్థివ్రాసిన వస్తువులపట్టిక నీవద్ద నున్నదియా?

వరదు:— ఉన్నది (అనుచుఁ గాయిదమిచ్చును.)

యము:— ఏదీ! చదువుము.

కామే.— స్వామీ! [illegible] దగిన విషయము లనేక[illegible]న్నవి. ప్రభువులు [illegible] పరికించినచో నేఁ జేయఁదగినపనియేమి?

యదు.— అనుభవజ్ఞులైన న్యాయవాదులు మీరై యుండి ముఖ్యాంశమును వదలి చుట్టుదారిఁ బట్టు చున్నవారు. కావున నేనే ప్రశ్నించెదను.

కామే.—చిత్తము.

యదు.— ఏదీ! ఆ కాయిదములోని వస్తువుల పేర్లు చదువుము.

వరదు.— చదివెదను. అడవియాముదము, అహిఫేనము, అలసందులు, అనువగింజలు, అడవిపనస, ఆరికలు, తెల్లయుమ్మెత్తకాయలు, ఏనుఁగుపాలు, కామభోగవిత్తులు, గంజాయి, గోరుచిక్కుడు, జాజిపత్రి, తగరసము, తక్కిలివేళ్లు, తలిజెలు, దొంకాయపూలు, నల్లగుగ్గిలము, నేతిబీరకాయ, నేపాళము, పొన్నకాయ, పొగాకు, బుడదకాయ, పులిసినపెరుగు, బూరుగనీరు, ముంతమామిడి, ముక్కురకాడ, రాగిచిలుము, విషముష్టిసమూలము, వేపాకు వగైరాపదార్థములు.

యదు.— ఒక్కొటికంటె మఱియొకటి తీక్ష్ణము. మంచిది. [వితండవాదిఁజూచి] ఏదీ! ఆ కాయిదము చెమ్ము.

వరదు.— [అందించును.]

యదు.— [వితండవాదింజూచి] వితండవాదిగారూ! చూడుఁడీకాయిదము. ప్రత్యర్థి తనయక్షరములని యొప్పునో యొప్పడో విచారించుడి.

వితండ.— [కాయిదమందుకొని] ప్రత్యర్థిని దూరముగఁ గొనిపోయిఁ చూడవయ్యా యీ కాయిదము. అక్షరములు నీవిగానుండినచో నీవికావని పలుకకుము. స్థిరపడుచున్నవని వాదింపగూడదు.

కామే.— [లేచి] వితండవాది ప్రత్యర్థికేమో బోధించుచున్నవాడు. న్యాయవిరుద్ధమది.

వితండ.— న్యాయశాస్త్రము నాకుఁ జక్కఁగఁ దెలియును. నీతో నే నేర్వఁదగినది యేమియు లేదు. ప్రత్యర్థితో నే నేమయిన మాటలాడనగునా.

యదు.— వితండవాదిగారూ! అక్షరాలు మీకొప్పునా? యొప్పరా! తెలుపుడు.

వితండ.— [ప్రత్యర్థినింజూచి] ఏమండీ! కావని పలుకుదువా?

ప్రత్యర్థి.— కావనిపలికిన నా యక్షరములు చెడిపోవును. ఏమండీ! అవునని చెప్పిన దోషమేమి? ఓస్త్రీ ద్రేక వస్తువులనియని శాస్త్రము ప్రాయుట గుత్తవ్రాసి యుంచితినన్న తప్పేమి?

వితండ.— [సరే] ప్రభువులు వారూ! ఈ యక్షరములు ప్రత్యర్థివి.

యదు.— [కాయిదమందికొని] వితండవాదిగారూ! ఈ సాక్షిని మీరేమయిన నడుగుదురా?

వితండ.— [అడిగెదను] [సాక్షినిఁజూచి] ఓరీ! నీ జీవనమెట్టులు.

వరదు.— దేహశ్రమచే.

వితండ.— ఈ గుళికలు ప్రత్యర్థి చేయించినట్లు దేనిఁబట్టి చెప్పెదవు?

వరదు.— నా చేతులతోనే పట్టి చెప్పెదను. మేమును మరికొందరమును నావస్తువులు నూరిచ్చితిమి.

వితండ.— ఈ సంగతి నీ వెవరికైనఁ దెలిపితివా?

వరదు.— మారనాయకుని చెల్లెలు ఓబళికిఁదప్ప మఱెవరికిఁ దెలుపలేదు.

కామే.— [లేచి [illegible]] ఓహో! ఆడువారిని "అమ్మా" యనుటకు బదులు ఏకవచనముతోఁ బిలుచుట మర్యాదకాదు.

వరదు.— అయ్యా! ఏమని పిలువవలెను. క్షామము దెలుపుడు.

కామే.— నీ వధిక ప్రసంగివి. తలకొట్టిందుకొనియుండవు.

యదు.— పంతులవారు! నెమ్మదించి మాటలాడుడు. ఇది న్యాయస్థానము.

వితండ.— [సాక్షినిఁజూచి] ఓబళికేల తెలిపితివి?

కామే.— ప్రభువులవారూ! ఆస్థానమున నాదు వారిని నేకవచనంబున బిలుచుట న్యాయముకాదు.

వరదు.— అది 'నా చేతులేల చెడువాసన' అని యడిగెను. దానికి నే నున్న సంగతి తెలిపితిని.

వితండ.— అదియాడుది. నీ చేతుల వాసనఁ దాడ నేల?

కామే.— ప్రభువుగారూ! ఈ ప్రశ్నలనుండి యుపయోగమేమి?

వితండ.— ఈ సాక్షికిని ఆ వోబళికిని సంబంధమున్నదని చూపుటకు.

కామే.— ఇవియు ప్రతిష్ఠ మాటలు. హెచ్చరిక.

యదు.— [సాక్షినిఁజూచి] నీకును దానికిని సంబంధ ముండినదా?

వరదు.— నవ్వుచు పలుదిక్కులు జూచును.

యదు.— ఏమీ! నిజము దెలుపుము

వరదు.— ఉండినదండీ! ఉండినది.

వితండ.— సరి. సరి. రాజాగారి చేతికీ మాత్రలిచ్చిన దెవరు?

వర.— ప్రత్యర్థి

వితండ.— మీ యెదుట వారు పుచ్చుకొనిరా?

వర.— లేదు.

వితండ.— రాజాగారు. మీతో వాదించి కొట్టిరా లేదా.

వర:— వారు నన్ను కొట్టినపుడు పిచ్చిముదిరి యుండెను.

వితండ:— నీకును ప్రత్యర్థికిని ద్వేషమున్నదియా లేదా?

వర:— మారనాయకుఁడిచ్చిన ద్రవ్యవిభాగ విషయమున ద్వేషము కల్గెను.

వితండ:— (తానై స్వతంత్రించి యీ యుత్తరం బిచ్చినాడు. ద్వేషమున్నదా లేదా యని నే నడిగినందుల కుఁగారణం బెవరు చెప్పమనిరి. ప్రభువులవారు దీనిచర్య వ్రాసియుంచవలెను.)

యదు:— (సాక్షినిఁజూచి) ప్రత్యర్థివద్ద నీ వేమి పనిఁ జేయుచుంటివి?

వరదు:— తీరినపుడంతయు గ్రామముల కెల్లి వైద్యప్రావీణ్యతఁ ప్రత్యర్థికిగలదని పొగడుచుంటిని. అతని దివ్యమృత హస్తుడని యనృతంబు లాడుచుంటిని. రోగులవద్దకు బోయినీకువచ్చినది కిద్దరోగము. వాగాడంబరాచార్యులు దప్ప నితరు దీనినిన్వస్థపఱుచఁ జాలరని కల్లలాడుచుంటిని. ఇటునటించి ఇతనికి ధనమిప్పించవలెను. వచ్చిన ధనములోఁ జాతుర్భాగము పుచ్చుకొనవలెను. ఇది నా పని.

యదు:— [కామేశ్వర పంతులంజూచి] మఱియొక సాక్షినిఁ బిలువుఁడు.

కామే:— ఆ సాక్షి మర్యాదగల పెద్దయింటి యాడుది. ఆస్థానమునకెన్నడు వచ్చినది కాదు. కావున రేపు

స్వయముగ వాదుసవను విచారింతుననుచు వేఁడెద.

వితండ:— ధర్మాధర్మ పరిశీలనకాలమున దేవతాస్థానమగు నాస్థానమునకు సామాన్యులవలెనే రాజ స్త్రీలు సైతము రావలెనని శాస్త్రవిధి. కావున సాక్ష్యమివ్వఁ దలంపుగలయాతుడి యిచటికి వచ్చితీరవలెను. (అందరు నలుదిక్కులఁజూచి మీసలుమెలివేయుదురు.)

యజమ:— అయ్యా! అరుగుచయాస్థానమునకు రావలెను.

కామే:— (మొగము ముసుఁగుతో నేపోయి ఓబళమ్మను పిలిచికొనివచ్చును.)

కార్యదర్శి:— (ఓబళమ్మను ప్రమాణము చేయించి) నీ పేరేమి?

ఓబ:— ఓబళాంబ.

కార్యదర్శి:— నీ వయసెంత.

ఓబళ:— (కనులెఱ్ఱఁజేసి) నా వయసు చెప్పనేల?

కార్యదర్శి:— అమ్మా. చెప్పవలెను.

ఓబళ:— ఇరువది.

కార్యదర్శి:— నీ మగని పేరేమి.

కామేశ్వర:— ఏమోయి కార్యదర్శీ. తండ్రి పేరడుగుము.

కార్యదర్శి:— నీ తండ్రి పేరేమి.

ఓబళ:— ఓబనాయకుఁడు.

కామేశ్వర:— నీవు మారనాయకుని చెల్లెలవుగదా.

ఓబళా:— అవునండి.

కామే:— ప్రత్యర్థిని దెలియుదువుగదా.

ఓబ:— తెలియునండి.

కామే:— అతఁడు మీయన్నకడ్డ వైద్యుఁడుగదా?

ఓబ:— అవును.

కామే:— మీయన్న యీ రాజుగారివిషయమునఁ బ్రత్యర్థితో నేమయిన మాటలాడినది నీకుఁ దెలియునా?

వితండ:— నామిత్రుఁడు కామేశ్వరపంతులింతకుమున్నే నావాదిని మాటలాడింపఁగోరెను. అది వారి పేశవరసంబున మాటలాడించుట మర్యాద కాదని పలికి యిప్పుడు తానేల యీవిధంబునఁ బలికెనో తెలియకయున్నది. (అందరు నవ్వుదురు.)

కామే:— (కోపముతోలేచి) నేనడుగఁదగిన విషయము నడ్డపెట్టుచు వితండవాది యిట్లడ్డుపడుట న్యాయముకాదు. ప్రభువులవారికిట్టి నిట్టిచేయవలదని హెచ్చరిక చెప్పవలెను.

(సాక్షినిఁజూచి) ఆమాటలవిషయము నీకుఁ దెలియునా?

ఓబళ:— తెలియును.

కామే:— ఏమియామాటలు?

ఓబళ:— ఈరాజువిద్దను నాయన్న మోహించి రాజునడిగిన సమ్మతింపఁడని యతనికిఁ బిచ్చియెత్తున టుల మందిమ్మని యీ వైద్యులకానతియిచ్చెను. వారటు చేయసమ్మతించిరి. పిదప వారములో వారు మరల వచ్చి రాజుకుఁబిచ్చిపట్టి గ్రామము వదలి పఱగిపోయెనని నాయన్నకుఁ దెలిపిరి. నాయన్న వీరికి ధనమిచ్చెను.

(కామేశ్వరపంతులు కూర్చుండును.)

వితండ:— నీవు పుట్టిన సంవత్సరమేదో తెలియునా?

ఓబళా:— అయ్యా మర్యాదతో మాటలాడుము. అమ్మా యనుటకు నోరురాదా?

వితండ:— పంతులవారే మేయనిన నూరకుంటివే- నాపైన యేలయింతకోపము? మంచిది. అమ్మా య నినంతమాత్రాన నాకగునష్టమేమి? ఓబళమ్మగారూ! మీవయసు యిరవైయేండ్లని చెప్పితిరి. ఏ వత్సరమునఁబుట్టితిరో?

ఓబళా:— నేను లెక్కవ్రాసికొని యుంచలేదు.

వితండ:— మీ జాతకము లేదా?

ఓబళా:— నాయబ్బనడుగుము.

వితండ:— మీయబ్బ బ్రదికినాడా?

ఓబళా:— లేడు.

వితండ:— మీ చచ్చినయబ్బను మీ వయస్సునుగుఱించి యడుగవలెనా? మంచిది, అటులనేయడిగె దను. మీకు మగఁడున్నాడా?

ఓబళా:— ఉన్నాడో చచ్చినాడో నాకుఁ దెలియదు.

వితండ:— మీ మగని మొగము మీరుచూడక యెన్ని దినంబులాయెను?

ఓబళా:— నా శోభనప్రస్తమైనప్పటినుండి నే నెఱుఁగను.

వితండ:— మీ మగనిఁ మీరుతన్నించి యూరినుండి వెడలఁగొట్టితిరిగదా?

కామే:— మహాప్రభూ! ఈ ప్రశ్నలేల నాతి చేతఁజిక్కెనని కన్నకూఁతు లడిగించుట తగునా?

యదు:— అయ్యా! న్యాయవాదుల వివాదములు పరిష్కరింప నేఁ బూనలేని కార్యముపై లక్ష్య ముంచుడి.

వితండ:— ప్రభూ! ఈ మగువ మర్యాదగల పెద్దవారింటిదఁట. ఆస్థానమునకు రాఁగూడదని పంతుల వారు నుడివిరి. ఈ యమ్మగారి మహిమ వెలివేసెద. (సాక్షినిఁజూచి) మగనినిఁ గాలు సేతులఁదన్నించి పంపితిరిగదా?

ఓబళా:— నాకుఁ దెలియదు.

వితండ:— అమ్మా! నీకుఁ బెండ్లియయినపు డెన్నియేండ్లదానవు?

ఓబళా:— పదియైదు యేండ్లదానను.

వితండ:— అప్పటికే మీరు సమర్తాడియుంటిరిగదా?

ఓబళా:— ఉంటిని.

వితండ:— అపుడే మీకు శోభనప్రస్తము యయిండెనుగదా?

కామే:— (కోపగించి) మహాప్రభూ! వితండవాది ప్రశ్న సహింప నలవికాదు.

యదు:— వితండవాదీ! ఏమిప్రశ్న యది?

వితండ:— మహారాజా! క్షమింపుము (సాక్షినిఁజూచి) ఓబళమ్మగారూ! అపుడేమీకు శోభనప్రస్త మాయెనుగదా?

ఓబళ:— అవును.

వితండ:— మీకు పెండ్లియయి యెన్ని యేండ్లయినది?

ఓబళ:— పదియేండ్లయి యుండవచ్చును.

వితండ:— మహాప్రభూ! న్యాయవాదిపని కష్టతమమైనది. తనయాత్మకు విరుద్ధమని తోచినను ధనమిచ్చి తనప్రాణంబు వారిచేతఁబెట్టిన ప్రత్యర్థియభీష్టంబునకు వ్యతిరిక్తంబుగ నడువ నలవిగాక యుండును. ప్రత్యర్థికిని ఓబళాంబకును బద్ధద్వేషమఁట. తత్కారణంబు నే నడగవలసి యుండును. అడుగుటవిధి. కావున నే నడిగెద. నాపైఁ గినియకుము.

యదు:— ద్వేషంబున్నయెడ నవశ్యముగ నడగనగు.

వితండ:— (సాక్షినిఁ జూచి) ఓబళాంబగారూ! మీరు మగనివిడిచినపిదపఁ గొన్నివత్సరంబులకు గర్భము ధరించియుంటిరా?

ఓబళ:— ఏమయ్యా! ఈ పొగరుమాతలు నన్నా నీ వీరీతి నడుగఁదగినది. అడుంఘలికి గజితనాయం బులు గలపుదానను నేను.

వితండ:— అమ్మయ్యగారూ! గర్భముధరించియుంటిరా లేదా?

ఓబళ:— మరల యీమాటమానెదవు? లేదు లేదు లేదు నాయబ్బ నీయబ్బలతోడు లేదు.

వితండ:— అకాలమున వీరిని గర్భస్రావమునకు మందడుగలేదా? వీరట్టిపని తామచేయమని పలకలేదా.

ఓబళ:— లేదు లేదు. వారింటిలో నే వారికోడలి కట్టుటైయుండెను.

వితండ:— మీయన్న యీ వైద్యులతో మాటలాడిన విషయ మిదివరలో మీ కెవరికైనఁ దెలిసితిరా?

ఓబళ:— ఎవరికినిఁ దెలుపలేదు.

వితండ:— ఆ మాట ప్రమాణముపైనఁ జెప్పెదరా?

ఓబళ:— ఎన్నిప్రమాణములు చేసియైనను చెప్పెదను.

వితండ:— ఇదివఱకు సాక్ష్యమిచ్చిన వరదునకు మీకు సంబంధముగలదా?

ఓబళ:— రామ - రామ. ఏమిమాటలు యెన్నటికిని లేదు.

వితండ.— అతఁడు మందునూరిన చేతివాసన మీకుఁ జూపెనట నే నిజమేనా?

ఓబళ:— అతనిమొగమే నే నెఱుఁగను.

వితండ:— మీయన్నకును వైద్యునకును మాటలు జరుగునపుడు మీ రెచటనుంటిరి?

ఓబళ:— వాకిట మఱుగునఁ బొంచియుండి వింటిని.

వితండ:— అటు పొంచి వినువాడుక కూడా మీకుఁగలదా?

ఓబళ:— నా కొక తెకననేల. నేలలో వాడుపుట్టువుగఁబుట్టిన నారులకెల్ల యీ వాడుకకలదు.

వితండ:— అమ్మా! ఇటీవల మీకు నుపదేశంబైనదికదా?

ఓబళ:— ఆయినది.

వితండ:— పంచమ" కారములు సాధించుచున్నవారు కదా?

ఓబళ:— చేతనైనంతవఱకు.

వితండ:— జ్ఞానరక్షంబు మోక్షద్రవ్యంబు సాధించుచున్నవారుకదా?

కామే:— ఈ తలకొట్టమారికి ప్రశ్నలేల. ఈ ప్రశ్న లాస్థానంబునఁగాక వెలినాడియుండిన వీనితల ప్రబ్బలుచేయుచుంటిని.

(వితండవాది కూర్చుండును.)

యదు:— మీయన్నకును ప్రత్యర్థికిని జరిగినమాట లెవరికిఁ దెలుపలేదనియంటివే? అటులైన నిన్నీవిష యంబున విచారింపవలెనని యీ న్యాయవాదికెటు తెలిసెను.

ఓబళ:— ప్రభువులగారూ! ఈ పంతులు గారికిఁ దెలిపియుంటిని.

వితండ:— వారికిని మీకును స్నేహమా?

కామే:— వితండవాదికాలము ముగిసినది. అతఁడు మరల ప్రశ్నింప నర్హుఁడుకాడు.

యదు:— పంతులూ! ఈ దట్టికలాట మేల? ఆడుగనిండు.

వితండ:— స్నేహమా?

ఓబళ.— నా గురువులవారు.

వితండ.— వారితో మీ కేపడుపు చెప్పెదరో?

ఓబళ.— అర్చనాదిధి.

(వితండవాది కూర్చుండును.)

యదు:— (వితండవాదింజూచి) మీపక్ష మెవరయినను సాక్షులున్నవారా?

వితండ.— ఉండినను మాకా సాక్ష్యమువలదు.

యదు.— అటులైన సాక్ష్యమునుగుఱించిన్ని శాస్త్రవిధులను గుఱించిన్ని యుపన్యసింపఁ దలఁచితిరేని యుపన్యసింపుడు.

పంతులు.— (లేచి)

ప్రాడ్వివాక శిఖావతంసా! అష్టదిక్పాలకాంశ సంజనితభీషణా విభూషణా! [సభాసదులం జూచి] సభాసదులారా! సర్వశాస్త్రార్థవేదులారా! సర్వవేద వేదాంత వేదాంగపారీణు లారా! ధర్మజ్ఞులారా! "ధర్మ మధర్మముచేతను, సత్య మనత్యముచేతను హతమైనచో నా పాపంబు సభాసదులను బొందునను" మనుస్మృతి మీకుఁదెలియని విషయముకాదు. "యథాశల్యంభిషక్కాయా దుద్ధరే దత్రయుక్తితః' ప్రాడ్వివాక స్తథాశల్య ముద్ధరేద్వ్యవ హారత" యని మాధవీయమునఁజెప్పిన చొప్పున, వ్యవహారమందలి సందేహశల్యమును యుక్తిచేఁదీసి సత్యముస్థాపించుట న్యాయాధిపతికి విధిగనున్నది. 'సర్వోదండజితోలోకో' యనురీతి లోకులు దండనకు వెఱతురు. కావున రాజులు దండోపాయంబేమరక యుందురు. నిర్దోషికి దండన దోషికి శిక్ష' యివి విరుద్ధకర్మములు. దానిచే న్యాయాధిపతికిఁ బాపంబు సమకూడును. కావున మనమెల్లరిట్టి కష్టవ్యవహారంబున న్యాయంబు గనిపెట్టి ప్రత్యర్థి శిక్ష

ష్టుఁడగునా కాదాయనునది నిర్ధరింపవలెను. అటు నిర్ధరించుటకు మనకు సాధనములు మన బుద్ధియొకటి, మనవ్యవహార జ్ఞానసమృద్ధియొకటి, లోకానుభవంబొకటి, శాస్త్రాభ్యాసమొకటి, సాక్షులచేఁ దెలుపంబడిన సాక్ష్యములొకటి, దానినుండి మనకుఁదోఁచు నూహయొకటి. ఇవియన్నియుఁను జేర్చి యాలోచించి దోషాదోషంబులు నిర్ధరింపనగును. ప్రస్తుత విషయంబు మిక్కిలి ఘోరకరమైనది. అర్థిగారు సామాన్యులుగారు. రాజ్యము నేలు రాజన్యులు ప్రత్యర్థివిషయంబాలోచించిన నతఁడు సామాన్యుఁడుగాఁడు. ఉత్తమవర్ణమునకుఁ జేరినవాఁడు నిత్యకర్మానుష్ఠానపరుఁడు. సకలుర ప్రాణములు చేతనుంచికొనఁజాలు వైద్యశిఖామణి. ఇఁక దోషమెట్టిదియన నదియును సామాన్యమైనది కాదు. నమ్మించి నిండుప్రాణంబును శరీరమునుండి వదలించుటయు ప్రత్యర్థి యిట్టిదోషమొనరించెనా లేదాయను విషయంబాలోచనీయంబు. కోరగల్లుసంపుండు వైద్యునకు పదినాడుగ్రామము నేలు రాజునకింతటి కార్యం బొనరించు కారణంబేమని యెట్టివారును సహజముగఁ బ్రశ్నింపఁదగిన విషయమగును గదా? దానికుత్తరంబర్థి వాఙ్మూలంబున నున్నయది. అది కింవదంతి వార్త యగును గాని సాక్ష్యము కాదని సభాసదులు నిరాకరించితిరేని రెండవసాక్షి వాఙ్మూలము జదివితిరేనిఁ గారణ కార్యంబులు తెల్లంబగు. మూడవసాక్షి వాఙ్మూలము దానిని బలపఱచును. రెండవసాక్షి ధనవిభాగమున ద్వేషియనిన్ని మూడవసాక్షికిన్ని ప్రత్యర్థికిన్ని బద్ధద్వేషమనిన్ని ప్రత్యర్థిపరము న్యాయవాది మీకుఁ దెలుపును. అది నమ్మఁదగినది కాదు. దానికి సాక్ష్యము లేదు. సాక్ష్యాభావమున, న్యాయవాదులట్టి మిషలుగల్పించుట సహజము. ముఖ్యము. మూడవసాక్షి తన యన్నపక్షపాతముమాని యర్థికి విరుద్ధమనిన నొప్పఁదగియుండునుగాని ప్రత్యర్థికి ద్వేషమను మాట కల్పన. విశ్వసనీయముగాదు. ఎంతటి జడదారులైనను, జిగురుంబోఁడులఁ జూచి తాళిమి దూలి విరాళిఁ గ్రాలుదురన్న యా కిరాతకుఁడగు మారనాయకుఁడు తరుణుల మైసిరుల యురులందవులకయుండునా? వాసంతికోత్సవంబున నర్థిగారి కూఁతురగు జగదంబను మారనాయకుఁడుజూచి మోహపాశబద్ధుఁడై వివేకముమానియుండెనని సాక్ష్యమున్నది. కులతారతమ్యంబునుంబట్టి హీనకులజుఁడగు మారనాయకుఁ డుత్తమాన్వయ సంజనితుఁడై క్షత్రియ వంశశిఖావతంసంబైన యీ యర్థిగారినిఁ దన యీప్సితార్థంబు నెరవేర్పమని వేఁడుటకు వెఱచెననునది సహజము. లోకానుభవంబుబట్టి మనమెల్లరు దీనినూహింపనగును. మదన భూతావేశపీడితులకు దూరాలోచన కలుగదుగదా; వలచిన వనితను వదలనలవిగాదు. సాధింప ఋజుమార్గంబున సాధ్యంబుగాదు. కావున నట్టి యిక్కట్టు సమయంబునఁ గుత్సితులగువారు తుచ్ఛమార్గంబవలంబింతురనునది యనుభవముబట్టి తెలియఁదగిన విషయము. దండెత్తి చామరాజుగారి నోడించునంతటి శక్తి మారనాయకునకులేదు. కావున వారికి నున్మాదంబుగల్పించి శక్తిహీనులంజేసి చంపఁ బ్రయత్నించినాడనునది నిస్సందేహము. తానై యీపని చేయఁజాలని కారణంబున నీ ప్రత్యర్థికి దురాశఁగల్పించి యతనిచే నీపని యొనర్చినాఁడు. సిరియనినఁ బీనుఁగయైనఁ జేయిసాచును. కావున ధనము "కామమోహాదిశత్రువర్గ ప్రసాదసాధనమనిన్ని, అజ్ఞాన పావకేంధనమనిన్ని వైరాగ్య ధర్మమార్గావరోధనమనిన్ని యాశారూపదారుణ నిగళబంధనమనిన్ని" మనపెద్దలు వచించిరి. ప్రత్యర్థి పేదవాఁడు

కావున ధనమునకు లోఁబడెనని నమ్ముటకు మార్గమున్నది. అటు లోఁబడెనని రెండవ మూడవ సాక్షుల వాఙ్మూలములు విశదపఱచుచున్నయవి. అర్థిగారు వారిచ్చినమందు పుచ్చుకొనిరనుటకు వారిసాక్ష్యమున్నది. రాజాధిరాజగు నర్థికి పేదవాఁడగు ప్రత్యర్థిపై నిట్టి నేరమారోపించునంతటి వైరమేమియుండును? రెండవసాక్షిచే నాస్థానమున నుంపఁబడిన గుళిగెలను (చేతఁబట్టిచూపి) ప్రత్యర్థిగారి కర్ణాటమందుఁ జిక్కిన గుళిగెలతోఁ బోల్పనగును. ఆ గుళిగెలెట్టివి. ఏయేవస్తువులనుండి చేయఁబడినవి. ఆ వస్తువుల గుణములెట్టివి. యను విషయంబనేక వత్సరంబు రసవాదసిద్ధికై వైద్యగ్రంథంబులు శోధించి యోషధుల గుణాగుణంబులు కరతలామలకంబుగఁ దెలిసిన యద్వైత బ్రహ్మశాస్త్రులు సభాసదులుగ నున్నవారు కావున వారు కనిపెట్టుదురు. ఆ రెండవసాక్షి యిచ్చిన పట్టికలోఁగల వస్తువులలో నొక్కొక్కటియే యెట్టివానినిఁ దలక్రిందు చేయునట్టివి. ఆ బాలవృద్ధులకును దెలిసిన కొన్ని వస్తువుల పేర్లు నేఁ జదివెద. వానిగుణము లెట్టివియో యందఱుఁ దెలియనగును. అహిఫేనమఁట " అనగా అఫీము " అది యెట్టి మైకపువస్తువో మీరాలోచించుడి. ఉమ్మెత్తకాయలఁట. అది యెంతటి యున్మాదంబు గలిగించునదో మీరెఱుఁగుడి. గంజాయియఁట. అది యెట్టివానికైనఁ బిచ్చిపట్టింపదా; విషముష్టిసమూలమఁట. ఉన్మాదంబుబట్టుటకిది యొకటి చాలదా; రాగిచిలుము వజ్రముపొడి నానికిఁ జేరికయఁట. మనుజునిఁజంప వేఱొకటియేల! మిగత వస్తుగుణంబులు శాస్త్రములుశోధించి యెఱుంగనగును. వైద్యుఁడనినమ్మి రోగాతురతచే శరీరమననేల ప్రాణమేయొగి యతనికి నప్పగించినపుడు వైద్యుఁడు నమ్మకద్రోహమొనర్చి యిట్టి కలుషంబాచరించుట యెంతటి నేరమో సభాసదు లూహింపనగును. వంచకులు రెండుతరగతులుగ ధారణినున్నవారు. ప్రకాశవంచకులనియును ప్రచ్ఛన్నవంచకులనియును వారినామములు. పైన మంచివేషముధరించి జనులను నమ్మించి లోలోన మోసముదలంచి జనులను జెఱచువారు ప్రకాశవంచకులు. వీరినే విశ్వాసఘాతకులని జనులాడుదురు. మారు వేషములుబూని యడవులంజేరి జనులను దోఁచువారు ప్రచ్ఛన్నవంచకులు. " మహామాత్రాశ్చికిత్సకాః " అని మనుస్మృతియున్నది. ఈరీతి మోసముచేయు వైద్యులు ప్రకాశవైద్యులు. వీరు దండనార్హులు. కావునఁ బ్రత్యర్థి దోషియని నిర్ధరించి యిట్టి దోషంబితరులు దలఁచనటుల నందఱికి గుర్తుండులాగున దండనవిధించుట న్యాయము.

వితండ:— [లేచి] సమస్తవ్యవహార శాస్త్రవిచారనిరతులారా! సభాసదులారా! దయాగుణసముద్రులారా! విశేష సందేహ పరిహర్తలు మీరుగావున వ్యవహారాధ్యక్షులని మీకు నామంబొదవెను. కామక్రోధలోభంబులు వదలి ధర్మవివేచన బుద్ధిఁగైకొని యర్థిరాజనిన్ని ధనికుఁడనిన్ని పక్షపాతంబూనక విషయమాలోచించితిరేని యీ పేదవాఁడగు ప్రత్యర్థిని రక్షించిన వారగుదురనుటకు సందేహంబు లేదు. ప్రత్యర్థి పేదవాఁడను నదినిజము. అయినను ఋజుమార్గంబెన్నఁడును నతిక్రమించినవాఁడు కాడు. ఆచారశీలుఁడగు బ్రాహ్మణుఁడు. మనుస్మృతినిఁ బట్టిమీరాలోచించితిరేనిఁ బ్రత్యర్థిపైన సాక్ష్యము బొత్తిగ లేదు. అర్థిగారబద్ధపు సాక్ష్యమిచ్చినారని, నా వాదము కాదు. వారు ప్రత్యర్థిపైఁ జేయుదోషారోపణము వినికలివార్తలఫలము. అర్థిగారికి నున్మాదావస్థగలుగలేదని కాని, ప్రత్యర్థివారికి మందివ్వలేదని కాని నేనువాదింపను. ప్రత్యర్థి వారికి మందిచ్చినది నిజము. వారికిఁ బిచ్చియెత్తినది నిజము. ఇంతటిపైననే ప్రత్యర్థియిచ్చిన మందుచే నర్థిగారికిఁబిచ్చిపట్టెనని యూహింపనలవికాదు. అటులూహించుట తప్పు దోష

యు. ఒకకిరాటమును ప్రవేశపెట్టఁజేయరాములుండగు ప్రత్యర్థి రాజాధిరాజగు సర్వకినిట్టిపుండిచ్చెఁ జల చెనను వార్త యెవరు నమ్మెదరు. బుద్ధిగల వారెవరు విశ్వసింతురు? వినినవారిట్టి దెచ్చట నయినఁ గలదాయని నవ్వుదురు. కావున నిది విశ్వసనీయముగాదు. "ఇఁకఁ గుళిగెలను బోల్పుడీ" యని పూతులవారొత్తి యొత్తి సభాసదులను వేఁడిరి. అటుపోల్చినం బ్రయోజనం బేమి. కరాటములో దొరకిన గుళిగెలు ప్రత్యర్థి చేసినవని సాక్ష్యము లేదు. ప్రత్యర్థినిఁ బట్టినపుడతనియింట దొరకినవి కావు. కరాటము ప్రత్యర్థియయినమాత్రాన కరాటములోని వస్తువులతనివని యిట్టి సందర్భమున నూహింపనగునా? ప్రత్యర్థి చే వ్రాయంబడిన యోషధీగణమునుబట్టి యిటీవల దుర్మార్గులు కల్పించిరనైన యూహకలుగదా? ద్వేషమున్న చోట కలుషకర్మంబులకుఁ గలువా? పాపభీతి లేనివారిట్టి సాక్ష్యము కల్పింప నేరరా? ఇఁకఁ బ్రత్యర్థిపై సాక్ష్యమిచ్చిన వారెవరు? వారిసాక్ష్యము శాస్త్రసమ్మతమైనదియా? అది విశ్వసింపఁదగినదియా? ఈ యంశములు మీరు చక్కఁగ గమనింపవలెను. రెండవసాక్షి వరదుఁడు సాతానివాఁడట. శిష్యుఁడుగ నుండి సేవకావృత్తిఁ జేయుచు గురువుపైనను స్వామిపైనను సాక్ష్యమిచ్చునది మనుజుల సహజలక్షణమా? గురుద్రోహ స్వామిద్రోహములు కావా? వీరిరువురకు నెంతటి ద్వేషముండిన నట్టిసాక్ష్యమిచ్చినాడో మీరూహింపుడు. ఇంతకు వీనిది సాక్ష్యమని తలఁపవనగునా? నేరమున సాహాయ్యపడినవాఁడు నేస్థుఁడు కాడా? ఒక నేరమొనర్చిన యిరువురిలో నొకని సాక్ష్యమని తలఁపనగునా తన నేరము మఱుఁగుపఱచి దండన తప్పించుకొనుట కెంతటి కూటసాక్ష్యమీ గురుద్రోహియిచ్చినాఁడు. వీఁడు మానమర్యాదలు వీడిన మూఁడవసాక్షి సాహసి. తనకును మూఁడవసాక్షికిని సంబంధము గలదని సభలోనాడెను. సంబంధము లేదని మూఁడవసాక్షి పలికెను. నిజము విచారింప వారిరువురకు దేహసంబంధమున్నదనుటకు సందేహము లేదు. ఆ మూఁడవసాక్షి పాలెగారింటి తనమునఁ బుట్టియున్నను దనస్వధర్మమయిన వ్యభిచారము మానినది కాదు. దుర్వ్యభిచారిఁ పురుషమాత్రుఁడు దొరకినవదలునది కాదు.

కామేశ్వ:—[లేచి] ఈయపోహవాదమొనర్చుటకా న్యాయవాదులై మనముండుట. మర్యాద కాదిది. వాదమూలంబు సాక్ష్యము గదా; సాక్ష్యమున్నదియా?

యమునా:—పంతులూ! మీరేల యాగ్రహపడియెదరు. న్యాయవాదులెల్ల రిట్టివాదములు సల్పుచుంట సహజము [వితండవాదిం జూచి] కానిండు. కానిండు.

వితండ:—ఏమి కానిత్తును? అడ్డుమాటలాడి నావాద ధోరణ తప్పించెను. అదియెట్టి మానభంగప్రవార్త వెలిపెట్టనగునా; వెలివ్యాఁడైనను నీధర్మంబుగమనించునే; ఇట్టివారిమాటలా మనము వేదవాక్యములుగఁగొని వేదవిదుఁడైన విప్రవరుని దండార్హునిఁ జేయుట. ఆ తబ్బిబ్బులాడి కీబలికిన ప్రత్యర్థికినిఁ ద్వేషంబు వారివారి మానసంబులెఱుంగును. ఇట్టి వ్యభిచారిగర్భము ధరించి యుండును, బంధువులలోనాడికయని గర్భస్రావమునకుఁ బ్రయత్నించియుండును. మానసంబులెఱుంగనగును. అందులకై రాజవైద్యుఁడగు ప్రత్యర్థిని మందిమ్మని రహస్యమ్ముగ నడిగియుండవచ్చును! ప్రత్యర్థి నిరాకరించియుండును. ఆదువారి క్రోధమడుగవలెనా? క్రోధము సామాన్యులముగదా. అటుకాదేని తనయన్నకు సాహాయ్యపడెనను ప్రత్యర్థిపై నింతటిసాక్ష్యము పలుకునా? ఏదో ద్వేషకారణమున్నదని యీ యొక యంశమే స్థాపించుచున్నది. ఇఁక నర్థిపక్షపాతమునొన న్యాయవాది కొన్ని వస్తువుల నామంబులనడిగి యవియొక్కటొకటియే యెంతవానికైనఁ బిచ్చిపట్టించునని యాడెను. అర్థిగారి సాక్ష్యము మనము చక్కఁగ జ్ఞప్తిలోనుంచి

కొని వాదమాత్రమునకుగాని గుళిగెలు ప్రత్యర్థి యిచ్చినవని తలంచి యావస్తువుల గుణాగుణంబులు వివరింతము. అర్థిగారే రోగమునకైమందుగోరిరి. ధాతుపుష్టికిఁగదా; ధాతుపుష్టికి వైలోప్యద్రేకపదార్థంబులుగదా యత్యావశ్యములు. దీనిని గమనింపవలదా? ధాతుపుష్టికి మందు పుచ్చికొనినవారెందరు వృద్ధులు పిచ్చిపట్టితిరుగరు? ఇది వైద్యులదోషమా? మందిమ్మని యడుగు వారిదోషమా? ఇందుమతియొక విశేషమున్నది. అర్థిగారి వంశమునందుఁ బురుషులకు కొంతకాలంబునకు బిచ్చిపట్టుట సహజమైయున్నది. వీరి తాతగారికిఁ బిచ్చి. వీరితండ్రిగారికిఁ బిచ్చి. అసలనే వీరికిని బీజదోషఫలంబు ప్రాప్తిల్లియుండును. అదికాక తాళీయన్యాయమై వీరుమందిచ్చిన కాలమునకుఁ బరిపక్వమైయుండును. ఇదమిత్థమని నిర్ధరింప మీయెదుట నిస్సంశయకరమగు సాక్ష్యము లేదు. దోషులనేకుల శిక్షింపక వదలినను దోషంబురాదు. నిర్దోషినొకని శిక్షించినచో వచ్చుపాపంబసదృశంబు కావుననే యొక్కవ్యవహారంబు సందేహంబు వొడమెనేని యా సందేహలాభంబు ప్రత్యర్థిదని న్యాయశాస్త్రజ్ఞులు విధించిరి. సభాసదులారా! మీరీవిషయంబు చక్కఁగ గమనించి ప్రత్యర్థి నిరపరాధియని యీ ప్రాడ్వివాకశిఖావతంసమునకు బోధింతురని ప్రార్థించెద.

యమునా:—సభాసదులారా! అర్థిప్రత్యర్థుల వ్యవహారంబు మీరు సావధానంబుగ వింటిరికదా; అర్థిపరము పల్కిన సాక్షుల సాక్ష్యము చక్కఁగ గమనించితిరిగదా; అర్థిసాక్ష్యము నందేయబద్ధము లేదనుట నిస్సందేహము. దానిని బ్రత్యర్థి యొప్పినాడు. ఆ సాక్ష్యము ప్రత్యర్థి దోషి యని స్థాపించునా? స్థాపింపదేని దోషియనుటకు మఱియే సాక్ష్యమున్నది? వరదుని సాక్ష్యము విశ్వసనీయమా? ఓబళాంబ సాక్ష్యము నమ్మఁదగినదియా? ఈ యంశము మీరు చక్కఁగ నాలోచింపవలెను. వరదుఁడు నేరములోఁ జేరినవాఁడు గావున వానిసాక్ష్యము సాక్ష్యప్రకరణవిధులనుబట్టి గ్రాహ్యము కాదని ప్రత్యర్థి పరము న్యాయవాది సూచించెను. వరదుఁడా కాలంబునఁ బ్రత్యర్థికి శిష్యుఁడయి యుండెను. కావున నే ప్రత్యర్థి సేవకుఁడయ్యెను స్వామియాజ్ఞ సేవకుఁడు నెరవేర్చుట స్వామిభృత్యన్యాయముక్రింద వచ్చునుగాని స్వామికృతదోషఫలంబు సేవకునకు రాదు. ఇఁక మూఁడవసాక్షి ఓబళాంబ ప్రత్యర్థికి ద్వేషమని ప్రశ్నలచేఁ బ్రత్యర్థి సూచించెనుగాని దానిని సాక్ష్యముచే సాధింపఁడాయెను. రెండవసాక్షి తనకు ద్వేషియను ప్రత్యర్థి వాదము. వ్యవహారవాదముకాని నిజమగు వాదము కాదు. వేతనావిషయమనస్తాపంబు ద్వేషమగునా? వరదుఁడు తనసాక్ష్యముచే గౌరవహాని యనిరైనెఁదలంపకయేల సాక్ష్యమిచ్చెనో; ఓబళాంబ తనయన్నకు మేలుసేయం బూనిన ప్రత్యర్థికి విరుద్ధముగను తనయన్నను రూపమాపిన యర్థికి సాహాయ్యముగను నేలసాక్ష్యమిచ్చెనోయనెడి యంశంబు మీరాలోచింపవలెను. వారు న్యాయముపైదృష్టినుంచి పాపభీతులై నిజమాడిరని మీరు దలంచితిరేని ప్రత్యర్థిదోషి యగును. ద్వేషమున నబద్ధమాడిరని తలంచితిరేని ప్రతివాది నిర్దోషియనఁ జెల్లును. వీరి సాక్ష్యములోని పరస్పరవిరోధంబులు మనము పాటింపఁదగినవి కావు. రెండుమూఁడు సాక్షులకుఁ గల దేహసంబంధమును గురించిన విరుద్ధసాక్ష్యంబు సహజమైనది. ఒకయాఁడుదాని వ్యభిచార విషయంబు దానినే యడగిననదియొప్పునా? ఇఁకఁ బ్రత్యర్థికరాటమును రాజకీయభటులు ప్రత్యర్థినిఁ బట్టితెచ్చిన దినముననే దానిఁ దెచ్చినారు. ఒకగడియ యించుమించుగనుండును. ఒకగడియలోన యమూల్యమయిన ... యోగధులడవుల నుండి తెచ్చిమర్దించి గుళిగెలు కట్టిరాశించి సంచిలో నుంచినారనునది నమ్మఁదగినదియా.

ప్రత్యర్థిపైనం[illegible] చేయువారెవరు? ఇంతకు బ్రాహ్మణుని పైనం[illegible] పాపంబొనరించి వారేలాభంబందగోరి యిట్టి పనియొనరించియుందురు? కరాటములోని మాత్రలకున్ను పర దేశిచే నివ్వబడినమాత్రలకున్ను ఏమీ భేదంబును లేదు. ఆగుళిగెలలో చేరినవస్తువులగుణంబులు మీరాలోచింపుడు. చక్కంగ శోధింపుడు. ఈమాత్రలేనాయర్థికిచ్చినవను విషయమునిమర్శింపుడు. ఈ మాత్రలందు పిచ్చిపట్టించు గుణంబున్న దాయనునదిగమనించుడి. అర్థివంశమువారికిం పిచ్చిపట్టునని సహజముని ప్రత్యర్థివాదించెను. అదినిజముంచును. ఆపిచ్చియొకవేళవీరికిని వచ్చుచుండెననునెడ నెపుడువచ్చుచుండెనో తెలియదు. మందు సేవించిన దినమందునే పిచ్చివచ్చినందుననను ఆమందులోనున్మాదో ద్రేకపదార్థములుండు కారణంబునను మందే పిచ్చి యున్మాదంబునకు గారణంబని యూహింపవలెను. సభాసదులారా! మీరీముఖ్యాంశములను జక్కంగగమనించి దూరాలోచనచేసి మీయభిప్రాయంబిత్తురనికోరెద.

సభాస:— [అద్వైతబ్రహ్మ శాస్త్రిలు గుళిగెలను పరిక్షించును. ఇందుక నోటవేసికొని యుమియును. మిగతవారితో మాటలాడును. పిదప

అద్వైత:—(లేచి) మహాప్రభూ! విశిష్టాద్వైత బ్రహ్మలు మాయిద్దరి తాత్పర్యంబుతో భిన్నించినారు మాతాత్పర్యము ప్రత్యర్థి దోషియని వారి తాత్పర్యము ప్రత్యర్థి నిర్దోషియని యున్నది.

యదు:— వాగాడంబరాచార్యులవారూ! మీరుదోషులని సభాసదులలో నిరువురున్ను నేనున్ను నిర్ధరించితిమి. ఇంక మీకువిధింపదండనవినుడి మీరొనరించినేరము ప్రకాశించక మను తరగతిలో వచ్చును. మీరు వైద్యులనినమ్మి జనులుతమ ప్రాణంబులు మీకప్పగింతురు. అట్టిసందర్భమున మీరుదురాశకులోనై విశ్వాసఘాతక బుద్ధిచేనమ్మినవానికిం బ్రాణాపాయంబైనమందువిచ్చుట ఘోరమైన దోషము. దీనికిమరణశిక్షయే దండనయని యుండినను మీరు బ్రాహ్మణులు వృద్ధులు పిల్లలవారు కావున మీకాదండన విధింపక యీ పురియాంజనేయస్వామి పూజారిగానుండెడి దండన విధించినాను. మీగృహములోనున్న వైద్యగ్రంధంబులున్ను కరాటములోని మాత్రలున్ను రాజభాండాగారమ్ము చేర్చంబడును. మీ రింక నెచటనయినను వైద్యముచేసినటులమా యెఱుకకువచ్చెనేని మీకు దేశదండన శిక్షవిధింతుము.

వాగాడ:—మహాప్రభూ! నాసర్వస్వము మీ భాండాగారము చేరనిమ్ము. ఆకరాటములో నొకమాత్ర యున్నది. దానిని ప్రాణసమానముగ రక్షింపుమనినాతండ్రి నాకిచ్చియుండెను. ఆమాత్రచే వైద్యులయింటి ధనంబు నిలుపమని తెలిపియుండెను. నాపుత్రులకు సహితము నేనుదానినే వదలిపోవలెనని నాకోరిక.

యదు:— వాగాడంబరాచార్యులవారూ! మీకోరికకొనసాగునది కాదు. మీ సరసమాత్రలుండెనేని మీరెవరికైనను ధనమునకులోంబడియిత్తురు. యోగ్యతలేనివారు వైద్యముచేసినచో ప్రాణాపాయంబు [illegible] కావున మీకు నామాత్రయివ్వడము కానేరదు. వెళ్లుడీ. పైగా మీరు దగ్ధహస్తులని ప్రతీతికలదు గనుక మీరౌషధములు వాడకుడి. వెళ్లుడి.

[నిష్క్రమణము]

యదురాయ జగదంబలవివాహము

మంగళము

అనుబంధము — (APPENDIX)

అనుబంధము 1

హంసధ్వనిరాగము — రూపకతాళము

సూత్రధా:— దీనజనులపేడెదా దీనబాంధవా
భవకలుష పరహర నీవారమున నమ్మ్రొచుట ॥దీ॥ ॥౧॥
నయవినయము మీరా - నగధరా నిన్నూ
భయభక్తుల మతులను నే అనిశయము భజింతురీ
వనజభవా కావ్రమా విజయ శ్రీనివాసునీ ॥ దీ ॥ ॥ ౨॥

అనుబంధము 2

కానడరాగము — ఆదితాళము

జగన్నో:— మానాభిమయ్యో చేదకే మనసిజ శరధారను ॥మ॥
జాలము సైపను కేళినివేడెదా బాలితాళా జాలా మనసిజ శరధారను ॥మ॥
రూపము ప్రాయము మాపెనా ధైర్యమూ ఓపా
తాపామేపా మనసిజశరధారను ॥ మ ॥

అనుబంధము 3

కాంభోజిరాగము — ఆదితాళము

జగన్నో:— వదలాను నేనువారి మదిగోరినాను తాళి ॥వ॥
మదమార మేరమీరు మదవార్ధి దేలుదాన
కోరూ, దానా అంగజ భంగూర సంగరము ॥ వ ॥

అనుబంధము

కల్యాణిరాగము — రూపకతాళము

లక్ష్మణ:— పని యేమొ తెలియానరిదీ వారిజాక్షీనను పిలుపింపవలె లోకానకరము ॥ప॥
ఔనె నిటులొంటినుండజను నానే మహితమాన్యమానె
కలిమియుచెలువము గాంచిన కాంతలానునమ్మరాదు కారియూలు కలుగునెయ్యో
మేరామలిమాలి కష్టములు గోరామిగుల హీనమారా అతిహితమగు
మలికాదిది మేనమామ ఊరకేదు కోరగాదు చనగనాకు.

అనుబంధము 5

కేదారరాగము — రూపకతాళము

లక్ష్మణ:—పతినీకుతగదమ్మా ॥ ఓ ॥
పతిభక్తిగని, హితమూగమను ॥ పల్లవి ॥
మరునిశరముల గురికినిలువక, తరుణి పరముగా దలపకా॥
నరక బాధలు గోరుదే, కను న్యాయపథమును యిందుముఖి ॥౧॥
కలుషవర్తన కలికివదలుము గరితవిధులను దెలియుమా ॥
అలరువిల్తునిబారికే, అగునమ్మ అలయుట కీమగతి ॥౨॥

అనుబంధము 6

రాగము — తాళము

మోహిని:—మారునీరతి దెల్పు మనోహరా ॥మ॥
తారీజేరితీ, నిను, కరుణాగాంచి విరహాగ్నిగదిసే కృపమాపరా ॥మా॥
కోరీ నీరతిని కుసుమాదేహా కరుణించి కలయానుచేరరా ॥ మా ॥

అనుబంధము 7

కాంబోజిరాగము

జగన్మో:—మారూనీ ఉలుకూ ములుకూ లెదను కదసి చెరప మరల పశమా ॥౧॥
లక్ష్మణ:—పోపోవే వడిగా చెదుగా కలుషమతిని మనము గలపనగునె ॥౧॥

మోహనరాగము.

జగన్మో:—కాలము జనుసూ కలపక అలరుల ప్రొమ్ననుని రతి సలుపును హితమతి
సరసముగను వదలనిను బెదరవిను మదవతిని ముద మొదవగ గనిమను ॥ ౨ ॥
లక్ష్మణ:—పాతకపథము పడితి తగునట పాదములబడీ అడిగెదవడిగను
కదుహితమగు నదతిగను వినయమ్మును విదువక మదినైత గెడవకగనిమను ॥౨॥

బిలహరిరాగము.

జగన్మో:—మదనుడు నిను నే మనూభాల పలుకుల తలపర మదిచెదరరకనరా
అలసితి సొలసితి నిలుచుగతి నిలువగలనె అలసతి పూనవలదూ ॥౩॥
లక్ష్మణ:—వలుకకు కలికీ కలుషవు నడకలు తలపకు వదివెదలుమయికనూ
వినుసతీ హితమతి నిజముపతీ గతిగ వెలిని మనుమిక వీళు చెలియా ॥౩॥

శ్రీరాగము.

జగన్మో:—భావభవునికరకు ములుకుగుమీ గురికినితాళా లేక తహ తహ బడుమనుయిటుల

చెదరమది బెదరివచ్చి పదముల బడియడుగా, సదయ నీవుసరస మా పిలిచినను
వలచికేళి గలిచి జాళి దొలవక హితంబులని మతంబులను దెలుపుచును
వదలుదె యిదిహితమె యిదిమతము ॥౪॥
లక్ష్మణ:—వావివరుసా మదినిదలపక నీ విటునసూ మారుకేళి అడుగగతగు
నటచెలియ కలుషమిది వలదుపొమ్మ పలుకకు మికకలికీ
హితముకాదు వ్రతముకాదు వదలుము పతీవ్రతను
హితామగునె పరపురుషగమనమూ మదిగనుము యిదిహితము ॥౪॥

అనుబంధము 8

రాగము — తాళము

జగన్మో:—మారశరధారా గలానేతాళనేను ॥మా॥
కడుకుందితినే కనుతాళానునే
కాంతుడిదో నను కలచేకనుమ చలమువలదు వలచిగోరితి ॥మా॥
ముద్దూలమోహనాంగ మలాపవలదునన్ను
మోదమునంగని కేళీ సుఖకేళీ విహారా రతిదేల్చార
భావభావు మదమార హితమూర మదిదేర ॥మా॥

అనుబంధము 9

కాంబోజిరాగము — రూపకతాళము

లక్ష్మణు:- చెలులమాయూలు సాధ్యమే తెలియూ ॥వ॥
మరుమాటలాడూచును మానవాకోటినీ నరకంబులోపలా ద్రోతురూ ధారణి ॥౧॥
మధురావృత్తామూనగు మాటల తేటల మరులూరజేయుచూ మాయలాద్రోతురూ
చలపాదితనామును చాటుచు చేటులు పలుకూదు పోరయినూ పాతకీ కానగా ॥౩॥

అనుబంధము 10

కాంబోజిరాగము — ఆదితాళము

మోహి:—తాళజాలనూ వెతలగుందుచూ నేను ॥తా॥
మనమారగ మారుకేళినీ తనివిగాంచనీవనితామణీ
మనమేలా భూమిచేటుగ మానమేలకొచాలుచాలు ॥తా॥
నెరప్రాయము నేస్తకాననీ అరనికూడనీ వరవర్ణినీ
గురుభారమానుధారిణీ మారుబాధకూ్రరమాయె ॥తా॥

అనుబంధము 11

రాగము — తాళము

వీరుదు:—అత్తామాటలిటులాడాగ పాదియె చాలుచాలు యికనుచనువౌనెమాతరో ॥వ॥

చిత్త ముందుతలఁచి అత్తరా దనీవు రిత్త మాటలేలా క్రొత్తవాడిగాంచ్చనా ॥ రా ॥
అమ్మనీదువావి సమ్మతంబుగాదు యిమ్మహిని చూడ మమ్మురము వెంచనేల ॥అ॥

అనుబంధము 12

వీరవర్మ:— వితాయిటుల వెతాలకూ మతినిగలపా తగునటే
హితముటె వినూతన పథమూనిను తగునెయిలా ఘనాతకాదు మనమునగనుము ॥వితా॥

మేరుకులకాంబోజిరాగము

జగ:— మారూపిబాధలకూ, నిలువగ నోపనేను రారరతిని గోరితి
జాలమేల నిలువజాల సురతాసుఖము నిడువ వడిగనేనువదలా ॥వితా॥

సురటీరాగము

వీరవర్మ:— వనితామణి వినగజాల కలుషగతి పాపమతి కడచే,
వెదరకుమిక చెడుగు దారి వదలుము, మదము హెచ్చ
ప్రేలకుమ వదాలు ॥ వనితా ॥

అనుబంధము 13

రాగము—తాళము

జగన్మో:— మదిగోరినదానా వినరా గనవేరథీరా నిల్వ్వమదను నిబాధ ॥ మ ॥
అలనీరిచాలా హ అంగజ బాధ, తాళ, జాల,
తాళ. విను వీరా, యిటురారా ముదమూరావీరా వినరా గనవేరథీరా ॥మ॥
యువతిని గాంచి యూరటనించి బ్రోవా, నీవు రావ,
రావ, మనమారా, హితమూరా యిటురారా వీరా, వినరా, గనవేరాథీరా ॥మ॥

అనుబంధము 14

నాటీరాగము

వీరవర్మ:— పాతకమిదీ వనివినిచనూమా వడతిరోవిను హితమిదిగనూసతి
తయిమనుము వెతాలకును వితామనము కలపకు ॥పా॥

నాటీరాగము

జగన్మో:— నారునమున నినుపలిచితిని నిజమిదిగనుమ దనుని ములుకులా
భైదరితిమదిని మదనామునేననగను మనదయుండ ॥పా॥

గౌళరాగము

వీరవర్మ:— హితా మనునె వనితవినుమ కనుఘనతా॥
అతిహిత్తమతి వినుమిక వెతలకలపక వెదలుము వడివెడలు
కడుపతిగాను విడిచి చనుమిక ॥

అరభిరాగము

జగన్మో:— సదయా హృదయమున బెదరి మదురా బెదరి నీ
పదములపయిబడెద నూనిజమిది వినరా మన్ననగనరా విరాళికేనిలువా॥

వరాళిరాగము

వీరవర్మ:— పాపిమతిచాలు అవమతి యిదిచాలు వదలుతగదుతగదుదీనితి తగదు
హితేము వినుమతి గనునీతిపథమూ నిరతా మావు ॥పా॥

శ్రీరాగము

జగన్మో:— ఆరాళమగు విరాళికిని నేనునిలువా మనమునకరుణను వను గను మిక
రతినిరతముగ హితముగవినువేడెదను గనునీతి పథమూనుయుదా మునిడి మనువను.

శ్రీరంజనిరాగము

వీరవర్మ:— అఘమిదీ ఆతివ తాసవె మతిమదినీ చలమా ఫలమా
యిదిహితమూకాదు నతివినీకు మతముకాదువదలు వదలు వదరకు మికవిను

కేదారరాగము

జగన్మో:— స్మరాధికి నిరంతరముగను తరమె దురంత మిది మదిగను
జాలివలదు పడకమురా వదలనిన్ను నాదరముతిరా సమయమిది

అఠాణరాగము

వీరవర్మ:— పాతకమిది యికభామామణి నుగోరా నగునటు కలుషముదిను
హితముగను మదిదలపకు మదిరాక్షీరో మాటాలు చాలికా ॥పా॥

కాపీనరాగము

జగన్మో:— నీ పదములాతయిబడి అడిగ్గెదసఖా రతిసుఖమిది కరుణను
నన్నుకావరాది వడిగ నిలువగజాల జాలనీ నినుగోరితిని॥

అనుబంధము 15

రాగము—తాళము

వీరుడు:— కులసతిని కూడుకొట్టు వలదమ్మా కలుషమిదీ వదలువలదు ॥కు॥
మదన శాణహతి జిక్కికదుస్సృక్కి మదికలదుట మతమగునేటూ
మన మునగను మతితనువిను ॥౧॥
పాడిగాదు భామనీకు పరుసము లిటువలె పలుకకు ॥౨॥
పదవతిరో మదనునమ్మా మదిజాదరి నుషమువిడి మరులకు గురిమ్మె బెదరకు ॥౩॥

అనుబంధము 16

రాగము — తాళము

జగ:— మారుకేళికి సరసుడరారా ||మా||

పూలశయ్యావయి రొలుమేలురతి, చాలుమెలుగనుచు ||మా||

కౌగిటఁజేరుచూ కలయుచుమీరు కాముని క్రొవ్వ

కడతేర్చ రారా, వడి కేళికి

పుష్పాలుగందమూ పొలుపుగ పూని పొందుదునిన్ను

పొలుపార రారా వడి కేళికి

అనుబంధము 17

రాగము — తాళము

మోహిని:—వినుదాసాహసము కానరకూరా యోపాతక || వి ||

కల్లకాదునిన్ కలచెదా వినుపాతకా ||వి||

వీడుపోరి మారనేనూ నమ్మడీని మానాసమునననూ ||వి||

అనుబంధము 18

రాగము — తాళము

పూర:— మానసంబున చాననిత్తే మారుబాధలు మాన్పతేను || అను ||

చిన్ననాఁడు చెలిమిబెంచి చెన్నుచెల్లగ నాడితా

కన్నె ప్రాయపు వన్నెలాడిని కాంచిమించిచని కాయమేలకో ||౧||

వారిజాక్షిని వలచినాఁడనై దారికనగ లేదరా

వారిజాక్షుని కోరివేఁడెద భూరిభక్తి వారితంబుగ ||౨||

అనుబంధము 19

రాగము — తాళము

జగదంబ:—జనకుని వదలి నేను మనగనోప నేమిసేయ ||పల్లవి||

కానసంబున కారియల్లాడి దీనతగని హీనుడాయెనా

కాననేమియు నేను దారిని రాజాయె భారతిని సౌఖ్యదాన ||౧||

కానివారలు కావరంబును పూనిరాజ్యాభిహీనులుగను

మావిహీనులమమ్మ మేమునమనగనుంటురో చంపివైతిరో ||౨||

అనుబంధము 20

మోహనరాగము - రూపకతాళము

కామా:—బాలికా, చెలీ, పలాదిటులా, వేడుగులు పలుకకు వెదలుమ్మ

తుల్లకామూ మానుమా చెలి చెల్లిపోవు చెమచెతలు కల్లగాదు వడివెదలుమ.

నీ వచనములువివా మాలుకులుకవే చనుమింకా చెమకొమ్మ

చెడుగమ్మా వడిపొమ్మాఁ క్షితిని సతిరో మరేనిహితా మనీ కనిదునుడు

అనుబంధము 21

రాగము - తాళము

ఓబళా..—పోయివచ్చెద చానాపురికినిక నేనూనిలువను నే || ప ||

నీ మాటలాను తెలిపెద వేగమె నా యనుజానను వినుమదినిజము

విరసాపుమాటలువదలి అరయముబుద్ధి నిరుతోమునీవుచాలు నే ||౧||

రాజ్యముపోవు రమణిరో కానవె పూజ్యతవదలుచు పురమునిమనుడి మనమూన

నమ్ముడిదీని వినయామఁబూని అలకాలుమాని కానవే

అనుబంధము 22

రాగము - తాళము

జగదంబ.—నీ కెనుకవలదమ్మా నీరజాయతాక్షీ ||పల్లవి ||

దీనులమము బ్రోవగను, మాని నీదయబూనికావు

భూధవుడడవిని చేర, భూరి బాధలాయెమాకు || ౧ ||

నాజనకుడు ఘోరాటవి, చేరనేటితమూమగానక

మీరినకృపమము గాంచి బ్రోవుమమ్మ పూర్వబోణి || ౨ ||

అనుబంధము 23

బిలహరిరాగము - రూపకతాళము

జగదంబ:—తాత వ్రాతదాటసాధ్యమే వలదుతల్లిరో వంతలుగుందగ

నేలాయూరటబూని యుండవే || ప ||

వ్యసనవారిధిగోయుదు కానసనీమ జేరను తాతకానవే.

అనుబంధము 24

రాగము — తాళము

జగదంబ.—పోరాదా పురంబువీడి, పోలతల్లిరో చూడవే || ప ||

భూమిరొల్లానంచరించెద, భూమిపాలునిగాంచెద

పూర్వబోణియూరటా, పొందియుంటిమము బ్రోచుకొ || ౧ ||

అనుబంధము 25

రాగము — తాళము

శామం:—వారిజాయతాక్షినాదు, వతమైనై వవియోగమును
వనతలము నీళ్ళట్టు తిరుగవలము వలదుకన్నతల్లీ
కాంతలకు సంతాపకరమూ కాంతారము కాదుసుతా
కలదెపలామేదిగ్గెనసూ కాలమూకాదుకసూ.

అనుబంధము 26

ముఖారి రాగము - ఆదితాళము.

జగ॥రా:—మనంబున వ్యసనమరాయె - కానానుదారీ - హా - కనగా ॥మనం॥ పల్లి
మనంబున వ్యసనము - నయూనాకు చింతాచె
తోషమురొద్దియు - సేనేమిసేతుగా ॥మన॥ ౧॥
కానవముగా బలె - గాంచెదు వురమును
గాంచిన భయమగుఁ - గానానుదారీ ॥మనం॥ ౨॥

అనుబంధము 27

కాపీరాగము ఆదితాళము.

జగ:— వ్యసనాముచాలా ఆరాయెను మదినేటులు
సహించు మీవియోగము ధరింపగా సాధ్యమెనాకు
పాపిశైవా మీగతిని చేసెనన్ను అక్కటా
బ్రిమ్మబ్రాతా కాదనంగగా యారిశైవా సాధ్యమె
వేనోపాచాలను ముఖారి చింతను ॥వ్య॥ ॥౧॥

అనుబంధము 28

రాగము — తాళము

శామే:— చూపెదనా సాహసము - చూపెదనూ - వానిప్రాణము
కానికాని - కార్యములా - కదవదగనుచేయుదునూ ॥చూపె॥ ౧॥
ధీరుని - మానసంబును - చీల్చిచెండాడెద
భూరిశౌర్యసారమెల్ల - చీల్చెదనాశక్తిమీర ॥చూపె॥ ౩॥

అనుబంధము 29

కాంబోజిరాగము - రూపకతాళము

బిలహా:—కామరూపునీ నోముపంటను, సామిచేరవ ॥ ప ॥
మాకుకేలినీగదిశి మేరా మీరు ముదమునసంచెద ॥ అ ॥

వద్దకురమ్మని పద్దులుపన్నుచు నిద్దంపుసుద్దులు, తెల్పినుచమూవ
తద్దయుచెక్కులు ముద్దులనొక్కుచు వుద్దికట్టుచు తద్దయుంకూడెద ॥ ౧ ॥
రమ్మనిపిల్చుచు కొమ్మనగ్రుచ్చుచు కమ్మగనుండెద నేసనీవని
యిమ్మహినాసరి నమ్మదమొందిన కొమ్మలెరికా నమ్మితివానిని

అనుబంధము 30

రాగము — తాళము

ఓబళ:— వేతాళవిరాళికి హోరాళమాయెను మరునికరకములుకు బాధకు ॥ ప ॥
పొద్దాయె నీవేగరీ నమ్ముద్దిడిచేరీరతి
తద్దయుశయ్యాపయి నిద్దపుసుద్దుల పొందుకకేళిని ॥ ౧ ॥
మంచాముచేరీరడి నడుమంచూమ మోహాముచా వంచనా
చేయక వంచేమసంగర మెంచరాశైళమ్మో ॥ ౨ ॥

అనుబంధము 31

శంకరాభరణరాగము - ఆదితాళము.

యదు:— సుదతి కాంచుము కానన విధము
వినుము - పికముల - కలరవము ॥సుదతి॥
జగ:— అందమా - ఈతరు బృందము గాంచుట
ఎంతయు సంతోస మదికొనరించుగా ॥అంద॥
యదు:— కాంచుమా హరిణము - కేనులవండువుగను
దిరుగుటగని మది కింపొదవెగా ॥సఖీ॥
జగ:— కమల - మిత్రమా - గనుమీ భ్రమరాళిని
సుమరాజముల మకరందము నానెడి ॥అంద॥

అనుబంధము 32

కేదారగౌళరాగము - రూపకతాళము

యదు:—సరససాగర, సరసిజానన, సారసాక్షీ, చానయెవ్వతో ॥ పల్ల ॥
చెలినిగవనా, మనమునా, చేరథూరిగ మాయకాక
తాళజాల, జాలికుంది, తరుచిరయోరా, నేఁదెలియ ॥ ౧ ॥
మరుడియురులా, తవిలి మార్గమేదియు గానరాదు
మానినీని, మాకడేను మనసుదారి నేగనను ॥ ౨ ॥

అనుబంధము 33

రాగము — తాళము

జగదంబ:— ప్రాణపదానమొగను నీవ భావజసమ దైవమేగాని దలచున్నో
భావమున అవమనైగానే ప్రాణమునా ఘనగలనై
మున్న నతో నసుగనిప-మాన్యుని యసత్కృతినైమది దలపగ వన్నములా
బంధువునే ప్రాణమువారుదగలనే॥

అనుబంధము 34

బేగడరాగము - తాళము

యదు:— జలినసుందరి యొవ్వతెయో తేరాతిరాజాల, మనంబునకు మోదముగా ॥ ప ॥
తెలుపుమీరిన చెలియయందము చెప్పనేరికి నానుసాధ్యము,
చేసెల్లమ-గోపి చెలగెదా, తరమెమాకుతాపమోహ తాళనుబలుబాలికిక ॥ ౧ ॥

అనుబంధము 35

కాంభోజిరాగము

యదు:— భామినీయిది అరయుదునిచెలితా పలుకుమయొవిరియో,
మరునికై అదిగెదమిక మువడిగ తెలుపుము, యెదుంతేమును
సహాయుదికి ముదంబుగను ॥ ౧ ॥

జగదం:— భూపాలాయిటుజడిమపదలియముగా, కమహిత
మగునే వనితనను వనిగనుచు, పడినుడువునైవమిది
మరికా చెలియమదంబగునై యదారమతి ॥ ౧ ॥

నాటకురంజిరాగము

యదు:— రాకామదనీ విధమును, తెలుపను, అడిగెడనీవు నిజముగను
పరకిరనయపరా, తెలుపవె, మదికిని మోదమునునిడి
ముదుతీనముగనును ॥ ౨ ॥

జగదం:— రాకామదనీ విధమునూ, తెలుపగ, కథయిప్పుడుగా,
నిజముగను, ముదమున, ముదితలగనుచుచు, నెదిరకమాట
లను సలుపగను, మునేముగునై ॥ ౨ ॥

తోడిరాగము

యదు:— వనతలాన, గవినరానుచుచునియునికి, నాకు తెలుపరాదె చెలీ
వినయమూనను అడిగెదనువనితే, మనవినిమని, మహాత, మదిని, మనూమ ॥ 3

జగదం:— అవనిపాలె అరుదయొ, అరయమదికి అడనేలసోదరుని
జనన మెప్పుడునినియెరుగ వినుమ చనవలెనికవలాదు వెతాలుకనూమ ॥ 3 ॥

మోహనరాగము

యదు:— నారీమణీయెటులగునిజమిదీ, కనినరుదు లేదనిన
మదికిదిహితమగునైటుచెలి నినువేడెదను సఖినిజము తెలుపుపడిగ ॥ ౪ ॥

జగదం:— భూపాలకా, భువిసఖుమఅవగానగునైవినుము మోదమున
గనుమిటహితు గురుతులమదీ వినుమాళమమా పడిముదముగను మదిని ॥ ౪ ॥

అనుబంధము 36

రాగము — తాళము

జగదంబ:— సందియమికమది సరసుడచాలురా ॥ ప ॥
తాననశిమనిను గాంచితి నేమానవినుమానిని వేడెదను మున్నునేనన్నెగను
భూనుతకీర్తి మనుపొందమని పొందుగను
యెంతనినిన్ను నలి యింతును నేనుమది వంతలు
బోయెబలు సంతసమారయువిను యింతినినన్నుగను స్వాంతమూ నిరంతరము.

అనుబంధము 37

రాగము — తాళము

జగదంబ:- మోహనాంగా మోదాముగూడె తొల్లినోముపంటవెల్లి
శెల్లమనేడు కల్లగాదు నాదుయుల్లముగనేవిందు
భోగభాగ్యములెల్లా పొందుగాంచెనె నేడు పుణ్యవంతురాలానయితిభువినేడు.

అనుబంధము 38

మంగళము

రాగము — తాళము

శ్రీవరా మురా పురా హరా కరుణా భరణా
నిజభక్తభరణ చారుతరుణ శోకహరణ ॥ శ్రీ ॥
నీ కోమల పదసారస భక్తిదానమునకా నీ
కైవల్యపదసౌఖ్యము ప్రాకటముగను
నాకనొసంగము కరుణాకా వొచ్చితి సరణుకా నాకి
వినుతా కరిసౌఖ్యకృతా సూచితతా దీనహితా ॥ శ్రీ ॥

END OF TITLE